21-03Pg1exHMNWJQE.qxd:21-03Pg1exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
21-3-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 48 పేజీలు: 16 వెల: 6.50

కేంద్ర ప్రభుత్వంపై మస్క్ 'ఎక్స్' దావా!

5లో

టీషర్ట్‌లు వేసుకొని సభకు రాకండి: స్పీకర్

మరో 2 భారీ ఎన్‌కౌంటర్లు

నెత్తురోడిన దండకారణ్యం

30 మంది మావోయిస్టులు హతం

మృతుల్లో పలువురు అగ్రనేతలు?

భారీగా ఆయుధాలు, నగదు స్వాధీనం

వరుస ఎన్‌కౌంటర్లతో దద్దరిల్లుతున్న దంతెవాడ ప్రాంతం

మృతి చెందిన నక్సల్స్‌ను తరలిస్తున్న భద్రాతా సిబ్బంది

చర్ల , మార్చి 20, ప్రభాతవార్త : ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టు కంచుకోటలకు బీటలు బారుతున్నాయి. నక్సల్స్ లేని భారత్ ను చూస్తాం...2026 కల్లా మావోయిస్టులను ఏరివేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పలుమార్లు ప్రకటించిన విషయం తెలిసిందే. గత ఏడాదిన్నర కాలంగా జరుగుతున్న ఎన్ కౌంటర్లు లొంగుబాట్లను చూస్తుంటే ఆదిశగా అడుగులు పడుతున్నాయని తేటతెల్లం అవుతుంది. ఒక వైపు మావోల ఏరివేత మరో వైపు గ్రామాల అభివృద్ధి రవాణా సౌకర్యం వంటివి చకచకా జరుగుతున్నాయి. ఇప్పటికే నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో బేస్ క్యాంపులను ఏర్పాటు చేసి వాటినుండి అటవి ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వరస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి. దండకారణ్యంలో మారోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. ఒకేరోజు వేర్వేరు చోట్ల జరిగిన భారీ ఎన్ కౌంటర్లలో 30 మంది మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో భద్రతా బలగాలకు చెందిన డిఆర్జీ జవాను రాజు ఓయమ్మీ మృతిచెందాడు. భారీగా నగదును మందుగుండి సామాగ్రి ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్ కౌంటర్‌కు సంభం దించిన బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజ్ వివరాలు వెల్లడించారు. బీజాపూర్ దంతెవాడ జిల్లా >>2



'హౌస్ ఆఫ్ కామన్స్'లో జీవితసాఫల్య పురస్కారం అందుకుంటున్న చిరంజీవి

చిరంజీవికి బ్రిటన్ అవార్డు

'హౌస్ ఆఫ్ కామన్స్'లో జీవిత సాఫల్య పురస్కారం అందుకొన్న తెలుగు నటుడు

లండన్, మార్చి 20: ప్రముఖ టాలివుడ్ నటుడు కేంద్ర మాజీ మంత్రి, పద్మభూషణ్ చిరంజీవిని యుకె పార్లమెంటు ఘనంగా సత్కరించింది. బ్రిటన్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో లేబర్‌పార్టీ ఎంపిలు మంత్రులు, ఇతర అధికారుల సమక్షంలో చిరంజీవికి జీవితసాఫల్య పురస్కారం అందించారు. టీమ్‌బ్రిడ్జ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో చిరంజీవి స్వయంగా ఈ పురస్కారాన్ని అందుకన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితంలో ఇదొక మరపురాని అద్భుత సందర్భమని, తన అభిమానులు, బంధుమిత్రులు, బ్రిటన్‌లోని తన శ్రేయోభిలాషులు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం నటుడుగా తనపై మరింత స్ఫూర్తిదాయక బాధ్యతలు పెంచిందన్నారు. మాటలకందని సంతోషం నెలకొందనిచెప్పిన చిరంజీవి తన పురస్కార ప్రదానానికి సంబంధించిన చిత్రాలను కూడా ఇన్‌స్టాలో పోస్టుచేసారు. అంతేకాకుండా మొట్టమొదటి భారతీయుడుగా విదేశాల్లో ప్రతిష్టాత్మక అవార్డు సాధించిన నటుడుగా కూడా రికార్డు సాధిం >>2

ఎస్సీ వర్గీకరణ అమలు

• వారి సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు • బుడగజంగం కులాన్ని ఎస్సీలో చేర్చాలనే తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం • ఎస్సీ అయిన కెఆర్ నారాయణన్‌ను గతంలో రాష్ట్రపతిని చేశాం • మౌలిక వసతుల అభివృద్ధికి పి4 విధానం: సిఎం చంద్రబాబు

విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తున్నామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఎస్సీ వర్గీకరణను రాష్ట్రం యూనిట్‌గానే అమలు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో తాము తీసుకునే ప్రతి నిర్ణయం కార్యచరణలోకి వస్తుందన్నారు. బుడగజంగం కులాన్ని ఎస్సీ చేర్చాలంటూ తీర్మానాన్ని అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. శాసనసభ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. ఎస్సీ వర్గీకరణను కట్టుబడిఉన్నామని గతంలోనే చెప్పాం. ఆ మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. అసెంబ్లీలో ఆయన ఎస్సీ వర్గీకరణపై మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారం అవుతుందని గతంలోనే చెప్పాను. జిల్లావారీగా కేటగిరీ విభజన చేయాల్సి ఉంటుంది. జగనణన తర్వాత మరోసారి జిల్లా వారీగా కేటగిరీలపై 2000 సంవత్సరంలో చట్టం చేశాం. ఆ చట్టాన్ని కోర్టు కొట్టివేసింది. ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందేనని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చింది. స్థానిక సంస్థల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లపై కూడా కమిటీ అధ్యయనం చేసింది. ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలా నా ప్రయాణం కూడా సుదీర్ఘంగా సాగింది. మొదట కమిటీ వేసిన ప్పటినుంచి సుప్రీంకోర్టు తీర్పువచ్చేవరకు ఉండటం నా అదృష్టం. సామాజిక న్యాయం కోసం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్. పేదల కోసం శాశ్వత గృహనివాస పథకం తీసుకొచ్చిన మొదటి వ్యక్తి ఆయన ఎస్సీల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతుండటం బాధాకరం. అంటరానితనం నిషేధానికి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నేనే వేశా. అంటరానితం రూపమాపడానికి ఎన్నో జీవోలు జారీ చేశాం. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు చేశాం. హోటళ్లు మంచినీటి బావుల వద్ద వివక్ష పాటించకుండా చట్టపరంగా చర్యలు తీసుకున్నాం. సాంఘిక సమానత్వంపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించాం. లోక్‌సభ స్పీకర్‌గాఒక దళితుడిని చేసిన పార్టీ తెలుగుదేశం. స్పీకర్‌గా బాలయోగి ఎంతో బాగా రాణించారు. దళిత మహిళ ప్రతిభా భారతిని స్పీకర్ చేసిన ఘనత కూడా తెలుగుదేశానిదే. ఎస్సీ అయిన కాకి మాధవరావును రాష్ట్ర సిఎస్‌గా చేసింది టిడిపినే. నేను యునైటెడ్ ఫ్రంట్ ఛైర్మన్‌గా

>>2

రాష్ట్రానికి రూ. 7 లక్షల కోట్ల

పెట్టుబడులు

భారీ సంస్థలు తరలి వస్తున్నాయి

పారిశ్రామిక ప్రోత్సాహకాలు

సకాలంలో విడుదల: మంత్రి లోకేష్

గురువారం మల్లవల్లిలో అశోక్ లేల్యాండ్ బస్సుబాడీ బిల్డింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఐటిశాఖ మంత్రి నారా లోకేష్

గన్నవరం(కృష్ణా), మార్చి 20, ప్రభాతవార్త : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన ఈపది నెలల కాలంలో రాష్ట్రానికి రూ.7లక్షల కోట్ల మేరకు పెట్టుబడులు వచ్చాయని, మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్దపెద్ద సంస్థలు ఆసక్తి కనపరుస్తున్నట్లు రాష్ట్ర ఐటిశాఖా మం త్రి నారా లోకేష్ తెలిపారు. కృష్ణాజిల్లా మల్లవల్లిలోని మోడల్ ఇండస్ట్రియల్ పార్క్‌లో అశోక్‌లేల్యాండ్ బస్సు బాడీబిల్డింగ్ యూనిట్‌ను బుధవారం సాయంత్రం లోకేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ 2023 ఆగస్టు 24వతేదీ తాను యువగళం పాదయాత్ర సందర్భంగా మల్లవల్లి గ్రామంలో పర్యటించి నప్పుడు యార్లగడ్డ వెంకట్రావ్, స్థానికులు లేల్యాండ్ పరిశ్రమ ప్రారంభించలేదన్న విషయం తన దృష్టికి తీసుకురాగా మన ప్రభుత్వం రాగానే లేల్యాండ్ యూనిట్‌ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చానని ఈహామీని నెరవేర్చేందుకు సహకరించిన హిందుజా కుటుంబానికి ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. 2019 నుండి 24 వరకు సాగిన అరాచకపాలనలో వారి వేధింపులు భరించలేక అమర్‌రాజా, లూలూ, వంటి సంస్థలతోపాటు పెద్దసంఖ్యలో పారిశ్రామికవేత్తలు అందరూ పారిపోయారని గుర్తుచేసారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పారిశ్రామికవేత్తల సమస్యలను తెలుసుకుని వారికి అనువైన వాతావరణం కల్పించటంతో వెళ్లిపోయిన వారందరూ తిరిగి రావటంతోపాటు కొత్తగా మరిన్ని పరిశ్రమలు వస్తున్నాయని వివరించారు.

మిత్తల్ గ్రీన్‌ఫీల్డ్ సిటీ, బిపిసిఎల్, టిసిఎస్, ఎల్‌జి వంటి సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. టాటా గ్రూప్ 7గిగావాట్స్ పవర్ ప్లాంట్ పెట్టెందుకు యంఒయూ కుదుర్చుకుందన్నారు. మచిలీపట్నంలో గ్రీన్‌హైడ్రోజన్ యూనిట్‌ఏర్పాటు కానుం దన్నారు. ఈసంస్థలు అన్ని ఏర్పాటయితే రాష్ట్రంలో 4లక్షల మందికి ఉద్యోగావ కాశాలు లభిస్తాయన్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. మన రాష్ట్రం పరిశ్రమలకు హబ్‌గా మారుతుందని ధీమా వ్యక్తం చేసారు. అశోక్‌లెల్యాండ్ సంస్థ కొత్తగా పెట్టుబడుల్లో మన రాష్ట్రానికి తొలి ప్రాధాన్యతనివ్వాలని విజ్ఞప్తి >>2

తిరుమలలో సిఎం చంద్రబాబు

కుటుంబంతో కలిసి నేడు శ్రీనివాసుని దర్శనం

తిరుమల,మార్చి 20ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజున ఇష్టదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకోవడానికి గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. ఆయన సతీమణి నారా భువనేశ్వరి, కుమారుడు,రాష్ట్రమంత్రి నారా లోకేశ్, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్‌తో కలసివచ్చిన సిఎంకు తిరుమల పద్మావతి విశ్రాంతి గృహం వద్ద సాదర స్వాగతం లభించింది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, రాష్ట్ర మంత్రి రామా నారాయణరెడ్డి, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈ రాత్రికి చంద్రబాబు కుటుంబంతో కలసి పద్మావతిలోనే బస చేస్తారు. నేటి ఉదయం 7.45గంటలకు విశ్రాంతి గృహం నుండి బయలుదేరి వైకుంఠమ్ 1 క్యూ కాంప్లెక్స్‌కు చేరుకుంటారు. ఉదయం 8గంటల నుండి 8.50గంటల వరకు శ్రీవారి ఆలయంలోనే గడుపుతారు. వెంకన్న దర్శనానంతరం అక్కడ నుండి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాదం భవనంచేరుకుని మనవడి పేరున 44 లక్షలు రూపాయలు విరాళం అందిస్తారు. స్వయంగా భక్తులకు అన్న ప్రసాదం >>2

గత ప్రభుత్వ నిర్వాకంతో ఆగిపోయిన 94

కేంద్ర పథకాలు

- ఆర్థిక మంత్రి పయ్యావులు కేశవ్

విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తతప్రతినిధి: కేంద్రం నుంచి వచ్చిన నిధుల్ని గత ప్రభుత్వ హయాంలో 100 శాతం డైవర్షన్ చేశారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. కేంద్ర పథకాలపై మండలిలో ప్రశ్నోత్తరాల్లో ఆయన సమాధానం ఇచ్చారు. రూ. 4350 కోట్ల కేంద్ర వాటాను డైవర్ట్ చేసేశారన్న మంత్రి పయ్యావుల దీని వల్ల వాడేసిన నిధులతోపాటు రాష్ట్రవాటా కూడా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోకపోవటం వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగారాష్ట్రానికి నష్టం జరిగిందని మంత్రి తెలిపారు. కేంద్ర నిధులు డైవర్షన్ చేయటంవల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకూడా నెమ్మదించిందని మంత్రి పయ్యావుల అన్నారు.

గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా 94 పథకాలు ఆగిపోతే ప్రస్తుతం 74 పథకాలను పునరుద్ధరించామని తెలిపారు. కేంద్రం ఇప్పటికే కొన్ని పథకాలను నిలిపేసిందని వివరించారు. ఏడాది పాటు కేంద్ర పథకాలు నిలిచిపోవటం వల్ల ఉద్యోగాలు, పన్నులు ఇలా వివిధరకాల నష్టాలు కలిగాయని స్పష్టం చేశారు. నిధుల డైవర్షన్ కింద కేవలం పెనాల్టీల కిందే రూ.350 కోట్లు చెల్లించాల్సి వస్తోందని వెల్లడించారు. ప్రస్తుతం కేంద్రం అందించే 194 పథకాలను నిర్వహిస్తోందని ప్రాధా >>2

21-03pg2exHMNWJQE.qxd:21-03pg2exHMNWJQE.qxd 1/1/02 7:16 AM Page 1

గురువారం జరిగిన సాంస్కృతి కార్యక్రమాలలో సిఎం, డిసిఎం, స్పీకరు, ఆర్థికమంత్రులతో దుర్యోధన వేషధారణలో రఘురామ

అసెంబ్లీలో ఐదు కమిటీల ఏర్పాటుకు సభాపతి అయ్యన్నపాత్రుడు ఆమోదం

విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి: అసెంబ్లీలో ఐదు కమిటీల ఏర్పాటుకు సభాపతి అయ్యన్న పాత్రుడు ఆమోదం తెలిపారు. ప్రతి కమిటీలో ఛైర్మన్‌తోపాటు ఆరుగురు సభ్యులతో కలిపి మొత్తం 7గురు ఎమ్మెల్యేలు ఉంటారు. అయ్యన్నపాత్రుడు ఛైర్మన్‌గా నిబంధనల కమిటీ ఏర్పాటైంది. ఇందులో అమర్నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ధర్మరాజు, గద్దె రామ్మోహన్, కళావెంకట్రావు, సుజనా చౌదరిలో సభ్యులుగా ఉంటారు. ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు ఛైర్మన్‌గా ఏర్పాటైన వినతుల కమిటిలో గంటా శ్రీనివాసరావు, గురజాల జగన్‌మోహన్‌రావు, కొణతాల రామకృష్ణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజులు సభ్యులుగాఉంటారు. మాజీ మంత్రి పీతాని సత్యనారాయణ నేతృత్వంలో సభా హక్కుల కమిటీ ఏర్పాటుకాగా అజితి గజపతిరాజు, బండారు సత్యానందరావు, బుగ్గల దస్తగిరి, పి.ధర్మరాజు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మామిడి గోవిందరావు ఉంటారు. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ ఛైర్మన్‌గా ప్రభుత్వ హామీల కమిటీని నియమించారు. అమిలినేని సురేంద్రబాబు, దామచర్ల జనార్ధన్, గిడ్డి సత్యనారాయణ, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, నంద్యాల వరదరాజుల రెడ్డి, కె.ఎస్.ఎన్.రాజులు సభ్యులుగా ఉంటారు. సీనియర్ నేత డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ఛైర్మన్‌గా ఏర్పాటైన నైతిక విలువల కమిటీ లో బత్తుల బలరామకృష్ణ, భాష్యం ప్రవీణ్, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జ్యోతుల నెహ్రూ, కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరావులు సభ్యులుగా ఉంటారు.

శాసనసభ సమావేశాలు నిరవధిక వాయిదా

ఎపి శాసనసభ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. 15 రోజుల పాటు జరిగిన శాసనసభా సమావేశాల్లో మొత్తం 85 గంటల 55 నిముషాలు ప్రజా సమస్యలపై చర్చించారు. మొత్తం 113 నక్షత్రపు గుర్తు ప్రశ్నలు లేవనెత్తారు. 2 స్వల్పకాలిక చర్చలు జరగగా, 9 బిల్లులకు ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. 5 లఘు చర్చలు, ఒకప్రభుత్వ తీర్మానం జరిగాయి. సహకార బ్యాంకుల అవకతవలపై సభా సంఘాన్ని నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రతిపక్ష నాయకుల వ్యవహార శైలిపై స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

విశాఖపట్నం, తిరుపతిలో సినీ పరిశ్రమ

అభివృద్ధికి చర్యలు: మంత్రి దుర్గేష్

విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి: విశాఖపట్నం తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్తపాలసీ తీసుకురాబోతున్నట్టు చెప్పారు. సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. విశాఖపట్నంలో సినీ పరిశ్రమ అభివృద్ధి గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధిపై మండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖలో చలనచిత్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్న మంత్రి కూటమి ప్రభుత్వం రాగానే సిఎం చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినీ పరిశ్రమకు చెందిన పెద్దలతో చర్చించారని, హైదరాబాద్ తరహాలో స్టూడియోలను రాష్ట్రంలో ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు తెలిపారు.

ఎపి వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయని, స్టూడియోలు నిర్మిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని నిర్మాతలను చెప్పినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వంద్వారా లేక పిపిపిమోడల్ స్టూడియోల నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియోకు గతంలో 34 ఎకరాలు కేటాయించగా గత ప్రభుత్వం ఇందులో 15 ఎకరాలు లేఅవుట్లు వేసి ఇతర అవసరాలకు మళ్లించిందన్నారు. రాబోయే రోజుల్లో 34 ఎకరాలను సినీ పరిశ్రమకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాలకు సబంధించి 1/70 చట్టాన్ని సవరించే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, గిరిజనుల భాగస్వామ్యంతో పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సిఐడి కస్టడీకి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి: గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వైకాంగ్రెస్‌పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మూడు రోజుల పాటు సీఐడీ కస్టడీ విధించారు. ఈ మేరకు విజయవాడ సీఐడీ కోర్టు ఆదేశాలిచ్చింది. ఈ కేసులో ఆయన ఏ71గా ఉన్నారు.వల్లభనేని వంశీ ఈ కేసులో నిందితునిగా అరెస్ట్‌యి విజయవాడ సబ్‌జైలులో ఉన్నారు.గతంలో ఆయనను మూడు రోజుల పాటు పోలీసు కస్టడీకి తీసుకుని విచారించారు.సీఐడీకి తాజాగా మూడు రోజుల రిమాండ్‌కు ఇవ్వడానికి కోర్టు అనుమతినిచ్చింది.

ఎస్సీ వర్గీకరణ అమలు

>> ఉన్నప్పుడు ఎస్సీ అయిన కేఆర్ నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఎస్సీ ఎస్టీలకు కీలక పదువులు ఇచ్చింది. గతంలో ఎస్సీ అయిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశారు. ఇప్పుడు ఎస్టీ అయిన ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిగా చేసింది. ఎస్సీ కోసం రూ.8400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకువచ్చాం. గతంలోనూ మాల మాదిగా సామాజిక వార్గలకు దామాషా ప్రకారంనిధులు కేటాయించాం. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం. నా రాజకీయ జీవితమంతా పేదలకు న్యాయం చేసేందుకే కృషి చేశాను. ఎస్సీ వర్గీకరణ అంశంలో మాకు సహకరించిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్రంలో మౌలిక వసతులు పెంచేందుకు గతంలో పిపిపి విధానం తీసుకువచ్చాను. కొత్తగా ఈ నెలలో పి4 విధానం తీసుకురానున్నాం. ఆర్థికంగా బాగున్న వారు సమాజానికి ఎంతోకొంత తోడ్పాటు నందించాలి. పేదరికంలో ఉన్న 30 లక్షల కుటుంబాలను దత్తత తీసుకునే ఏర్పాట్లు చేస్తాం అని సిఎం చంద్రబాబు అన్నారు. ఎపిలో 2047కి 42 వేల డాలర్ల తలసరి ఆదాయం తీసుకురావాలన్నది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 15 శాతం వృద్ధి రేటు ఉండాలి. 2014-19లో వృద్ధి రేటు 13.5 ఉంది. వైఎస్సార్సీ హయాంలో 10 శాతానికి పడిపోయింది. మోడీ నాయకత్వంలో 2047 నాటికి దేశం నంబర్ వన్‌గా నిలుస్తుంది. అప్పటికి ఎపిని నెంబర్ వన్ చేయాలన్నది నాఆలోచన. సుస్థిర ప్రభుత్వాలతో స్థిరమైన వృద్ధి సాధ్యమవుతుంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 టార్గెట్‌గా ముందుకెళ్తున్నాం. మనం అధికారంలోకి వచ్చి 9 నెలవుతుంది. ఇప్పటికే పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకున్నాం,వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తెచ్చేందుకు అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు మళ్లీ తెచ్చేందుకు సబ్ కమిటీ వేసి అధ్యయనం చేస్తున్నాం. చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాము. గీత కార్మికులను ఆర్థికంగా పైకి తెచ్చేందుకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించాం. చేనేత కార్మికులకు జీఎస్టీ ఎత్తేశాం. అదనంగా రూ.50 వేలు ఇంటికి ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం. గత ఐదేళ్లలో మద్యం మాఫియా నడిపారు. నాశిరకం బ్రాండ్లు తెచ్చారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా ప్రక్షాళన చేశాం. అప్పటికి 5 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు అందిస్తాం. ప్రతి వ్యక్తికీ ఇల్లు, మంచినీరు , మరుగుదొడ్లు, సోలార్ పవర్ , కరెంటు కనెక్షన్, గ్యాస్, ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పిస్తాం. పేదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఆర్థిక అసమానతలు తగ్గిస్తాం. ఉగాది రోజున పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నాం. పి4 తో సంపద సృష్టిస్తాం. పేదరికం నిర్మూలిస్తాం. సంపద కొందరికే పరిమితం అవడంతో పేదలకు ఇబ్బందులు తప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్న 73 కార్యక్రమాలు రూ. 10 వేల కోట్లతో జరుగుతున్నాయి. సర్వే రాళ్లపై రూ. 650 కోట్లు ఖర్చు చేశారు. వాటిపై బొమ్మలు వేసుకున్నారు. ఆ బొమ్మలు తీయడానికి రూ. 30 కోట్లు ఖర్చయింది. ప్రభుత్వ భవనాలకు వైఎస్సార్సీ రంగులు వేశారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు, గుడులకు, చెట్లకు కూడా పార్టీ రంగులు వేశారు. పట్టాదారు పాసుపుస్తకాలపైనా బొమ్మలు వేశారు. ఇవన్ని తీసి ఎవ్వరి బొమ్మలు లేకుండా హక్కుదారుల ఫోటోలతో ఇస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల భర్తీకి కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే రూ. 6 లక్షల 50 వేల కోట్ల ఎంవోయూలు చేశాం. దీని ద్వారా 5 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఎన్టీపీసీ, జెన్ కో ఆధ్వర్యంలో రూ. 2లక్షల కోట్ల గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌ను ప్రధాని ప్రారంభించారు. రామాయపట్నంలో రూ. 95 వేల కోట్ల వ్యయంతో బిపిసిఎల్ రిఫైనరీ పెడుతున్నారు. నక్కపల్లిలో ఫార్మా, కృష్ణపట్నం, ఓర్వకల్లు, కొప్పర్తి, కడపలో 4 ఇండస్ట్రియల్ పార్క్ మంజూరయ్యాయి. తద్వారా ఉపాధి లభిస్తుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీహబ్‌గా తయారుచేయబోతున్నాం. ఎనర్జీ సెక్టార్‌లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులతో 7లక్షల 50 వేలమంది ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రభుత్వ ఉద్యోగాలు ఎప్పటికప్పుడు భర్తీ చేస్తాం. వర్క్ ఫ్రమ్ హోమ్ తెస్తాం. విశాఖలో గూగుల్ రాబోతోంది. టిసిఎస్ ద్వారా 10 వేల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగ యువతకు రూ. 3వేలభృతి ఇస్తాం. మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఫీజు రియింబర్స్ మెంట్ కింద రూ.788 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం విద్యాశాఖలో రూ. 6,500 కోట్లు బకాయిలు పెట్టింది. డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మంత్రులు పవన్ కల్యాణ్, లోకేష్‌ను అభినందిస్తున్నాను. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యామిత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి స్కూల్ కిట్స్ అందిస్తున్నారు. ప్రజలకు,జాతికి సేవచేసినవారిపేర్లను పథకాలను పెడుతున్నం. మెగాటీచర్లుపేరెంట్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు.

మండలంజిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ :

రాష్ట్రంలోని 686 మండలాలకు సంబంధించి బలాలు, అవకాశాలు గుర్తించాం. మండల స్థాయిలో ప్రాథమిక రంగంపైనా, కీ గ్రోత్ ఇంజిన్స్‌పైనా దృష్టి పెట్టాం. 2028-29 కల్లా విభాగాల వారీగా ఐదేళ్ల లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో ఇవి రూపొందించాం. రాష్ట్రంలోని 26 జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక వ్యూహాలు అమలుచేస్తున్నాం. మౌలిక వసతులు, ఇండస్ట్రి యల్ కారిడార్లు అభివృద్ధి చేయడంతో పాటు... వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, గవర్నెన్స్‌కు గమ్యాలన్నారు.ఈ విజన్ డాక్యుమెంట్‌లో సుస్పష్టంగా ఉన్నాయి.

వినోదం ఒక సందేశం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రతిపక్షం, అధికార పక్షం అనేది ప్రజాసమస్యలపై పోరాడటానికి తప్ప వ్యక్తిగత విభేదాలు పెట్టుకోవడానికి కాదు

ఆకట్టుకున్న దుర్యోధన పాత్రలో రఘురామ, బాలచంద్రుని పాత్రలో మంత్రి దుర్గేష్‌లు

విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి: రాజకీయాలు వ్యక్తిగత సంబంధాలను, ప్రేమానుబంధాలను దెబ్బతీసేవిగా ఉండకూడదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు.ప్రతిపక్షం, అధికార పక్షం అనేది ప్రజాసమస్యలపై పోరాడటానికి తప్ప వ్యక్తిగత విభేదాలు పెట్టుకోవడానికి కాదు. ఒకప్పుడు సభ్యులంతా ఆప్యాయంగా పలకరించుకునేవాళ్లం. మర్రి చెన్నారెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఓ అంశంపై నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమోషన్‌లో బల్ల గుద్ది చెప్పాను. చెన్నారెడ్డికి కోపం వచ్చి బల్ల ఎందుకు గుద్దావు...ఏమనుకుంటున్నావు నువ్వు అని నన్ను ప్రశ్నించారు.గుద్దుతాను ఏం చేస్తారు అని నేను కూడా గట్టిగా ప్రశ్నించగానే వెంటనే కూర్చున్నారు. అసెంబ్లీ అనేది ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి తప్ప ప్రతిపక్షాలకు. అసెంబ్లీలో మనం మాట్లాడే ప్రతి మాట రాష్ట్రం మొత్తం వెళ్తుంది. గతేడాది వరకు అసెంబ్లీ సమావేశాలు జరిగితే ప్రజలు టీవీలు కట్ చేశారు వారి బూతులు వినలేక.కానీ ఇప్పుడు గర్వంగా చెప్తున్నా...కౌరవ సభ గౌరవ సభగా మారింది. ప్రజలకు కావాల్సింది సమస్యల పరిష్కారం. ఎప్పుడూ చూడని విధంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో సభ్యులు పాల్గొన్నారు. అసెంబ్లీ కూడా అర్థవంతంగా జరిగింది ఎన్డీయేలో ఉండే ఎమ్మెల్యేలంతా శాశ్వతంగా ఎమ్మెల్యేలుగా ఉండాలి. ప్రజలకు కావాల్సింది చేసి వారికి వివరించి చేసినదాని గురించి వివరించాలి.కూచిపూడి నా మనసుకు చాలా దగ్గరగా ఉంటుంది. ఆ గ్రామాన్ని, ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తే ఎవరైనా వచ్చి నేర్చుకుంటే అది ప్రపంచమంతా వెళ్తుంది. త్వరలో ప్రధాని సభలో కూచిపూడి నాట్య ప్రదర్శనకు అవకాశం కల్పిస్తాం. మనకు రెండు వారసత్వాలు ఉన్నాయి..ఒకటి కూచిపూడి నాట్యం, రెండు వెంకటేశ్వరస్వామి. నా జీవితంలో ఎప్పుడూ లేని విధంగా బాగా వినోదం పొందాను. వచ్చే ఏడాది కూడా ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. విజయవాడ ఏ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సాంస్కృతిక కార్యక్రమాలకు సీఎం చంద్రబాబునాయుడు హాజయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన సభ్యులకు అవార్డులను,డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో కలిసి అందజేసారు. అనంతరం సభ్యులను ఉద్దేశించి సిఎం చంద్రబాబు మాట్లాడుతూ... డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చెప్పిన డైలాగులువినగానే ఎన్టీఆర్ గుర్తొచ్చారు. ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు బ్రహ్మాండంగా నటించారు.కార్యకర్త నాయకుడిని ఎలా అడుగుతాడో మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కూడా అలాగేఅడిగారు. ఆంజనేయులుకూడా ఎమ్మెల్యే ఎలాస్పందించాలో అలాగే స్పందించి నటించారు.(నవ్వుతూ) కానీ ఈతంతు ఇప్పుడు లేదు ఒకప్పుడు ఉండేది. ఎమ్మెల్యేలంతా ఈ విధంగా ఉత్సాహంగా ఉంటే ఆసుపత్రులకు వెళ్లే అవసరం ఉండదు. అందరం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటాం..ఎవరిపైనా ఒత్తిడి ఉండదు. అవసరమైతే హెల్త్ బడ్జెట్ తగ్గించి ఎంటర్టైన్మెంట్, స్పోర్ట్స్ బడ్జెట్ పెంచండి(గట్టిగా నవ్వుతూ). బాగుందన్నారు.పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ బాల చంద్రునిగా అద్భుతంగా నటించారన్నారు.ఈ కార్యక్రమాలు మనస్సును ఉత్తేజ పరిచాయన్నారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వినోదం మనకు ఇంధనం లాంటిది.ఆటలు,కళలు మానసిక ఉత్తేజాన్ని ఇస్తాయన్నారు. స్పీకరు అయ్యన్న పాత్రుడు శాసనసభ్యులు,శాసనమండలి క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయన్నారు.మంత్రులు పయ్యావుల కేశవ్,నారా లోకేష్‌లు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రూ. 7 లక్షల కోట్ల పెట్టుబడులు

>> చేసారు. లెల్యాండ్ మొదటి ఫెజ్‌లో ఇక్కడ 600మందికి ఉద్యోగాలు ఇవ్వగా, సంవత్సరానికి 2400 బస్సులు తయారు చేస్తుందని, రెండవఫెజ్ నిర్మాణం పూర్తయితే 1200 మందికి ఉద్యోగాలు లభించటంతో పాటు ఏడాదికి 4800 బస్సులను తయారు చేస్తుందన్నారు. పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను ఎస్క్రో ఖాతా ద్వారా జాప్యం లేకుండా వెంటనే విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తమిళనాడుకు చెన్నై, కర్నాటకకు బెంగుళూరు, తెలంగాణాకు హైదరాబాద్‌లు ఉన్నాయని, మన రాష్ట్రానికి ఏముందన్న ప్రశ్నకు మన రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ఉన్నారని ఆయనే ఒక బ్రాండ్ అని పేర్కొన్నారు. రానున్న రెండేళ్లలో మల్లవల్లి పారిశ్రామికవాడలో పూర్తిస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటవుతాయని లోకేష్ తెలిపారు. రాష్ట్రంలో యువ అధికారులు ఉన్నారని, 50శాతం మంది తొలిసారి శాసనసభ్యులుగా గెలుపొందారని వారి సహకారంతో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేసారు. ఇక్కడ పారిశ్రామికవేత్తల కష్టసుఖాలు తెలిసిన ఎన్ఆర్ఐ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని లోకేష్ యువతకు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో మంత్రులు టిజి.భరత్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, హిందూజా అధ్యక్షులు షోమ్ ఆశోక్, లేల్యాండ్ చైర్మన్ ధీరజ్ హిందూజా, లేల్యాండ్ యండి షేను అగర్వాల్, జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ, ఆర్టీసి యండి ద్వారకా తిరుమలరావు ఏపిఐఐసి చైర్మన్ రామరాజు, యండి అభిషిక్త్, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు హనుమాన్ జంక్షన్‌లో లోకేష్‌కు గజమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న లోకేష్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు.

బ్రిటన్ అవార్డు

>> చారు. లండన్‌లోని యుకె పార్లమెంట్‌లో ఈనెల 19న ఒకప్రత్యేక కార్యక్రమంలో అవార్డును బహూకరించారు. చిరంజీవి సోదరుడు ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ తన సోదరునికి అభినందనలు తెలిపారు. చిరంజీవిని తాను అన్నగా కాకుండా ఒక తండ్రిగా భావిస్తానని పేర్కొన్నారు. తన జీవితంలో హీరో తనకు తన అన్న చిరంజీవేనని పవన్‌పోస్టు చేసారు. హౌస్ ఆఫ్ కామన్స్‌లో జరిగిన ఈఅవార్డు ప్రధాన వేదికలో ప్రముఖులు ఎంపిలు మంత్రులు అందరూ పాల్గొన్నారు. వీరిలో నవేంద్రమిశ్రా, సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ వంటి ప్రముఖులు కూడా ఉన్నారు.

వారం - వర్జ్యం

తేది : 21-03-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
సప్తమి తె.4.25
జ్యేష్ఠ రా.1.45
వర్జ్యం తె.5.38-7.23
దు.ఉ.8.45-9.33, 2) మ.12.47-1.35
శుభసమయం : ఉ.5.00-6.00,
సా.7.00-8.00
రాహుకాలం - ఉ.10.30-12.00

వార్తాఫలం

మేషం: సోదరులతో అకారణంగా విరోధాలు ఏర్పడుతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

వృషభం: రుణబాధలు ఎదురై చికాకులు పెట్టిన నిదానంగా ముందుకు సాగుతారు. వస్తువుల కొనుగోలు.

మిథునం: విలువైన వస్తువులు, ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. శుభవార్తలు.

కర్కాటకం: నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సన్నిహితుల సాయం అందుతుంది.

సింహం: దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

కన్య : పాతమిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. వస్తు, వస్త్ర లాభాలు పొందుతారు.

తుల : వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమయై ఊరట చెందుతారు.

వృశ్చికం: దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కొత్తమిత్రులతో పరిచయాలు.

ధనుస్సు: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

మకరం: అనుకున్న పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

కుంభం: కీలక నిర్ణయాలలో జాప్యం జరిగినా నిదానంగా తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

మీనం : దూరప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఓ సమావేశంలో ప్రధాని మోడీ, మాజీ స్పీకర్ శివరాజ్ పాటిల్, బిజెపి నేత అర్చనా పాటిల్ తదితరులు

నెత్తురోడిన దండకారణ్యం

>> సరిహద్దు గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అండ్రి అటవి ప్రాంతంలో గురువారం మావోయిస్టులకు భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.ఎదురుకాల్పుల్లో 26 మంది మావోయిస్టులు మృతిచెందారు.మృతుల్లో అగ్రనాయకులు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. భారీ నగదు స్వాధీనం చేసుకున్నామని ఎకె 47 రైఫిల్ ఇన్సాస్ ఎస్ఎల్ ఆర్‌తోపాటు సెమీ ఆటోమిటిక్ వెపన్స్ మందుగుండు సామాగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. కాంకేర్ నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దులో జరిగిన మారో ఎన్ కౌంటర్ నలుగురు మావోయిస్టులు మృతిచెందారని సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని తెలిపారు. దండకారణ్యంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి.గత ఏడాది (2024)లో 934 మంది మృతిచెందగా 1045 మందిని అరెస్టు చెయ్యాగా అనేక మంది లొంగిపొయారు.ఈ ఏడాది ఇప్పటి వరకు 105 మంది ఎన్ కౌంటర్లలో మృతిచెందగా పదుల సంఖ్యలో లొంగుబాట్లు జరుగుతున్నాయి. ఆకురాలే కాలం కావడంతో అడవిలో నక్సల్స్ మరింత గడ్డు పరిస్థితులు ఎదురుకానున్నాయి.

తిరుమలలో సిఎం చంద్రబాబు

>> వితరణ చేస్తారు. ఉదయం 11గంటలకు తిరిగి పద్మావతి విశ్రాంతి గృహం చేరుకుని అక్కడ నుండి తిరుగుప్రయాణమవుతారు.ప్రతి ఏటా చంద్రబాబు మనవడు పుట్టినరోజున అన్నప్రసాదానికి విరాళాలివ్వడం తెలిసిందే. ఈ ఏడాది కూడా అదేసాంప్రదాయాన్ని పాటిస్తున్నారు. మహద్వారం నుండి ప్రవేశం ఉన్నా ఆయన ఆలయ సాంప్రదాయాలను పాటిస్తూ వైకుంఠం క్యూకాంప్లెక్స్ నుండే ఆలయంలోనికి చేరుకోనున్నారు.

భారీ భద్రత నడుమ సిఎం పర్యటన

రెండు రోజుల తిరుమలపర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయన కుటుంబం పూర్తిగా పటిష్ట భద్రత నడుమ సాగుతోంది. విశ్రాంతి గృహం వద్ద కూడా పరిమితంగానే జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలను అనుమతించారు.సిఎం పర్యటన ప్రాంతాల్లో పూర్తిగా మీడియాను నిషేధించారు. ఆలయం సమీపంలో గొల్లమండపంపైనే మీడియాప్రతినిధులు వేచివుండాలని, ఆ తరువాత ఎక్కడా కూడా అనుమతిలేదని సిఎం భద్రత సిబ్బంది ఆదేశాలమేరకు సహకరించాలని తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం విజ్ఞప్తి చేసింది. పూర్తిగా సిఎం కుటుంబంతో కలిసి దేవుని దర్శనానికి రావడంతో మీడియాతో కూడా ఎక్కడా మాట్లాడటానికి ఆసక్తిచూపడంలేదు. సిఎం వెంట తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఉన్నారు.

ఆగిపోయిన 94 కేంద్ర పథకాలు

>> న్యత కింద 74 పథకాలను రివైవ్ చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం ఇచ్చారు.పయ్యావుల ప్రసంగిస్తుండా మండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ అడ్డుపడ్డారు.పయ్యావుల వాదనతో పూర్తిగా ఖండించారు.ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 12 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయని చెబుతున్నారు. పెట్టుడిదారులకు సంబంధించిన పూర్తి వివరాలు చెబితే సంతోషించే వాళ్లమన్నారు. 60 శాతం ఎంవోయూలు వివిధ దశల్లో ఆగిపోతాయన్నారు బదులుగా పయ్యావుల మాట్లాడుతూ. దావోస్ పర్యటన తర్వాత

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌చే 'అమరావతి చిత్ర కళా వీధి' పోస్టర్ ఆవిష్కరణ

విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి:ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటితో కలిసి "అమరావతి చిత్ర కళా వీధి" పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ఈ ప్రత్యేకమైన కళా ఉత్సవం ఆంధ్రప్రదేశ్ లోని కళాకారులందరికీ ఒక ఆశాకిరణంలా నిలుస్తుందని అన్నారు. ప్రతిభావంతులైన కళాకారులు వారి కళను ప్రదర్శించడానికి మరియు గుర్తింపు పొందడానికి ఒక వేదికను అందించడంలో తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. శ్రీమతి తేజస్వి పోడపాటి మాట్లాడుతూ, సంవత్సరాలుగా విస్మరించబడిన కళాకారులను ప్రోత్సహించడానికి సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక కమిషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం కేవలం ఒక వాగ్దానం మాత్రమే కాదని, కళాకారుల సాధికారతకు ఒక స్పష్టమైన చర్య అని, కళాకారుల సంఘం నుండి అపూర్వమైన స్పందన లభించిందని ఆమె పునరుద్ఘాటించారు. 2025 ఏప్రిల్ 4న రాజమండ్రి, లాలా చెరువు రోడ్డులో జరగనున్న "అమరావతి చిత్ర కళా వీధి" కార్యక్రమం రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేయడం విశేషం. ఇది దేశవ్యాప్తంగా ఉన్న కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి కళాఖండాలను ప్రదర్శించి విక్రయించడానికి, కళాభిమానులతో ప్రత్యక్ష సంభాషణకు అవకాశం కల్పిస్తుంది.

డ్వాక్రా రుణాల పేరుతో కోటి రూపాయలు మోసం

విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి: వైస్సార్ కాలనీలో ఉండే డ్వాక్రా గ్రూప్ కి సంబందించినఆర్.పి రాణి, సివో రాజేష్ టేక్ ఆవర్ గ్రూప్స్ పేరుతో మోసం చేశారంటూ మహిళలు ఆరోపిస్తున్నారు. వైస్సార్ కాలనీ లో నివాసం ఉండే కొందరు మహిళలు దగ్గర టేక్ ఆవర్ గ్రూప్ ఉన్నాయ్ అని నమ్మించి 10 మంది మహిళలుదగ్గర పొదుపు రూపంలో 200000 బ్యాంకు అఫ్ మహారాష్ట్ర లో కట్టింటారు ఆ తరువాత పరిణామాల్లో ఒక్కొక మహిళకు సంబందించిన డాక్యుమెంట్స్ అనేక బ్యాంకుల్లో పెట్టి రెండు రెండు లక్షలు చొప్పున ఆర్.పి రాణి, సివో రాజేష్ తీసుకున్నారని ఆ మహిళలు ఆరోపిస్తున్నారు.అని చెప్తున్నా మహిళలు మహిళల డాక్యుమెంట్స్ పెట్టి లోన్లు పెట్టడం లోన్లు ఇచ్చే సమయానికి మహిళలను తప్పించడం ఆ లోన్స్ ని వారే వాడుకోవడం జరుగుతుంది మహిళలు అంటున్నారు.పొదుపు కట్టిన రూ.రెండు లక్షలు మోసం చేసారని బాధిత మహిళలు వాపోతున్నారు. కొంతమంది మహిళలకు నీ డాక్యుమెంట్స్ పెట్టి లోన్లు పెట్టాం కాబట్టి లక్షకి 5000 కమిషన్ ఇస్తాము సైలెంట్ గా ఉండండి అని చెప్తున్నారంటున్న మహిళలు. బ్యాంకు లో లోన్ పెట్టిన రూ.20 లక్షలు ఇవ్వకుండా పొదుపు కట్టిన 2 లక్షలు రూపాయలు డబ్బులు కూడా ఇవ్వకుండా మోసం చేశారు అని చెప్తున్నారు.

మసీదుల్లో ముస్లింల 'పుణ్యరాత్రుల కోసం అన్వేషణ'

శ్రీకాళహస్తి, మార్చి 20 ప్రభాతవార్త ముస్లింలకు అత్యంత ప్రధానమైన రంజాన్ భక్తిశ్రద్ధలతో జరుగుతుంది. చిన్నా పెద్దా, ముసలి ముతక భేదం లేకుండా ఉపవాస దీక్షల్లో పాల్గొం టున్నారు. రంజాన్ మాసం చివరి పది రోజులు అల్లాహ్ కరుణ కోసం, నరకయాతన నుంచి కాపాడాలని ప్రార్థనలు చేయటం ఆనవాయితి. అలాగే ఇతికాఫ్ దీక్షలు మసీదుల్లో సాగుతాయి. శుక్రవారం సాయంత్రం నుంచి మసీదుల్లో రంజాన్ మాసంలో ఆచరించాల్సిన 'ఇతికాఫ్' దీక్షలు ప్రారంభం కానున్నాయి.దీనికి సంబం ధించి ప్రతి మసీదుల్లో ఎవరో ఒకరు సామాజిక శ్రేయస్సు కోసం పదిరోజుల పాటు ఇతికాఫ్ దీక్షను పాటించాల్సి ఉంటుంది. ఇలా పాటించే వారు బాహ్యాప్రపంచంతో ఎలాంటి సంబంధాలు లేకుండా మసీదులోనే గడపాలి. ఈ దీక్షలకు మసీదుల నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. వారివారి సదుపాయాల్ని బట్టి కొందరు పదిరోజులు మరి కొందరు మూడు,రెండు, ఒక్కరోజు ఇతికాఫ్ దీక్షల్లో పాల్గొంటారు. శ్రీకాళహస్తిలోని మసీదుల్లో నేటి రాత్రి నుంచి ముస్లిం సోదరులు పవిత్ర దివ్యఖుర్ఆన్‌లో పేర్కొన్నట్లు అల్లాహ్ ప్రసాదించిన ఐదు రాత్రుల గురించి అన్వేషణ ప్రారంభించారు. ఈ పవిత్ర రాత్రికి సంబంధించి దివ్యఖుర్ ఆన్‌లో ఓ సూరాను ప్రత్యేకంగా పొందుపరచారు."ఇన్నా అన్‌జల్‌నా . . . లైలుతుల ఖదర్" అనే సూరాలో ప్రాధాన్య తను పొందుపరచారు. ముస్లిం లు పవిత్రంగా భావించి అల్లాహ్ ఆదేశాలను అనుసరించే పవిత్ర మాసం రంజాన్‌లో ఐదుశుభ రా త్రులున్నాయని పలు గ్రంథా ల్లో పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో శనివారం రంజాన్ మాసంలో 21 వ రాత్రి కావడంతో రాత్రంతా మేల్కొన్ని జాగరణకు సన్నాహాలు చేపట్టారు. నూర్ ఏ మస్‌జిద్ నందు ఇతికాఫ్ ప్రాధాన్యతను హఫీజ్ మహమ్మద్‌ఆలీ, జామియా మస్‌జిద్‌లో హాఫీజ్ రేహాన్ వివరించారు. సామాజిక సంక్షేమం కోసం పది రోజుల పాటు ఎవరో ఒకరు దీక్షలో పాల్గొనాలని మసీదులో జాగరణకు ముస్లిం సోదరులను జాగృతం చేశారు. కాగా జాగరణకు సంబంధించిన బాధ్యతల్ని ముఫ్తి సయ్యద్ నయిం సాహెబ్ పర్యవేక్షిస్తారు. ఆయన ఐదు రాత్రులు ఏ ఏ మసీదుల్లో జాగరణ చేయాలో నిర్ణయించి ప్రకటిస్తారు. రంజాన్ మాసంలో ఎవరైనా ఒక మంచిపని చేస్తే వచ్చే పుణ్యం కన్నా 70 వంతులు అధికంగా వస్తాయని పలు మత గ్రంథుల్లో పేర్కొన్నారు.రంజాన్ మాసంలోని చివరి పదిరాత్రుల్లో ఐదు జాగరణ రాత్రులుగా ఖరారు చేసి ఈ రాత్రుల్లో ఏదో ఒకరాత్రి షబ్బేఖదర్‌గా పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఈ ఐదురాత్రుల్లోనూ మేల్కొనాలని నిర్ణయించి ఈ మేరకు ఆచరణకు జాగృతం చేస్తున్నారు..ఈ రాత్రుల్లో చిట్టచివరి ప్రవక్త మహ్మద్‌సొల్లెఅలాఅలైహోసొల్లాం సూచించిన విధానాలు, సూచనలు తూ.చతప్పక అనుసరించాల్సిన మాసంగా రంజాన్‌గా భావిస్తారు.పవిత్రదివ్యఖురాన్ దివి నుంచిభువికి వచ్చిన పవిత్ర మాసంగా చెబుతారు. కాబట్టి ఈ మాసం మిగిలిన 11 మాసాల కన్నా మిన్న అని చెబుతారు. ప్రతి మసీదులో ఇస్లాం మత వ్యాప్తికి కృషి చేసిన ప్రవక్తల గురించి చిట్టచివరి ప్రవక్త సేవల్ని సోదాహరణంగా వివరించారు. చివరి ప్రవక్తకు వారి బంధువులే పెట్టినబాదలను గురించి వివరించారు.అలాగే రంజాన్ మాసంలో ఆచరించాల్సిన ఉపవాసదీక్షలను(రోజా) గురించి దీక్షలు పాటించే వారు ఆచరించాల్సిన నియమనింబధనలను గురించి వివరిస్తూ అలాగే ధనవంతులు ఆచరించాల్సిన నియమాలను మసీదుల్లో ప్రచారం చేస్తున్నారు.

లోకకళ్యాణార్థం కంచిస్వామి విజయసంకల్పయాత్ర

శ్రీకాళహస్తి,మార్చి 20 ప్రభాతవార్త లోకకళ్యా ణార్థం, లోకం సుభిక్షం కోసం కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి విజయసంకల్ప యాత్రను నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో గురువారం శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రానికి రాగా ఆయనకు శ్రీకాళహస్తీశ్వర ఆలయం తరఫున ఘనస్వాగతం ఏర్పాటు చేసారు.ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో ఘనస్వాగతం పలికారు. స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి దంపతులు పానగల్‌లోని పొన్నాలమ్మ గుడి వీధి వద్ద స్వామికి స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందుకున్నారు. కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి విజయయాత్రలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి రాగా వారికి ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు.ఈ మేరకు స్వామి స్వాగతానికి విస్తృత ఏర్పాట్లు చేయటానికి తన సిబ్బందికి ఇఓ డి.బాపిరెడ్డి ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో చేపట్టే కార్యక్రమాలకు ముందుగా కంచికామకోటి పీఠాధిపతుల అనుమతి పొందే వారు. ఆయనకు పొన్నాలమ్మ గుడి నుంచి జలవినాయకుని వరకు భారీ ఎత్తున స్వాగతం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయం నుంచి గంగాసదన్‌కు వెళ్ల వరకు ఏర్పాట్లను చేపట్టారు.ఈ కార్యక్రమాలను అన్ని విభాగాలత సమన్వయం చేసుకొనుటకు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇంజనీరింగ్ విభాగం రెడ్‌కార్పెట్, బ్యానర్లుతో పాటు ఇతర ఏర్పాట్లు చేసారు. గురువారం ఉదయం నుంచి ఆలయం పరిసరాల్లో సందడి చోటు చేసుకుది. ఆలయ ప్రోటోకాల్ ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి సారధ్యంలో స్వాగతం ఏర్పాట్లు చేపట్టారు.స్వామిజీ పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఓ పి.లోకేష్‌బాబు, సి.నాగభూషణం, డి.లావణ్య, శానిటరీ ఇన్సెపెక్టర్ బి.వెంకటకృష్ణారెడ్డి ప్రోటోకాల్ ఎఇఓ కె.విద్యాసాగర్‌రెడ్డి టెంపుల్ ఇన్సెపెక్టర్లు హరియాదవ్,సుదర్శనం నాయుడులు పర్యవేక్షించుటకు ఇఓ బాపిరెడ్డి ఆదేశాలతో సిబ్బంది పర్యవేక్షించారు.: కంచికామకోటి పీఠాధిపతి విజయ యాత్రలో భాగంగా వారం రోజుల పాటు దక్షిణకైలాసంలోని భరద్వా జతీర్థంలో ఉన్న గంగాసదన్‌లో పూజలు జరుపు టకు యాగశాలలను ఏర్పాటు చేసారు.

మే 31లోగా హంద్రీ-నీవా లైనింగ్ పనులు పూర్తిచేస్తాం

తెలుగుగంగ ప్రాజెక్టు, హెచ్ఎన్ఎస్ సిఇ వరప్రసాద్

పనులు పరిశీలిస్తున్న సిఇ వరప్రసాద్, అధికారులు

మదనపల్లె, మార్చి 20 ప్రభాతవార్త : హంద్రీ-నీవా కాలువ నీళ్ళతో మదనపల్లె రెవెన్యూ డివిజన్‌కు శాశ్వత తాగునీటి ఎద్దడి పరిష్కారంతో పాటు ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించడం జరుగుతుందని తిరుపతి తెలుగుగంగ ప్రాజెక్టు, హెచ్ఎన్ఎస్ ఇన్‌చార్జ్ సిఈ వరప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన హెచ్ఎన్ఎస్ ఎస్ఈ విఠల్‌ప్రసాద్, ఈఈలు, డిఈలతో కలసి హంద్రీ-నీవా కాలువలో జరుగుతున్న లైనింగ్ పనులను పరిశీలించారు. తొలుత కుప్పం బ్రాంచ్ కెనాల్ పరిశీలన అనంతరం మదనపల్లె సమీపంలో జరుగుతున్న పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించి హంద్రీ-నీవా కాలువ గట్టున, చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ వద్ద పనులకు సంబంధించి అధికారులు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబ్యూ షన్‌ను పరిశీలించారు. అనంతరం సిఈ వరప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ మే 31లోపు లైనింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. లైనింగ్ పనులు నాణ్యతగా ఉండేలా చర్యలు తీసు కోవడం జరుగు తుంద న్నారు. లైనింగ్ పనులు పూర్తి కాగానే శ్రీశైలం జలాశయాల ద్వారా ఈ ప్రాంత చెరువులకు నీరు మళ్ళించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇరిగేషన్ శాఖామంత్రి నిమ్మల రామానాయుడులు ఇచ్చిన టార్గెట్ ప్రకారం పనులు పూర్తి చేస్తామన్నారు. నాగార్జున కన్‌స్ట్రక్షన్‌వారు అధునాతనమైన మిషనరీతో ఈ పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి నీటి ఆధారం లేని వర్షాధార ప్రాంతమైన తంబళ్ళపల్లె, మదనపల్లె, పుంగనూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాలకు హంద్రీ-నీవా జలాల నుంచి నీటిసమస్యను పరి ష్కరిస్తామన్నారు. లైనింగ్ పనులు చేపట్టడం వల్ల కాలువలో నీటి ప్రవాహం వేగవంతంగా ఉంటుందన్నారు. లక్ష్యం దిశలో వేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. అనంతరం గుంటివారిపల్లె, చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నిర్మాణ పనులను, కాట్లాటపల్లె వద్ద నిర్మించిన స్వరంగ మార్గాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట హెచ్ఎన్ఎస్ ఎస్ఈ ఆర్.ఉదయ్‌ప్రసాద్, ఈఈ రాజగోపాల్, నీలకంఠారెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఈఈ చంద్రశేఖరయ్య, డిఈ గోపాల్, జేఈలు, ఎన్‌సిసి కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుని సన్నిధిలో నిలవుదోపిడి ఇచ్చిన బంగారం కాజేసే యత్నం!

ఆలయ అర్చకుడు ప్రశ్నించడంతో మాయమైన ముడుపు మూట ప్రత్యక్షం - బంగారం మాయం వెనుక కొందరు ఉద్యోగుల హస్తం?

ఉరవకొండ, మార్చి 20 ప్రభాతవార్త మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహుని ఆలయంలో ఒక భక్తురాలు నిలువు దోపిడి ఇచ్చి స్వామివారికి హుండీ ద్వారా సమర్పించిన నగల మూటను (రూ.5 లక్షలు విలువ) కొందరు ఆలయ సిబ్బంది కాజేసే యత్నం చేయగా ఆలయానికి చెందిన ఒక అర్చకుడి అప్రమత్తతో సదురు ముడుపు తిరిగి శ్రీవారికి చేరింది. ఈనెల 18వ తేదీన ఆలయంలో జరిగిన హుండీల లెక్కింపు రోజు ఈ ఘటన చోటు చేసుకోగా కొద్దిగా ఆలస్యంగా వెలుగులోకి రాగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంత జరిగినా ఈ ఘటనపై పోలీసులకు పిర్యాదు అందకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే... 18వ తేదీన మంగళవారం లక్ష్మినరసింహుని ఆలయంలో శ్రీవారికి భక్తులు సమర్పించిన కానుకల హుండీల లెక్కింపు ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ కె.ఆదిశేషునాయుడు పర్యవేక్షణలో జరిగింది. ఉదయం మొదలు చీకటిపడే వరకు హుండీ లెక్కింపు కొనసాగగా ఆలయానికి 144 రోజులకుగాను 29.10 లక్షల రూపాయల ఆదాయం సమకూరింది. ఇదంతా బాగానే ఉన్నా మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన మహిళా భక్తురాలు వేలూరు వనజాక్షి ఒకరు శ్రీవారికి నిలువుదోపిడి ఇచ్చిన బంగారు ఆభరణాల మూటను ఆలయ సిబ్బంది కొందరు మాయం చేయాలని ప్రయత్నించి విషయంకాస్తా బయట పడట ంతో తేలుకుట్టిన దొంగల్లా హుండీ లెక్కింపు పూర్తి అయిన తరువాత సదరు బంగారు నగల మూటను ఆలయ అధికారులకు అప్పగించారు. లెక్కింపు కోసం హుండీలను తెరిచిన వెంటనే ఆలయంలో పనిచేసే ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సదరు ముడుపు మూటను మాయంచేసి ఎక్కడో దాచి పెట్టినట్లు తెలుస్తోంది. సాయంత్రం హుండీ లెక్కింపు పూర్తి అయిన సమయంలో ఆలయంలో పనిచేసే బాలాజీ అనే అర్చకుడు హుండీలో మహిళా భక్తురాలు సమర్పించిన బంగారు నగల ముడుపు మూట ఉండాలి కదా ఎక్కడ కనిపించడంలేదు, లెక్కింపులో కూడా చూపలేదని ప్రశ్నించడంతో అసలు విషయం బయట పడింది. ఆ వెంటనే సదరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సదరు ముడుపు మూట హుండీ లెక్కింపు హాల్‌లో కింద పరి చ్చిన కార్పెట్ కింద పడిందని తెచ్చివ్వగా ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు సదరు మూటను అదేరోజు రాత్రి ప్రధానాలయంలోని హుండీలో దగ్గరుండి వేయించినట్లు సమాచారం. లక్ష్మినరసింహస్వా మిని ఇంటి ఇలవేల్పుగా కొలిచే మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన వేలూరు రంగయ్య, లక్ష్మిదేవి దంపతులు (వీరు ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో హంసవాహన సేవ నిర్వహిస్తారు) గత ఏడాది డిసెంబర్ 7వ తేదీన లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్న అనంతరం లక్ష్మిదేవి ప్రధానాలయంలో నిలువుదోపిడి ఇచ్చి తన ఒంటిపై ఉన్న దాదాపు 5 లక్షల రూపాయలు విలువచేసే బంగారు, వెండి నగలన్నింటినీ ముడవుకట్టి ఆలయ అర్చకుడు బాలాజీ సమక్షంలో ప్రధాన హుండీలో వేసినట్లు సమాచారం.

గజల్ చారిటబుల్ ట్రస్ట్ 23న ఉగాది పురస్కారాలు

విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి: విశ్వావసు నామ ఉగాది పండుగకు" స్వాగతం పలుకుతూ మార్చి23 సాయంత్రం విజయవాడ శ్రీ ఘంటశాల వెంకటేశ్వర రావు సంగీత కళాశాలప్రాంగణంలో తెలుగునూతన వత్సరాది శుభాకాంక్షలు నిర్వహిస్తున్నారు. గజల్ చారిటబుల్ ట్రస్ట్, సేవ్ టెంపుల్స్ భారత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారాలు అందజేస్తారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
UMFB బ్రాంచ్, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం.
ఫోన్: 9321705131.
mail ID:ubin0805131@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

దిగువ వారికి

1. ఋణగ్రహీత/లు: 1) శ్రీమతి మచ్చ అనురాధ @ అన్ను నాయుడు, డి.నెం.2-4డి-45/15/12/1, ఫ్లాట్ నెం. ఎం.ఐ.జి.-12/6, చర్చ్ దగ్గర, ఎం.వి.పి. కాలనీ, సెక్టార్-6, విశాఖపట్నం. 2) శ్రీ మచ్చ భార్గవ్ నాయుడు, డి.నెం. 2-4డి-45/15/12/1, ఫ్లాట్ నెం. ఎం.ఐ.జి.- 12/6, చర్చ్ దగ్గర, ఎం.వి.పి. కాలనీ, సెక్టార్-6, విశాఖపట్నం. 3) శ్రీ మచ్చ బాల గౌరి నాయుడు, డి.నెం. 2-4డి-45/15/12/1, ఫ్లాట్ నెం. ఎం.ఐ.జి.-12/6, చర్చ్ దగ్గర, ఎం.వి.పి. కాలనీ, సెక్టార్-6, విశాఖపట్నం.

సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(3) తో చదువబడు సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు

ఇక్కడ చిరునామాదారు నెంబరు 1,2 & 3 అయిన మీరు UMFB బ్రాంచ్ నుండి క్రింది క్రెడిట్ సౌకర్యాలను పొందారు మరియు బకాయిలు / ఇన్‌స్టాల్‌మెంట్/వడ్డీలు చెల్లించడంలో విఫలమయ్యారు/ అకౌంట్‌లను సంతృప్తికరంగా ఆపరేట్ చేయడంలో విఫలమయ్యారు మరియు అందువల్ల, ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల (వకారం, మీ ఖాతాలు తేది. 28.02.2025 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడ్డాయి. తేది. 28.02.2025 నాటికి రూ. 55,06,442.86 పై (అక్షరాల యాభై ఐదు లక్షల ఆరు వేల నాలుగు వందల నలభై రెండు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) మీ ఖాతా/లలో బకాయి ఉంది.

పైన పేర్కొన్న ఖాతా/లకు సంబంధించి మీలో నెం.1,2 & 3 నుండి బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :

ఋణ స్వభావం	ఎన్.పి.ఎ. తేదీ నాటికి అంటే తేది.28.02.2025 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ	జరిమానా వడ్డీ	బ్యాంక్ చేసే ఖర్చులు/ ఛార్జీలు	మొత్తం బకాయి
Housing Lone	54,68,570.86 పై	37,872.00	-	-	55,06,442.86
మొత్తం బకాయి					55,06,442.86

బకాయి ఉన్న సొమ్ములు లేదా బ్యాంక్‌కు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు, శ్రీమతి మచ్చ అనురాధ @ అన్ను నాయుడు, గారు తేది.01.06.2016న డాక్యుమెంట్స్‌ను అమలు చేశారు మరియు దీని ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను సృష్టించారు.

తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు దిగువ తెలుపబడినవి

విశాఖపట్నం, జి.వి.ఎం.సి. పరిధి, పెద వాల్తేరు, ఎం.వి.పాలెం లే అవుట్, ఫ్లాట్ నెం. ఎం.ఐ.జి. 12/6, ఎస్.నెం. 9/పి, డి.నెం. 2-4డి-45/15/12/1, 118 చ.గజాలలో శ్రీమతి మచ్చ అనురాధ @ అన్ను నాయుడుకు చెందిన నివాస డూప్లెక్స్ బిల్డింగ్. చుట్టులు: ఉత్తరం: కైలాష్ హిల్స్ కాంపౌండ్ వాల్, తూర్పు: ఎం.ఐ.జి. ఫ్లాట్ నెం. 13/6, పడమర: ఇంద్రజీత్ సింగ్ ఆస్తి, దక్షిణం: 40 అడుగుల వెడల్పు రోడ్డు.

కావున, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) ప్రకారం మీరు చెల్లించవలసిన మొత్తం రూ.55,06,442.86 పైనను నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా కోరడమైనది. లేని పక్షంలో 60 రోజుల తరువాత సెక్షన్ 13(13) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను అమ్మకం/లీజు, బదిలీ చేయరాదు. చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది. సెక్షన్ 13 లో సబ్ సెక్షన్ (8) ప్రకారం మీరు గమనించవలసినది బకాయి సొమ్ము, వడ్డీ & ఖర్చులు మొ॥ పూర్తిగా చెల్లించి ఆస్తులు విడిపించుకోవచ్చును.

తేది : 01-03-2025 సం/- అధీకృత అధికారి
స్థలం : శ్రీకాకుళం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్, ఇ.నెం.8, సింహద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా.
ఫోన్: 08942 - 270919.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

వీరినుండి :
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, రీజనల్ ఆఫీస్, శ్రీకాకుళం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దిగువ వారికి :

విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మీకు చెందిన ఆస్తిని విక్రయించుట

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సెక్యూర్డ్ క్రెడిటార్ మీరు బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం దిగువ తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసును జారీ చేసినారు. నిర్దేశించిన సమయంలో, నిర్ణీత వ్యవధిలో మీరు నోటీసులో పేర్కొన్న బకాయిని చెల్లించడంలో విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6/8తో చదివే చట్టంలోని సెక్షన్ 13 (4) ప్రకారం స్థిరాస్తులను దిగువ తెలిపిన తేదీలలో బాంధనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించలేదు. కావున ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తులను విక్రయించడం కొరకు ఇ-వేలం నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కావున, మీరు బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు బ్యాంక్‌కు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకంపై తదుపరి చర్యలు తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.

ఋణగ్రహీతలు / సహ-హామీదారులు/ హామీదారులు మరియు షెడ్యూలు ఆస్తి వివరములు

1 బెలగాం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా ఫోన్ : 8591200401

ఋణగ్రహీతల యొక్క పేర్లు: 1. మెస్సర్స్ శ్రీ అరుణ మోదరన్ రైస్ మిల్, ప్రొప్రయిటర్ : శ్రీమతి బలగ ఉషారాణి, యూనిట్ చిరునామా: అడ్డాఘీల గ్రామం, పార్వతీపురం మండలం, పార్వతీపురం మన్యం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 532457. 2. ప్రొప్రయిటర్ : శ్రీమతి బలగ ఉషారాణి, భర్త : బలగ పాపి నాయుడు, 110-ఎఫ్, సెక్టార్-4, ఉక్కు నగరం, పెద గంట్యాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530032 మరియు 3. శ్రీ బలగ పాపి నాయుడు, తండ్రి : బలగ రామి నాయుడు, 110-ఎఫ్, సెక్టార్-4, ఉక్కు నగరం, పెద గంట్యాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530032.

డిమాండ్ నోటీసు తేది : 25-10-2024 స్వాధీనత నోటీసు తేది : 21-02-2025

స్థిరాస్తి వివరములు: ప్రైమరీ సెక్యూరిటీ : హైపోథికేషన్‌లో ఉన్న మెషినరీ, పూర్తిగా చెల్లించిన స్టాక్స్, పూర్తయిన గూడ్స్ మరియు బుక్ డెట

21-3Pg6exHMNWJQE.qxd:21-3Pg6exHMNWJQE.qxd 1/1/02 7:04 AM Page 1

ఐటిడిఎలలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత :

గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విజయ వాడ, మార్చి 20.ప్రభాతవార్తప్రతినిధి: ఐటిడిఏలలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల భవిష్యత్‌కు ఇబ్బందిలేకుండా వారికి భద్రత ం కల్పిస్తామని గిరిజన సంక్షేమ శాఖ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణ స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రశ్నోత్తర కాలంలో కీలక ప్రకటన చేసారు, ఈ ఉద్యోగుల ప్రాధాన్యతను గుర్తించి, వారి భద్రత మరియు సంక్షేమాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మొత్తం ఐటిడిఏల్లో 428 పోస్టులు మంజూరు చేయగా, 193 మంది రెగ్యులర్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారుమిగిలిన 235 ఖాళీల స్థానంలో 301 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించారు. ప్రస్తుతం 428 పోస్టులకు గాను 494 మంది ఉద్యోగులు ఉన్నారని మంత్రి ప్రశ్నోత్తర కాలంలో వెల్లడించారు. ఐటిడిఏలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సేవలను ప్రభుత్వం గౌరవిస్తూ, వారి ఉద్యోగ భద్రతను పెంచేందుకు తక్షణ చర్యలు తీసుకుంటుంది. అర్హత, సేవా వ్యవధిని పరిగణనలోకి తీసుకుని, చట్టపరమైన ప్రమాణాలకు అనుగుణంగా ఉద్యోగ నియామకాన్ని పరిశీలించనుంది. ఐటిడిఏలలో మానవ వనరుల నిర్వహణను బలోపేతం చేయడం ద్వారా సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించనుంది. గుమ్మిడి సంధ్యారాణి గారు, గిరిజన సంక్షేమంపై ప్రభుత్వ ధృడసంకల్పాన్ని వ్యక్తం చేస్తూ, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల హక్కులను రక్షించేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ప్రశ్నోత్తర సమయంలో స్పష్టం చేశారు. మంత్రి లోకేష్‌కు అరకు కాఫీ బాక్స్ అందజేసిన మంత్రి సంధ్యారాణ ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విశాఖపట్నం జిల్లాలోని అరకు లోయ ప్రాంతంలో ఉత్పత్తి చేయబడిన అరకు కాఫీ బాక్స్‌ను రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి నారా లోకేష్‌కు అసెంబ్లీ ఆయన చాంబర్లో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ, అరకు కాఫీ భారతదేశంలోనే అత్యుత్తమ ప్రతిష్టను సంపాదించుకున్న గిరిజన రైతుల కృషి ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రైతులను ప్రోత్సహిస్తూ, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ గారు అరకు కాఫీ యొక్క గుణాత్మకతను ప్రశంసిస్తూ, దీన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా ప్రాచుర్యంలోకి తేవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

సజ్జల భార్గవరెడ్డి ఆయన సహచర బృందం అభ్యంతకర పోస్టులు పెట్టిన మాట వాస్తవం: హైకోర్టు

విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి: సజ్జల భార్గవరెడ్డి ఆయన సహచర బృందం సోషల్ మీడియాలో అభ్యంతకర,అసభ్యకర పోస్టులు పెట్టారనడంలో సందేహంలేదని ఏపీ హైకోర్టు పేర్కొంది. ఈ విషయంలో రెండో ఆలోచనకే తావులేదని వ్యాఖ్యానించింది. అభ్యంతకర పోస్టులను తొలగించే విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని పోలీసులను ఆదేశించింది. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 111 ప్రకారం కిడ్నాప్ దోపిడీ భూ అక్రమణలు మానవ అక్రమ రవాణా ఒప్పంద హత్యలు ఆర్థిక నేరాలు సైబర్ క్రైం తదితర విషయాలు వ్యవస్థీకృత నేరం కిందకు వస్తాయని గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో పరువుకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సైబర్ క్రైంతో ఎలా సమానం అవుతాయో స్పష్టత ఇవ్వాలని పోలీసులు తరపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఆదేశించింది. సైబర్ క్రైం నిర్వచనం పరిధిలోకి రావాలంటే బాధితుల నుంచి నిందితులు ఆర్థికంగా వస్తు రూపేణా లబ్ధి పొంది ఉండాలని పేర్కొంది. ప్రస్తుత కేసులలో నిందితులు పెట్టిన పోస్టులు ఓ రాజకీయ పార్టీ ప్రతిష్ట పెంపొందించుకునేందుకు ఉపయోగపడ్డాయని ఈ ప్రయోజనాన్ని పెర్‌సెప్షనల్ బెన్ఫిట్‌గా చెప్పగలం కానీ, మెటీరియల్ ప్రయోజనంగా పేర్కొనలేమంది. వ్యవస్థీకృత నేరం వర్తించాలంటే ఇదే తరహా కేసులలో నిందితులపై కనీసం రెండు అభియోగపత్రాలు ఇప్పటికే దాఖలై ఉండాలన్న పిటిషనర్ల వాదన సరికాదని అభిప్రాయం వ్యక్తంచేసింది. విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేసింది.

వ్యవసాయ సీజన్ నాటికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు

మంత్రి గొట్టిపాటి రవికుమార్

విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి: అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో విద్యుత్ అంశంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమాధానం ఇచ్చారు. వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి కొత్త ట్రాన్స్ ఫార్మర్లు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ (తిశీశీదీదిలి) పరిధిలో ఇప్పటికే 22 సబ్ స్టేషన్లకు టెండర్లు పిలిచామన్నారు. లోడ్ ఆధారంగా రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు అందజేస్తామన్నారు. గత ప్రభుత్వం 90 శాతం ట్రాన్స్ ఫార్మర్లను ఒకే కంపెనీ నుంచి కొనుగోలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అవకాశం కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ట్రాన్స్ ఫార్మర్లు తయారు చేసే ఎంఎస్ఎంఈ (లీలీలీని) లను కూడా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నామన్నారు. అవసరం మేరకు కొత్త ట్రాన్స్ ఫార్మర్లను, విద్యుత్ స్తంభాలను కొనుగోలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ట్రాన్స్ ఫార్మర్లు,

విద్యుత్ స్తంభాలు ఎక్కువ ధరకు కొనుగోలు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ట్రాన్స్ ఫార్మర్ల ధరలను 20శాతం పైగా తగ్గించామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమాధానం ఇచ్చారు.

డ్రగ్స్ మహమ్మారి పై ప్రభుత్వం కఠిన చర్యలు : మంత్రి వాసంశెట్టి సుభాష్

డార్క్ డీల్స్ చిత్రం ట్రైలర్ను మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్న మంత్రి వాసంసెట్టి సుభాష్

విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి: డ్రగ్స్ మహమ్మారిపై మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర హోంమంత్రి అనిత సారధ్యంలో ఈగల్ టీం ఈ విషయంలో చెండాడుతుందన్నారు. గత ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ పూర్తిగా విస్మరించిందన్నారు. పిల్లవాడిని కూడా డ్రగ్స్ కు అలవాటు చేసిందని మండిపడ్డారు. గురువారం విజయవాడలో సమీరా ఫిలిమ్స్ నిర్మించిన డార్క్ డీల్స్ చిత్రం ట్రైలర్ను మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సంద్భంగా . చిత్ర నిర్మాత కసునూరి మోలాలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ డగ్స్ ని నియంత్రించడంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వహించిందని , జగన్మోహన్ రెడ్డి పూర్తి విఫలమయ్యాడని మంత్రి ఆరోపించారు. గత ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారంలో పూర్తిగా విఫలమైందనీ,

ఫలితంగా నిరుద్యోగులు చీడ అలవాట్లకు బానిసలుగా మారారని, మత్తు మార్గాలు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం ఈ నేపథ్యంలోమా ప్రభుత్వంలో చంద్రబాబు నాయకత్వంలో హోంమంత్రి అనిత డ్రగ్స్ పై నిరంతరం పోరాడుతున్నారని ఆమె నేతృత్వంలో పోలీస్ శాఖ ఈగల్ అనే టీం ఏర్పాటు చేసి ఏ మూలాన డ్రగ్స్ ఉన్న పట్టుకునే విధంగా చర్యలు చేపడుతున్నారని చెబుతూ.. ఆమె పనితీరు అమోఘమని మంత్రి కొనియాడారు. డార్క్ డీల్స్ వంటి సినిమాలు వల్ల యువత లో చైతన్యం పెరిగి డ్రగ్స్ బారిన పడకుండా ఉంటారని, ఈ చిత్రం యువతలో ఆలోచనకు దారి తీసే విధంగా ఉందని చెప్పారు

పరిశోధనలలో అగ్రగామిగా జాతీయ సంస్కృత వర్సిటీ

- భావిభారతానికి సంస్కృతాన్ని మరింత చేరువచేయాలి

- ఎన్ ఎస్ యూ ఛాన్సలర్, పద్మభూషణ్ ఎన్ గోపాలస్వామి

తిరుపతి విద్య, మార్చి 20 ప్రభాత వార్త జాతీయ సంస్క ృత విశ్వవిద్యాలయం సంస్క ృ భాషకు విశ్వగురువుగా వెలుగొందుతుండటం హర్షనీయమని ఎన్ ఎస్ యూ ఛాన్సలర్,పద్మభూషణ్ ఎన్ గోపాలస్వామి పేర్కొన్నారు. తిరుపతి మహతి ఆడిటోరియం వేదికగా గురువారం ఎన్ఎస్ యూ నాల్గోవ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి పీజీ, యూజీ,పీహెచ్ డీ పట్టాల ప్రధానోత్సవానికి అధికారికంగా అనుమతించారు. దీంతో 564మంది యూజీ,పీజీ, డిప్లొమో విద్యార్థులకు, 75 మంది పీహెచ్ విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేశారు. అలాగే వర్సిటీలో పలు కోర్సులలో అకడమిక్ విద్యలో ప్రతిభ చూపి టాపర్లకు నిలిచిన 22 మంది విద్యార్థులకు బంగారు పథకాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీవారి పాదాల చెంత కేంద్రీయ సంస్క ృత విద్యా పీఠంగా ఆవిర్భవించి అంచెలంచెలుగా ఎదుగుతూ కేంద్రీయ విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొంది నాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించడం గర్వించ దగ్గ విషయమన్నారు. వర్సిటీలో నూతన పరిశోధనలకు హర్షనీయమన్నారు. భారతీయ సంస్క ృతికి, సంస్క ృత భాషకు కేంద్ర బిందువుగా జాతీయ సంస్క ృత వర్సిటీ వెరిసిల్లుతోందన్నారు. పట్టాలు పొందిన విద్యార్థులు సంస్క ృత భాషాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి వర్సిటీ ప్రగతిని,ప్రణాళికలను, సాధించి విజయాలను సభ ముదుంచారు. అనంతరం ఛాన్సలర్స్ ను వర్సిటీ అధికారులు జ్ఞాపికతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ వెంకటనారాయణ రావు, డీన్లు దక్షణమూర్తి శర్మ, రజినీకాంత్ శుక్లా, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

పాస్టర్ల వేతనాలకు రూ. 12.82 కోట్లు విడుదల

- మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్

విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో క్రైస్తవ పాస్టర్లకు గౌరవ వేతనాల చెల్లింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.12.82 కోట్లు విడుదల చేసిందని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గురువారం విజయవాడలో ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 8427 మంది పాస్టర్లకు నెలకు ఒక్కొక్కరికి రూ. 5000 ప్రకారం గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గత ఏడాది మే నెల నుంచి పాస్టర్లకు గౌరవ వేతనం చెల్లింపుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. ఇప్పటికే గత నెలలో రాష్ట్రంలోని ఇమాములు, మోజాన్లకు 6నెలల గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియ ను పూర్తి చేసి రూ. 45 కోట్లు చెల్లించిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడం జరిగిందని మంత్రి విమర్శించారు.

కావలి విష్ణుఆలయం వీధిలో జియస్‌టి కస్టమ్స్‌బృందం ఆకస్మికదాడులు

కావలి (నెల్లూరు), మార్చి20 ప్రభాతవార్త : గుంటూరు నుంచి జియస్‌టి, కస్టమ్స్ అధికారుల బృందాలు నాలుగు కార్లల్లో దాదాపు 14 మంది ఉన్నపళంగా కావలి విష్ణాలయం వీధిలోని బంగారు షాపులపై గురువారం ఆకస్మికదాడులు నిర్వహించారు. భారీగా ట్యాక్సులు విధించేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఏ ఏ షాపుల్లో తనిఖీతంతు నిర్వహించాలో ముందుగా ఒక జాబితాను తయారుచేసుకుని ఆ షాపుల్లోకే నేరుగా ఈ బృందాలు అడుగుపెట్టాయి. ఒక్కసారిగా జియస్‌టి పరిధిలోని షాపులన్నీ మూతపడ్డాయి. జియస్‌టి కస్టమ్స్ అధికారుల బృందాలు ఏ నిమిషంలో ఏ షాపులో తనిఖీ చేస్తారో అన్న భయాన్ని కావలికి కల్పించారు. కావలి విష్ణాలయం వీధిలోని ఒకే ఇంటిపేరుతో ఉన్న 5 బంగారు షాపుల్లో ఈ అధికారులు నఖశిఖపర్యంతం తనిఖీలు నిర్వహించారు. ఇదే వీధిలో మరో షాపులో తనిఖీ చేపట్టారు. మొత్తం 6 షాపుల్లో ఉదయం 11:30 గంటలనుంచి రాత్రిదాక సోదాలు జరిగాయి.

అధిక ఉష్ణోగ్రత, వడగాల్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

నీరబ్‌కుమార్ విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి: రానున్నమూడు మాసాలు అధిక ఉష్ణోగ్రత,వడగాల్పుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వడగాల్పుల నుండి ఉపశమనం పొందేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సూచించారు. రోజు రోజుకూ పెరుగతున్న ఉష్ణోగ్రతలు,రానున్న రోజుల్లో సంభవించే వడగాల్పుల సన్నద్ధతపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి వివిధ శాఖల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో 40 నుండి 42 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకూ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నందున రాబోయే మూడు మాసాలు ఎండ వేడిమి మరియు వడగాల్పుల నుండి కాపాడుకునేందుకు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేలా ప్రజల్లో తగిన అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సహా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఉపాధి కూలీలు పనిచేసే చోట్ల తాగునీరు, మజ్జిగ, టెంట్లు, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. అదే విధంగా ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షలు జరుగున్నందున ఆయా పరీక్షా కేంద్రాల వద్ద తగిన తాగునీరు,ఇతర సౌకర్యాలను కల్పించాలని అన్నారు. నితరంత విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని ట్రాన్సుకో అధికారులను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.

ఎస్సీ వర్గీకరణకు మందకృష్ణ మాదిగ, సిఎం చంద్రబాబు కారణం :ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి: ఎస్సీ వర్గీకరణకు ఈ స్థాయి వరకు వచ్చిందంటే మందకృష్ణ మాదిగ, ఏపీ సీఎం చంద్రబాబు కారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై ఆయన మాట్లాడారు. మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ . ఆ కులానికి వన్నె తెచ్చిన ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి. గుర్తింపులేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయి. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదిక చాలా అద్భుతంగా ఉంది. ఇది అందరికీ మేలు చేస్తుందని ఆశిస్తున్నాఅని పవన్ అన్నారు. రెల్లి, బేడబుడగ జంగాలు, దళితులకంటే వెనుకబడిన యానాదులు గురించి అధ్యయనం చేసి వారితోనూ మాట్లాడారని పవన్ కల్యాణ్ వివరించారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ఇంతవరకూ వచ్చిందటే దానికి కారణం మందకృష్ణ మాదిగని తెలిపారు. కానీ దానిని ముందుకు తీసుకెళ్లింది మాత్రం సీఎం చంద్రబాబు అని స్పష్టంచేశారు. మందకృష్ణ మాదిగలకు ఆత్మగౌరవాన్ని తెచ్చినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. రాజీవ్ రంజన్ మిశ్రా నివేదికపై జనసేన సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తున్నట్లు తెలిపారు. ఈ అంశంపై మేధావులతో చర్చలు జరిపామన్నారు.

కొల్లేరు సమస్య జటిలం కావడానికి రాజకీయాలే కారణం : జనసేన

విజయవాడ మార్చి 20 ప్రభాతవార్త ప్రతినిధి: కొల్లేరు విధ్వంసంపై జనసేన ప్రకటన విడుదల చేసింది. కొల్లేరు సమస్య జటిలం కావడానికి రాజకీయాలే కారణమని అందులో పేర్కొంది. ఆపరేషన్ కొల్లేరు పేరుతో 2006లో వైఎస్ ప్రభుత్వం నాటు బాంబులతో చెరువుల గట్లు పేల్చేసింది. పర్యావరణాన్ని పరిరక్షించే సిద్ధాంతం మాది. కొల్లేరుపై ఆధారపడిన వారి ఉపాధిని పర్యావరణాన్ని బాధ్యత కూటమి ప్రభుత్వానిది. సమస్యలకు మూలకారణాలను అన్వేషించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. సమస్యపై కొల్లేరు వాసులతో వివిధ సందర్భాల్లో మా పార్టీ చర్చించింది. ఉప ముఖ్యమంత్రి పవన్ సమతుల్యమైన పరిష్కారందిశగా చర్చిస్తున్నారు. అధికారులు నివుణులు, ప్రాంతవాసులతో ఆయన భేటీ అయ్యారు. ఎన్నో సంక్లిష్ట సమస్యలను పరిష్కరించిన అనుభవం సీఎం చంద్రబాబుకు ఉంది.

శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనను ప్రవేశపెట్టిన హోంమంత్రి

శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణ బిల్లును వివరిస్తున్న హోంమంత్రి అనిత

స చి వా లయం ,మార్చి 20 ,ప్ర భాతవార్త : ఎస్సీ వర్గీకరణ బిల్లు ను గురువారం రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత శాసన మండలిలో ప్రతిపా దిం చారు. శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్‌రాజు అధ్యక్షతన జరిగిన శాసనమండలి సమావేశంలో సభ్యులకు వర్గీకరణ వర్గీకరణ బిల్లు యొక్క ఆవశ్యకతను సభలో తెలియజేశారు. ఈ సందర్భంగా ..ప్రతిపాదనకు ముందు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మాటలను సభలో చదివి వినిపించారు. సే ్వచ్ఛ,సమానత్వం,సోదరభావాన్ని బోధించే మతం నాకిష్టం,న్యాయమెల్లప్పుడు సమానత్వం,పరిహారం,నిష్పత్తి అని రేకెత్తించింది. సంక్షిప్తంగా న్యాయం అనేది స్వేచ్ఛ, సమానాత్వం, సౌభ్రాతృత్వానికి మారుపేరు అన్నారని తెలిపారు. 1996లో న్యాయమూర్తి రామచంద్రరాజు కమిషన్ నేతృత్వంలో ఎస్సీ ఉపకులాలను నాలుగు వర్గాలుగా విభజన చేశారన్నారు. ఏ కేటగిరి కింద రెల్లీ మరియు 12 ఉపకులాలు బి కేటగిరి కింద మాదిగతోపాటు 18 ఉపకులాలు సి కేటగిరి కింద మాల మరియు 25ఉపకులాలు డి కేటగిరి కింద 4ఆది ఆంధ్ర సహా ఉపకులాలు కులం,ఆ సమూహం తగిన ప్రాధాన్యం పొందలేకపోవడానికి వెనుకబాటు తనానికి కారణమని రాష్ట్రం నిరూపిస్తే ఉపకులాల విభజన కు అవకాశం ఉందని కేంద్ర న్యాయశాఖ తెలపడంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందన్నారు. ఏక సభ్య కమిషన్ ప్రధాన సిఫార్సులను సభ ముందుకు తీసుకొచ్చి,కమీషన్ నివేదికను అధ్యాయనం,ప్రభుత్వ సూచనలు, సిఫార్సులకు మంత్రుల నేతృత్వంలో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. మంత్రుల కమిటీలో సభ్యులుగా డోలా బాల వీరాంజనేయస్వామి,అనిత,బిసి జనార ్ధన్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్,సత్యకుమార్ యాదవ్ ఉన్నారని తెలిపారు.

నరసింహుని బ్రహ్మరథాన్ని ప్రారంభించిన కందికుంట వెంకట ప్రసాద్

- గోవింద నామస్మరణతో మారుమ్రోగిన కదిరి తిరుమాడ వీధులు

కదిరి, మార్చి 20 ప్రభాతవార్త నవనరసింహా క్షేత్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సవం గురువారం ఎంతో అట్టహాసంగా అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో దేవస్థానం వారు నిర్వహించారు. ప్రముఖ ప్రసిద్ధి గాంచిన కదిరి బ్రహ్మరథోత్సవాన్ని ఆనవాయితీగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతులు మీదుగా పురోహితులు పూజలు చేసి 8:15 గంటలకు తేరును లాగి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, ఆలయ ఉపకమిషనర్ వెండితండు శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ.. వసంత వల్లభునికి పట్టు వస్త్రాలు ప్రభుత్వం తరుపున సమర్పించే జీవోను తెచ్చిన ఘనత టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దకి ్కందన్నారు. అంతకు మ ఉందు వేద పండితులు వేద మంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేతుడై శ్రీవారి రథోత్సవాన్ని కలిశపూజ, కుంకుమార్చన, మహానివేదన, ధూపదీప నైవేద్యాలు, మంగళహారతులు సమర్పణ అనంతరం గుమ్మడికాయ దిష్టి తీసి తేరు గమనాన్ని నిర్ధారించారు. అనంతరం బేరిపల్లి, కుటాగుల, మృతిపల్లి, నాగిరెడ్డిపల్లికి చెందిన నరసింహ బ్రహ్మరథోత్సవ సేవకులు ఆనవాయితీగా వచ్చి తెడ్లు, మోపులు కర్రల సహాయంతో తేరును లాగి అట్టహాసంగా ముందుకు తీసుకెళ్లారు. ఈ బ్రహ్మరథోత్సవాల్లో భాగంగా స్వామివారికి సమర్పించే మిరియాలు, దవ్వనం చల్లి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. తిరుమడ వీధులు మొత్ ం ఎక్కడ చూసినా గోవింద నామస్మరణతో మారుమ్రోగిపోయింది. తేరు ఒక గంటపాటు మొరాయించింది, అనంతరం మృతిపల్లి, బేరిపల్లి, కుటాగుల, మారెడ్డిపల్లికి చెందిన నరసింహుని సేవకులు చాలా కష్టపడి చెమటోర్చి మోకులు, తెడ్ల సహాయంతో రథగమనాన్ని దిశ నిర్దేశం చేశారు. అనంతరం శివాలయం వరకు వారి సహాయంతో శ్రీదేవి, భూదేవి సమేతుడైన నరసింహుడు ముందుకు సాగారు.

టూరిస్ట్ బస్సును ఢీకొన్న డిసిఎం - విజయనగరం జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలు మృతి

పెద్ద శంకరంపేట, మార్చి 20 ప్రభాతవార్త: తీర్థయాత్రలకు బయలుదేరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విజయనగరం జిల్లా వాసులు మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట శివారులోని కోలపల్లి వద్ద 161వ జాతీయ రహదారిపై ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సును వేగంగా వచ్చిన డీసీఎం ఢీ కొనడంతో ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటన గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. విషయం తెలిసిన వెంటనే పెద్ద శంకరంపేట ఎస్ఐ శంకర్, ఏఎస్ఐ సునీత, పోలీస్ సిబ్బంది, ఎన్‌హెచ్ఏఐ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా కోమారం గ్రామానికి చెందిన మహిళ అప్పల నారాయణమ్మ (50) అక్కడికక్కడే మృతి చెందగా, జోగిపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పేనబర్తి గ్రామానికి చెందిన సూరప్పమ్మ (62) మృతి చెందారన్నారు. విజయనగరం జిల్లాకు చెందిన చీపురుపల్లి, పెనుబర్తి, కోమారం, ఆకులపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 40 మంది ఈ నెల 1 వ తేదీన ఆంధ్రప్రదేశ్ నుండి బాలాజీ టూర్ అండ్ ట్రావెల్స్ బస్సులో తీర్థయాత్రలకు బయలుదేరి మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో తీర్థయాత్రలు చేస్తూ పలు దేవాలయాలను సందర్శించారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి తుల్జాపూర్‌లో అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అక్కడి నుండి శ్రీశైలంకు బయలు దేరారు. ఇందులో భాగంగా హైదరాబాద్ వైపు వెళ్తుండగా మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం కోలపల్లి వద్ద 161వ జాతీయ రహదారిపై కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం బస్సును ఒక పక్కకు ఆపారన్నారు. ఈ సమయంలో బస్సుల నుండి పలువురు కిందకు దిగడంతో పాటు కాలకృత్యాలు తీర్చుకుంటున్న సమయంలో పిట్లం నుండి సంగారెడ్డి వైపు వెళ్తున్న డీసీఎం ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సును వేగంగా ఢీకొట్టడంతో ట్రావెల్స్ బస్సు కొంత దూరం లోపలికి వెళ్ళింది. డీసీఎం డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో ట్రావెల్స్ బస్సును ఢీకొనగా ఇద్దరు మహిళలు మృతి చెందడంతో పాటు బస్సులో ఉన్న నలుగురికి గాయాలు అయ్యాయని వివరించారు.

ఇంటికో పారిశ్రామికవేత్త తయారీకి సమన్వయంతో పనిచేయాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయవాడ,మార్చి20,ప్రభాతవార్తప్రతినిధి: ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త సాధనకు స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండ

21-3Pg5AP.qxd:21-3Pg5AP.qxd 1/1/02 6:20 AM Page 1

కేంద్ర ప్రభుత్వంపై మస్క్ 'ఎక్స్' దావా!

కంటెంట్ బ్లాక్‌చేసే అధికారం లేదని వాదనలు

వాషింగ్టన్, మార్చి 20: ఎలాన్ మస్క్ నేతృత్వంలో నడుస్తున్న సోషల్‌మీడియా వెబ్‌సైట్ 'ఎక్స్' భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సెక్షన్ 79(3) ప్రకారం చూస్తే ప్రభుత్వ అధికారులకు కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో బ్లాక్‌చేసే అధికారాలు లేవని పేర్కొంటూ ఈ పిటిషన్ దాఖలుచేసింది. ఐటి చట్టం ఆధారంగా ఎక్స్ మీడియాలాంటి సంస్థలు కొంత చట్టపరమైన రక్షణను కోల్పోతున్నాయని తమకు ఏదైనా చిక్కులు వస్తే న్యాయపరంగా ఒక్కటే ఆధారంగా భావిస్తూ ప్రభుత్వం ఇలాంటి చర్యలు తీసుకోకుండా కట్టడిచేయాలంటూ పిటిషన్‌ను దాఖలుచేసారు. ఐటిచట్టంలోని ప్రభుత్వం చెపుతున్న సెక్షన్ ప్రభుత్వానికి తమ వెబ్‌లో కంటెంట్ బ్లాక్‌చేసే అధికారాలను ఇవ్వడంలేదని సెక్షన్ 69(ఎ)ను పక్కనపెట్టి ఈ సెక్షన్ ప్రయోగిస్తున్నారని ఆరోపించింది. కంటెంట్ బ్లాక్‌చేసే ముందు 69(ఎ) ఒక సమగ్ర విధానాన్ని తెలియజేస్తోందని ఇదే సుప్రీంకోర్టు 2015లో సింఘాల్ జడ్జిమెంట్‌లో కూడా స్పష్టం చేసిందన్నారు. కంటెంట్ బ్లాక్‌చేయడం అనేది కొన్ని నిర్దిష్టమైన కారణాల ఆధారంగా మాత్రమే జరగాలి. జాతీయభద్రత, రక్షణరంగానికి ముప్పువంటి కంటెంట్లను బ్లాక్‌చేసేముందు సమీక్షచేసి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వివరించింది. అందుకు భిన్నంగా సెక్షన్ 79(3)(బి)లో చెప్పిన ప్రకారం అదికార యంత్రాంగానికి ఏకపక్షంగా కంటెంట్ బ్లాక్‌చేసే అధికారాలు ఏమీలేవని సరైన తనిఖీలేకుండా ఏకపక్షంగా బ్లాక్‌చేయడానికి వీలులేదని ఎక్స్ యంత్రాంగం వాదించింది. ఇలాంటి విధానాలు భారత్‌లో అత్యంత తీవ్ర స్థాయిలో సెన్సార్‌షిప్ అమలవుతున్నట్లు తెలుపుతోందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం సహయోగ్ పోర్టల్‌లో నమోదుకావాలని ఒత్తిడి చేస్తోందని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆరినడనేషన్ సెంటర్ (14సి) ద్వారా ఐటిచట్టంలోని 79(3)(బి)ని కూడా అణిచివేసేందుకు వీలు కల్పిస్తోందని వాదించింది. సహయోగ్ అంటేనే సెన్సార్‌షిప్ పోర్టల్‌గా మారిందని, వాస్తవానికి ఎలాన్ మస్క్ ఎక్స్ సంస్థ 2021 ఐటి మార్గదర్శకాలన్నింటినీ గౌరవిస్తోందని ప్రత్యేక ఫిర్యాదులు, పరిష్కారవేదికను కూడా ఏర్పాటుచేసిందని చెప్పారు. జస్టిస్ ఎం నాగరప్రసన్న ఈ పిటిషన్‌ను విచారించి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లయితే మళ్లీ కోర్టుకు రావచ్చని సూచించారు. ప్రభుత్వపరంగా ఇప్పటివరకూ ఎక్స్ పైఎలాంటి ఒత్తిడిలేదని, అలాగేసహయోగ్ పోర్టల్‌లో జాయిన్‌కావాలన్న నిర్బంధంకూడా ఏదీ తీసుకురాలేదన్నారు. తనపిటిషన్‌లో ఎక్స్ ఎలక్ట్రానిక్స్ ఐటి (మైయిటీ) శాఖ కూడా ఇతర మంత్రిత్వశాఖలు, రాష్ట్రాలు, పోలీసు శాఖలను కూడా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేసి కంటెంట్‌ను బ్లాక్ చేయించేందుకు కృషిచేస్తోందని ఆరోపించింది. ఇందుకు ఆధారాలను కూడా కొన్ని బ్లాక్‌చేస్తూ జారీచేసిన ఉత్తర్వులు సమర్పించింది. రైల్వే మంత్రిత్వశాఖ గత ఏడాది ఫిబ్రవరిలో జారీచేసిన ఉత్తర్వులను ఇందుకు జోడించింది.

భారత్ సుంకాలు తగ్గించే అవకాశం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

వాషింగ్టన్, మార్చి 20: భారత్ విధించే ట్యారిఫ్‌లు తగ్గింపు విషయంలో ఆమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారింది. భారత్ సుంకాలు తగ్గించే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఆశాభావం వ్యక్తంచేసారు. తాజాగా ఆయన బ్రిట్‌బాట్‌న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారత్ ట్యారిఫ్‌లు తగ్గించే అవకాశం ఉందన్నారు. గతంలోకూడా ఒక సందర్భంలో భారత్ పన్నులు తగ్గించేందుకు అంగీకరించిందని, అదంతా తన ఘనతే అని చెప్పారు.

భారత్ సుంకాలు తగ్గించే అవకాశం ఉందని విశ్వసిస్తున్నట్లు చెప్పిన ట్రంప్ తాను మాత్రం ఏప్రిల్ రెండునుంచి వారెంత విధిస్తే మేం కూడా అంటే అమెరికాకూడా అంతే విధి స్తుందని బదులిచ్చారు. ఇటీవలికాలంలో ఆయన ఏప్రిల్‌రెండవ తేదీని లిబరేషన్‌డేగా అభివర్ణిస్తుండటం గమనార్హం. వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో ఇరుదేశాలమధ్య పన్నుల విధానంలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయన్న అంచనాల నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం. ఒకవేళ పన్నుల తగ్గింపు నిర్ణయం వెలువడితే అది భారత ఆర్థికవ్యవస్థపై వాణిజ్య మిగులు, ఫైనాన్షియల్ మార్కెట్లపై ప్రభావం చూపించింది. ముఖ్యంగా వ్యవసాయోత్పత్తులు ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్ రంగాలు భారీ పోటీని ఎదుర్కొంటాయి. దీనితోపాటు భారతప్రభుత్వానికి పన్నులు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నాయి. ట్రంప్ భారత్‌లో పన్నుల విధానాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్న సంగతి తెలిసిందే. గతంలో కూడా ఆయన మాట్లాడుతూ భారత్ ట్యారిఫ్‌ల కింగ్ అన్న మాటలు కూడా ఉన్నాయి. భారత్ అమెరికా వాణిజ్యలోటు 100 బిలియన్ డాలర్లు ఉందని కూడా ఆయన ప్రస్తావించారు.

అయితే భారత్ విదేశాంగమంత్రి జైశంకర్‌మాత్రం మీరునమ్మినా నమ్మకపోయిన ఆసుంకాలు ఆంక్షలు అనేవి వాస్తవ అంశాలు. దేశాలు వాటిని అమలుచేస్తున్నాయి. నిజానికి గత దశాబ్దాన్ని మీరు గమనించినట్లయితే సామర్థ్యం ఏదయినా గొప్ప ఆయుధీకరణను చూసామని, ఆర్థిక ప్రవాహం ఇంధన సరఫరా సాంకేతికత బదలీ పెరగడంచూసామని ఇదేప్రపంచంలో జరుగుతున్న వాస్తవమన్నారు. ఒకదేశం సమగ్రజాతీయ శక్తిగా ఎదిగేపోరాటానికి వ్యాపార వాణిజ్య సంబంధాలు ముఖ్యమైన సహకారం అందిస్తాయన్నారు. అందుకే ఆ వ్యాపారంకోసం దేశాలు పోటీపడుతున్నాయని తెలిపారు.

నినాదాలు రాసి ఉన్న టీ షర్టులు ధరించి సభకు రావద్దు

సభ్యులు హుందాగా వ్యవహరించాలి: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా!

న్యూఢిల్లీ, మార్చి 20: ప్రతిపక్ష పార్టీ ఎంపిలు నినాదాలు రాసి ఉన్న టీ షర్టులు ధరించి లోక్‌సభకు రావడంపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. ఇది పార్లమెంటరీ నియమాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. అనంతరం సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. నిబంధనలు, విధానాలతో సభలు నిర్వహిస్తారు. సభ్యులు హుందాగా వ్యవహరించి సభ గౌరవాన్ని కాపాడుకోవాలి. కానీ, ప్రతిపక్ష పార్టీలోని కొంతమంది ఎంపిలు నిబంధనలు పాటించడం లేదు. ఇది సరైనది కాదు. ఎంత పెద్ద నాయకుడైనా సభ గౌరవాన్ని తగ్గించే ఇలాంటి దుస్తులు ధరించడం ఆమోదయోగ్యం కాదు అని ఓం బిర్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభను మధ్యాహ్నానికి వాయిదా వేస్తూ సభ్యులు బయటకు వెళ్లి దుస్తులు మార్చుకుని రావాలని సూచించారు. నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోనిబిజెపి, తమిళనాడులోని డిఎంకెల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గురువారం డిఎంకె సభ్యులు నినాదాలు రాసిఉన్న టీ షర్టులు ధరించి పార్లమెంటుకువచ్చారు. 'పునర్విభజన న్యాయబద్ధంగా జరగాలి. తమిళనాడు పోరాడుతుంది. తమిళనాడు గెలుస్తుంది' అనే నినాదాలు టీ షర్టులపై రాసి ఉన్నాయి. దీనిపై పార్లమెంటు వెలుపల నిరసనలు తెలిపారు. లోక్‌సభలోనూ ఇదే అంశాన్ని లేవనెత్తెందుకు ప్రయత్నించారు.

మా కుమార్తెకు ఉరేసరి

ప్రియుడితో కలిసి భర్తను చంపిన కేసులో నిందితురాలి తల్లిదండ్రుల తీర్పు

లక్నో, మార్చి 20: ప్రేమించి పెళ్లాడిన భర్తను ప్రియుడిసాయంతో కట్టుకున్న భార్యే దారుణంగా హత్య చేసి, ముక్కలు చేసిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌లో చోటుచేసుకున్న మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్యకు సంబంధించి తాజాగా మరోకీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ హత్యను మృతుడి ఆరేళ్లకుమార్తె చూసి ఉంటుందని సమాచారం. తన తండ్రి డ్రమ్ములో ఉన్నాడని ఆపాప చుట్టుపక్కల వారికి చెప్పినట్లు తెలిసింది. ఈ విషయాన్ని సౌరభ్ తల్లి మీడియాకు వెల్లడించారు. నా కుమారుడిని అతని భార్య, ఆమె ప్రియుడు కలిసి మార్చి 4న చంపేశారు. ఆ తర్వాత వారిద్దరూ కలిసి ట్రిప్‌కు వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత మరమ్మతుల కోసం వారు ఉంటున్న ఇంటి యజమాని కూలీలను తీసుకొచ్చారు. ఇంట్లో ఉన్న డ్రమ్మును వారు లేపలేకపోయారు. లోపల ఏముందని అడిగితే చెత్తాచెదారం అని ముస్కాన్ చెప్పింది. అనుమానం వచ్చి మూతతీయగా లోపల నుంచి దుర్వాసన వచ్చింది. దీంతో వారు పోలీసులకు సమాచారమిచ్చారు.

పోలీసులు వచ్చేలోపే మా కోడలు అక్కడి నుంచి వెళ్లిపోయింది. మా ఆరేళ్ల మనవరాలికి కూడా హత్య విషయం తెలిసే ఉంటుంది. 'నాన్న డ్రమ్ములో ఉన్నాడు' అని ఆ చిన్నారి పొరుగింటి వారికి పదే పదే చెప్పడం గమనించిన ముస్కాన్ బాలికను వేరే చోటుకు పంపించేసింది' అని సౌరభ్ తల్లి రేణు దేవీ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రమ్మును తెరిచిచూసిన రోజునే ముస్కాన్ తన పుట్టింటికి వెళ్లిపోయింది. సౌరభ్‌ను చంపేశానని చెప్పడంతో ఆమె తల్లిదండ్రులు వెంటనే ముస్కాన్‌ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అప్పగించారు. తమ అల్లుడిని అంత దారుణంగా చంపేసిన కుమార్తెను ఉరితీయాలంటూ నిందితురాలి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. సౌరభ్ రాజ్‌పుత్ (29), ముస్కాన్ (27) 2016లో ప్రేమ వివాహం చేసుకున్నారు. సౌరభ్‌మర్చంట్ నేవీలో పనిచేసేవాడు. వారికి 2019లో కుమార్తె జన్మించింది. ఆతర్వాత ముస్కాన్‌కు సాహిల్(25)తో వివాహేతర సంబంధం ఏర్పడింది. సౌరభ్ ఉద్యోగం మానేసి లండన్‌కు వెళ్లి ఓ బేకరీలో పనిచేసేవాడు. గత నెల కుమార్తె పుట్టిన రోజు కోసం అతడు ఇండియాకు వచ్చాడు. ఇది నచ్చని ముస్కాన్ ప్రియుడితో కలిసి ఈ దారుణానికి ఒడిగట్టింది. మృతేదేహాన్ని 15 ముక్కలుగా నరికారు. శరీరా భాగాలను ఓ ప్లాస్టిక్ డ్రమ్ములో దాచిపెట్టి పైన సిమెంటుతో కప్పిపెట్టారు.

విద్యాశాఖ మూసివేత దిశగా ట్రంప్ అడుగులు!

వాషింగ్టన్, మార్చి 20: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వఖర్చు తగ్గింపుపై దృష్టిపెట్టారు. అందులో భాగంగా విద్యాశాఖలో భారీగా ఉద్యోగాల కోతలు పెడుతోన్న ఆయన.. ప్రస్తుతం దానిని మూసివేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఆదిశగా ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఉదారవాద భావజాలంతో విద్యాశాఖ కలుషితమైందని ఆయన భావిస్తున్నట్లు పేర్కొన్నాయి.

'విద్యా శాఖను మూసివేయడానికి, ఆ శాఖ అధికారాలను రాష్ట్రాలకు తిరిగి ఇవ్వడానికి అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలి. అదే సమయంలో అమెరికా ప్రజలకు అందుతోన్న సేవల్లో అంతరాయం లేకుండా చూసుకోవాలి' అని విద్యా శాఖ మంత్రి లిండా మెక్‌మాన్‌ను ఉద్దేశిస్తూ ఉన్న వైట్‌హౌస్ ఫ్యాక్ట్‌షీట్‌ను అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. అయితే అమెరికా చట్టసభల ఆమోదం లేకుండా దానిని మూసివేయడం దాదాపు అసాధ్యమే.

అమెరికా విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తానని అధ్యక్షుడు ట్రంప్ చెప్పిన విషయం తెలిసిందే. దానిలోభాగంగా ఆశాఖలోని సిబ్బందిలో సగం మందిని తొలగించే ప్రయత్నాల్లో ఉన్నామని గతంలో ప్రభుత్వం తెలిపింది. విద్యాశాఖ మంత్రిగా లిండా మెక్‌మాన్ బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజుల్లోనే ఆ పని మొదలుపెట్టారు. 'ట్రంప్ నాకు ఇచ్చిన ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. విద్యాశాఖను మూసివేసేందుకు మేం కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాల్సి ఉంటుందని తెలుసు. కానీ ఇప్పుడు తీసుకున్న నిర్ణయం అవసరానికి మించి ఉన్నవారిపై కత్తెర వేయడం కిందికే వస్తుంది' అని లిండా ఇటీవల పేర్కొన్నారు. విద్యా శాఖ ను తొలగించి, దానిని రాష్ట్రాలకు అప్పగిస్తానని చెప్పారు. ట్రంప్ బాధ్యతలు స్వీకరించే నాటికి విద్యాశాఖలో 4,100 మంది ఉద్యోగులు ఉన్నారు. వారిలో 600 మంది స్వచ్ఛందంగా పదవీవిరమణ చేయడానికి ముందుకొచ్చారు.

అఫైర్‌కు అడ్డొస్తున్నాడని భర్తను హత్యచేసిన ఇల్లాలు

గోనెసంచిలో కుక్కి సుదూర ప్రాంతంలో దహనం

జైపూర్, మార్చి 20: భర్తను హత్యచేసి ప్రియుడితో ఒక గోనెసంచిలో భర్తశవం మూటగట్టి బైక్‌పై పారేసేందుకు తీసుకువెళుతున్న భార్య అకృత్యాన్ని నగరంలోని సిసిటివి కెమేరాలు బయటపెట్టాయి. ఒక మహిళ బైక్‌పై వెనుకన కూర్చుని బైకర్‌కు తనకు మధ్య తెల్లటి గోనెసంచిని పెట్టుకుని వెళుతుండటం అనుమానాలకు తావిచ్చింది. గోపాలిదేవి అనే మహిళ తన భర్త మృతదేహాన్ని సంచిలో బయటకు తీసుకెళుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆమె తన భర్తను ఒక ఐర్‌రాడ్‌తో బాది హత్యచేసింది. గోపాలిదేవికిఉన్న ప్రియుడు దీన్‌దయాల్ కుష్వాహా సహకారంతో ఈహత్య చేసి మృతదేహాన్ని అడవుల్లో పారేసేందుకు తీసుకెళుతుండటం కనిపించింది. ఆ తర్వాత దర్యాప్తులో వీరిద్దరకలిసి మృతదేహాన్ని తగుల బెట్టారని కూడా ఇంటరాగేషన్‌లో వెల్లడించారు. దోపాలిదేవి తన భర్త ధన్నాలాల్ సైనీతో తన అక్రమసంబంధం వ్యవహారంపై నిలదీయడంతో హత్యచేసినట్లు పోలీసులుతెలిపారు. కుష్వాహాతో గోపాలిదేవికి ఐదేళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారు. తానొక ఫ్యాక్టరీలో పనిచేస్తున్నానని చెపి అబద్ధం ఆడి ప్రియుడిని కలిసేందుకు వెళుతున్నది. నిజానికి సైనీ కూరగాయల విక్రేతగా జీవనం సాగిస్తున్నాడు. వారం రోజులక్రితం ఆమెతో కలిసి ఒక బట్టల దుకాణంలోకి వెళ్లాడు. అక్కడే కుష్వాహా కూడా పని చేస్తున్నాడు. వీరిద్దరూ అక్కడ కలిసి ఉంటున్నట్లు గమనించి ఇద్దరితోను ఘర్షణకు దిగినట్లు పోలీసులు చెప్పారు. పైఅంతస్తులో ఉన్న మరోషాప్‌లోకి తీసుకెళ్లి అక్కడ తీవ్రంగా కొట్టారు. ఒక ఐరన్ పైపుతో కొట్టి తాడుతో మెడకు ఉరిబిగించి చంపినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడి అయింది. భార్య అక్రమ సంబంధం వ్యవహారాన్ని నిలదీసినందుకే దీన్‌దయాల్‌తో కలిసి ఆమె హత్యచేసింది. సహనిందితుడు దీన్‌దయాల్ ఆతడి తలపై బాదాడు. దీనితో స్పృహతప్పిపడిపోయాడు. తర్వాత తాడుతో ఉరివేయడంతో స్పాట్‌లోనే చనిపోయినట్లు డిసిపి సౌత్ దిగంత్ ఆనంద్ తెలిపారు. ఒక సంచిలో మృతదేహం కుక్కి కుష్వాహా మోటారుసైకిల్‌పై దూరప్రాంతానికి తీసుకెళ్లి పడేసారు. అయితే బిజీ మార్కెట్‌లోని సిసిటివి కెమేరాల్లో వీరి వ్యవహారం మొత్తం బయటపడింది. రింగ్‌రోడ్ దాటినతర్వాత మృతదేహాన్ని సంచిలోంచి తీసి దగ్ధంచేసారు. అయితేసగం కాలిన దశలో మృతదేహం పడి ఉండటంతో రెండురోజులు తర్వాత మృతదేహాన్ని గుర్తించామని, గోపాలిదేవిని అరెస్టుచేసామని, కుష్వాహాకోసం గాలింపు ముమ్మరంచేసినట్లు డిసిపి ఆనంద్ చెప్పారు.

విడియోలను ఎడిట్‌చేసి సోషల్ మీడియాలో పోస్టింగ్

నాగ్‌పూర్ హింసలో నిందితుడిపై సైబర్‌సెల్ దర్యాప్తు

నాగ్‌పూర్, మార్చి 20: నాగ్‌పూర్‌లో వెల్లువెత్తిన హింసకు సంబంధించి సైబర్‌క్రైమ్ పోలీసులు కొన్ని ఆసక్తికర వివరాలను సేకరించారు. అరెస్టు చేసిన నిందితుడు సోషల్‌మీడియాలో ఎడిట్ చేసిన విడియోలను పోస్టుచేసాడని, హింసను మరింత రెచ్చగొట్టేవిదంగా విడియోలను ఎడిట్‌చేసి సర్క్యులేట్‌చేసినట్లు తెలింది. ఫహీమ్ ఖాన్ అనే ఈ నిందితుడు ఔరంగజేబ్‌కు వ్యతిరేకంగా ఉన్న విడియోను సర్క్యులేట్‌చేసి హింసను మరింత రెచ్చగొట్టాడు. అంతేకాకుండా హింసాత్మక విడియోలను మరింత హింసాత్మకంగా చూపించి ప్రజల్లో విద్వేషాన్ని రెచ్చగొట్టినట్లు సైబర్‌సెల్‌పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి నాలుగు ఎఫ్ఐఆర్‌లు రిజిస్టరుచేసారు. మొదటి ఎఫ్ఐఆర్ ఎడిట్‌చేసిన ఔరంగజేబ్‌కు వ్యతిరేకంగా సర్క్యులేట్‌చేయడం, విడియోలద్వారా హింసను మరింత ప్రజ్వరిల్లే చర్యలు తీసుకోవడం, రెండు మతాలమధ్య హింసను ప్రేరేపించేవిధంగా ఈ విడియోలను షేర్‌చేయడం, మరింతగా హింస ప్రజ్వరిల్లేందుకు వీలుగా హింసాత్మక విడియోలను ఎక్కువ చూపించడం వంటి వాటిపై ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసినట్లు డిసిపి లోహిత్‌మతాని వెల్లడించారు. నిందితుడు ఫహీమ్‌ఖాన్‌ను ఈనెల 19వ తేదీ అరెస్టుచేసామని 21వ తేదీవరకూ రిమాండ్‌లో ఉంచినట్లు తెలిపారు. మైనార్టీస్ డెమొక్రటిక్‌పార్టీ నాయకుడుగా కొనసాగుతున్నాడు. అంతకు ముందు నాగ్‌పూర్ కలెక్టర్ విపిన్ ఇటాంకర్ మాట్లాడుతూ ఈప్రాంతంలో సాధారణ స్థితి నెలకన్నదని కొన్ని ప్రాంతాల్లో ఇంకా కర్ఫ్యూకొనసాగిస్తున్నట్లు చెప్పారు. పౌర ఆస్తులకు జరిగిన నష్టం మదింపుచేస్తున్నామని, బాధితులకు నష్టపరిహారం చెల్లించే అంశం పరిశీలనలో ఉందన్నారు.

ప్రభుత్వం నష్టం అంచనా వేసిన తర్వాత పరిహారం విడుదలచేస్తుంది. ప్రాథమికంగా 50 నుంచి 60కిపైగా టూవీలర్లు, 10నుంచి 15 వరకూ ఫోర్ వీలర్లు, క్రేన్లు, పదికిపైగా గృహాలు కూడా దగ్ధంచేసారు. ఒక ప్రత్యేకబృందం పంచనామాచేస్తోందని తెలిపారు. మొత్తం 50 మందిని అరెస్టుచేసారు. వారిలో ఏడుగురు మైనర్లుకూడాఉ న్నారు. సిసిటివికెమేరాల ఫుటేజిల ఆధారంగా నిందితులను గాలించి అరెస్టు చేసినట్లు చెప్పారు.

భారత్ రియాల్టీలోకి ట్రంప్ కంపెనీలు

పుణే హబ్‌గా ట్రంప్ టవర్స్ ఏర్పాటు

ముంబయి, మార్చి 20: భారత్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ రియల్‌ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రారంభించారు. పూణెలో ఇందుకు సంబంధించి ట్రంప్ వరల్డ్‌సెంటర్‌ను ఏర్పాటు చేస్తోంది. ట్రిబెకాడెవలపర్స్, కుందన్ స్పేసెస్‌తో కలిసి జాయింట్ వెంచర్‌గా ఏర్పాటుచేస్తోంది. సుమారు 289 మిలియన్ డాలర్లు విక్రయాలు జరపాలని టార్గెట్ పెట్టుకుంది. భారత్‌లో మొట్టమొదటి బ్రాండెడ్ ఆఫీస్ స్పేస్‌కోసం ట్రంప్ టవర్స్‌ను పూణెలో ఏర్పాటుచేస్తోంది. పూణెలోని కోరేగాంవ్ పార్కుపరిసరాల్లో ఈ టవర్ ఏర్పాటుచేస్తోంది. ఈప్రాజెక్టులో సుమారు 1.6 మిలియన్ చదరపు అడుగుల స్థలాన్ని అభివృద్ధిచేయాలని నిర్ణయించింది. ఈ స్పేస్‌లోనే విలాసవంతమైన కార్యాలయాలు నిర్మించి ఇవ్వడం, లీజుకు ఇవ్వడం వంటివిచేస్తుంది. ట్రంప్‌బ్రాండ్‌పై లావాదేవీలకు ట్రిబెకాకు లైసెన్సింగ్ హక్కులున్నాయి.

ట్రంప్ సంస్థలు ట్రిబెకాకే హక్కులు ఇచ్చాయి. లోధా, పంచ్‌శీల్ గ్రూప్‌లకు గతంలో ట్రంప్ టవర్ రెసిడెన్షియల్ ప్రాజెక్టులకోసం లీజు హక్కులుఇచ్చింది. గతంలో ముంబయి, పూణెల్లో ఈ బ్రాండ్ హక్కులు ఇచ్చింది. ఇపుడు ట్రిబెకా భూమి యజమానులతో భాగస్వామ్యం, లీజుస్థలాలను అభివృద్ధిచేయడం వంటివి చేస్తోంది. ప్రస్తుతం గురుగ్రామ్, కోల్‌కత్తాల్లో ట్రిబెకా లావాదేవీలునిర్వహిస్తోంది. ట్రిబెకా పూణెప్రాజెక్టుకోసం అక్కడి కుందన్‌స్పేసెస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. 4.3 ఎకరాల భూమి 27 అంతస్తులతో టవర్లు నిర్మాణం చేసేందుకు ఈ సంస్థతో టైఅప్ చేసుకుంది.

హమాస్‌తో సంబంధాలు: భారతీయ విద్యార్థి అరెస్ట్

న్యూయార్క్, మార్చి 20: హమాస్‌తో సంబంధాలున్నాయన్న ఆరోపణలపై ఒక భారతీయ విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉగ్రవాదులతో ఆతడికి సంబంధాలున్నాయన్న ఆరోపణలపైనే అరెస్టు అయ్యాడని తేలింది. బదర్‌ఖాన్‌సూరి స్టూడెంట్ వీసాపై అమెరికాలో ఉంటున్నారు. వాషింగ్టన్ డిసిలోని జార్జ్‌టౌన్ యూనివర్సిటీలో పోస్టు డాక్టోరల్‌గా ఉన్నారు. యూనివర్సిటీలో సూరి హమాస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్నారని డిపార్టుమెంట్ ఆఫ్ హోంల్యాండ్‌సెక్యూరిటీలోని అసిస్టెంట్ సెక్రటరీ ట్రిసియా మెక్‌లాఫ్లిన్ ఆరోపించారు. ఉగ్రవాదసంస్థలోని పలువురితో ఆతడికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆమె అన్నారు. దీనితో ఆతడి వీసాను రద్దుచేసినట్లు తెలిపారు. ఈదిశగానే ఫెడరల్ ఏజెంట్లు వర్జీనియాలోని ఆతడి ఇంటి వెలుపల అరెస్టుచేసినట్లు వెల్లడించారు.

అయితే తన అరెస్టుపై సూరి ఇమిగ్రేషన్ కోర్టులో సవాల్‌చేసారు. తనకు ఎలాంటి నేర చరిత్రలేదని తన భార్యకు పాలస్తీనా మూలా లున్న కారణంగానే తనను టార్గెట్ చేసారని కోర్టులో వాదనలు వినిపించారు. జార్జ్‌టౌన్ వర్సిటీకూడా స్పందిస్తూ బదర్‌ఖాన్ సూరి డాక్టోరల్ పరిశోధకులుగా ఉన్నారని సూరి ఎలాంటి చట్టవిరుద్ధ చర్యల్లో పాల్గొంటున్నారనేది ఈ అరెస్టుకు కారణం ఏంటనేది మాకు తెలియ లేదని. బహిరంగ విచారణకు మద్దతిస్తున్నామని, కోర్టు న్యాయబద్ధమైన తీర్పునిస్తుందని ఆశిస్తు న్నట్లు చెప్పారు. పాలస్తీనాకు మద్దతుగా ఆందోళనచేస్తున్న విద్యార్థులపై ట్రంప్ సర్కారు తీవ్రంగా స్పందిస్తోంది.

ఈ ఆందోళనల్లోనే సుమారు రెండువేలమంది ఆందోళన కారులను అరెస్టుచేసారు. కొలంబియా వర్సిటీలోకూడా ఆందోళనలు జరిగాయి. ఒక భారతీయ విద్యార్థిని రంజనీ శ్రీనివాసన్ వీసాను డిహెచ్ఎస్ రద్దుచేసింది. ఆమెస్వీయ బహిష్కరణకు గురయిందని అధికారులు ప్రకటించారు. కాగా బదర్‌ఖాన్‌సూరి 2020లో శాంతి సంఘర్షణ అనే అంశంపై ఢిల్లీలోనిజామియా మిలియా ఇస్లామియా వర్సిటీలో పిహెచ్‌డి చేసారు. విద్యార్థి వీసాపైనే అమెరికాకువచ్చారు. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లలో శాంతినెలకొల్పే అంశంపై పరిశోధనలు చేస్తున్నారని వర్సిటీ తెలిపింది. ఆయన సతీమణిమాపెజ్ సలేహ్ గాజాకు చెందిన ఆమెకు అమెరికా పౌరసత్వం ఉంది. ఆమె జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్నది.

తాగునీటి విషయంలో ఇద్దరి మధ్య గొడవ..

కేంద్రమంత్రి నిత్యానందరాయ్ మేనల్లుడి హత్య

పాట్నా, మార్చి 20: కేంద్ర మంత్రి నిత్యానందరాయ్ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. ఆయన ఇద్దరు మేనల్లుళ్ల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. బీహార్‌లోని భాగల్‌పూర్‌కు చెందిన జగత్‌పూర్ గ్రామంలో వారి నివాసంలో గురువారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. తాగునీటి విషయమై ఇరువురి మధ్య వివాదం చెలరేగి, అది కాస్తా ఒకరి హత్యకు దారితీసిందని తెలిపాయి. 'జగత్‌పూర్ గ్రామంలో ఇద్దరు సోదరుల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయని మాకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే వారిలో ఒకరు మృతి చెందగా.. మరొకరికి గాయాలయ్యాయి. వారి గొడవను ఆపేందుకు మధ్యలో వారి తల్లి వచ్చినట్లు తెలుస్తోంది. ఆమెకు బుల్లెట్ గాయం అయింది. ఆమె పరిస్థితి విషమంగా ఉంది' అని పోలీసు ఉన్నతాధికారి వెల్లడించారు. కేంద్ర హోం శాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్‌కు బావ అయిన రఘునందన్‌యాదవ్ ఇద్దరు కుమారులు. వారి జైజిత్‌యాదవ్, విశ్వజిత్‌యాదవ్. వారింట్లో పనిచేసే సహాయకుడు సర్వ్ చేస్తోన్న సమయంలో తన చేతిని గ్లాసులో ముంచడమే వీరి గొడవకు కారణమి తెలుస్తోంది. ఆ గొడవ పెరిగి ఇద్దరు కాల్పులు జరుపుకోగా.. విశ్వజిత్ ప్రాణాలు కోల్పోయాడు. ఎప్పటి నుంచో ఈ అన్నదమ్ముల మధ్య సంబంధాలు సరిగా లేవని సమాచారం.

ఎంఎఫ్ హుస్సేన్ కళాఖండానికి రూ. 118 కోట్లు!

**న్యూయార్క్, మార్చి 20

క్రైం రికవరీ మేళా..!

ఫిబ్రవరిలో మొత్తం 109 ఆస్థి నేరాల కేసులు నమోదు
73 కేసుల గుర్తింపు - 103 మంది నిందితులు అరెస్ట్
మొత్తం రూ.93,21,435 ల విలువైన ఆస్థి స్వాధీనం
- ప్రజా రక్షణ గా పోలీసు సీపీ శంఖబ్రత బాగ్చీ

విశాఖ క్రైం : మార్చి 20 ప్రభాత వార్త

విశాఖ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఫిబ్రవరి నెలలో వివిధ ఆస్తి నేరాల కింద మొత్తం 109 ఆస్తి నేరాల కేసులు నమోదయ్యాయి. పోలీస్ కమిషనర్ సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో డిసిపి (క్రైమ్స్) పర్యవేక్షణలో 73 కేసులను గుర్తించారు. వివిధ విభాగాల కింద 103 మంది నేరస్థులను అరెస్టు చేశారు. ఈ కేసులకు సంబంధించి రూ.33,21,435/- విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల చేదనలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు సాంకేతిక పద్ధతులను ఉపయోగించి, అన్ని కోణాల నుండి కేసులను దర్యాప్తు చేశాయి. ఈ కేసులతో పాటు రూ.60,00,000 ల విలువైన 400 దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను కూడా స్వాధీనం పోలీసులు చేసుకున్నారు. మొత్తం రూ.93,21,435ల విలువైన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. గుర్తించబడిన 73 కేసుల్లో,3 దోపిడీ కేసులు,3 పగటిపూట హెచ్‌బి కేసులు,15 రాత్రిపూట హెచ్‌బి కేసులు, 4 స్నాచింగ్ కేసులు, 13 మోటార్ సైకిల్ దొంగతనాలు,మిగిలిన 35 ఇతర దొంగతనాల కేసులను ఛేదించారు. మొత్తం 109 కేసులలో 73 కేసులను గుర్తించారు. ఈ కేసులకు సంబంధించి 103 మంది నేరస్తులను అరెస్ట్ చేశారు. ఈ కేసులలో 660.655 గ్రాములు బంగారం,వెండి 2008. 3 గ్రాములు వెండి, రూ.2,73,575ల నగదు, 14 మోటార్ సైకిళ్ళు, 419 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్న వాటిలో ఉండగా వీటిలో 19 దొంగిలించబడిన మొబైల్ ఫోన్లు,400 తప్పిపోయిన మొబైల్ ఫోన్లు ఉన్నాయి. అలాగే 2 ల్యాప్‌టాప్‌లు, 2 గేదెలు,3 లారీ బ్యాటరీలు,57 సెంట్రింగ్ షీట్లు స్వాధీనం చేసుకున్న వాటిలో ఉన్నాయి. వీటి మొత్తం ఆస్తి విలువ రూ. 93,21,435లుగా ఉంది. 24/7 పోలీసు బృందాల కృషి, ఖచ్చితమైన దర్యాప్తు ద్వారా సత్ఫలితాలను సాధించారు.

751 సీసీ కెమెరాల ఏర్పాటు..

నేరాల నివారణ చర్యలలో భాగంగా ఫిబ్రవరి నెలలో నగరంలోని వివిధ ప్రదేశాలలో 751 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. క్రైమ్ వింగ్ అధికారులు 203 నేర అవగాహన సమావేశాలను నిర్వహించారు. అలాగే నేరాల రకాలు, నేరస్థుల గురించి సీసీ కెమెరాల ఏర్పాటు యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నేరాలు జరిగే ప్రాంతాలలో పగలు, రాత్రి సమయంలో నేర బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించారు.

విశాఖ స్టేడియానికి వైఎస్ పేరు తొలగింపు

(మొదటి పేజీ నుంచి)

కూడా విజయసాయిరెడ్డి లాక్కున్నారు. అప్పట్లో గోకరాజు గంగరాజు అధ్యక్షుడిగా ఉండేవారు. ఆయనతో పాటు పాలకమండలి మొత్తాన్ని తప్పించి విజయసాయిరెడ్డి తన అల్లుడు, అకౌంటెంట్లకు చాన్సిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విచారణల భయంతో రాజీనామా చేశారు. కేశినేని చిన్ని ఇప్పుడు అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు.

కూటమి తీర్థం పుచ్చుకున్న కార్పొరేటర్లు

(మొదటి పేజీ నుంచి)

రామకృష్ణ , గణబాబు ,పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో చేరారు. ఇందులో కెల్ల సునీత(13 వార్డ్), గేదెల లావణ్య నాగరాజు(17 వార్డ్), భూపతిరాజు సుజాత(73 వార్డ్),చల్లా రజిని (54 వార్డ్), ముర్రు వాణి (57 వార్డ్). చేరారు. జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విశాఖ నగర జనసేన అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ సమక్షంలో జనసేన పార్టీ లో కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్(36 వార్డ్) తీర్థం పుచ్చుకున్నారు. వైసిపి కార్పొరేటర్లు 9 మంది బయలుదేరి అమరావతి చేరుకోగా గురువారం ఆరుగురు పార్టీ మారారు.

ముడసర్లోవ పార్కులో అగ్నిప్రమాదం

(మొదటి పేజీ నుంచి)

అగ్ని ప్రమాదం జరిగిందని పర్యాటకులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి 100 సంవత్సరాల చరిత్ర గల పార్కును అభివృద్ధి చేస్తారని కోరుకుంటున్నారు.

కూనవరం- రుద్రం కోటల మధ్య గోదావరి రేవు పాట - 78 లక్షల 60 వేలకు ఖరారు

కూనవరం, మార్చి 20, ప్రభాతవార్త :

కూనవరం- రుద్రం కోటల మధ్య ఉన్న గోదావరి రేవు పాట 78 లక్షల 60 వేల రూపాయలకు అధికారులు ఖరారు చేశారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద వేలం పాటను నిర్వహించారు. ఈ వేలంలో కూనవరం, విఆర్ పురం, వేలేరుపాడు మండలాలకు చెందిన 9 మంది పాటదారులు పాల్గొన్నారు. హెచ్చు మొత్తంలో పాడిన వేలేరుపాడు కు చెందిన బీరబోయిన కోటేశ్వరరావుకు ఖరారు కావడం జరిగింది. ఇది ఇలా ఉండగా.. గత ఏడాది 80 లక్షలకు వెళ్లిన ఈ రేవు పాట ఈ ఏడాది 78 లక్షల 60 వేల రూపాయలకు వెళ్లడం గమనర్హం. పాటదారుడు ప్రయాణికుల వద్ద నిర్దేశించిన రేట్లనే వసూలు చేయాలని, నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారులు వెల్లడించారు. ఈ వేలంపాట కార్యక్రమంలో కూనవరం, రుద్రం కోట గ్రామాల సర్పంచులు మల్లంపల్లి హేమంత్, స్వర్ణలత, డివిజన్ పంచాయతీ అధికారి కే నరసింహారావు, ఎంపీడీవో రామాంజనేయ ప్రసాద్, తహసిల్దార్ శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, రుద్రంకోట గ్రామ పంచాయతీ కార్యదర్శి దావీదు, ఎంపీటీసీలు కొమ్మాని అనంతలక్ష్మి, బండారు సాంబశివరావు, రెండు గ్రామాల పంచాయతీలకు చెందిన గ్రామస్తులు పాల్గొన్నారు.

వేర్వేరు బైక్ ప్రమాదాల్లో ఇద్దరు యువకులు దుర్మరణం

పాడేరు,మార్చి 20, ప్రభాతవార్త:

పాడేరు మండలం మినుములూరు గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని వ్యాన్ ఢీ కొనడంతో యువకుడు మృతి చెందగా ఇదే మండలంలో గుత్తులపుట్టు గ్రామ సమీపంలో పోతురాజు గుడి వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి మరొక యువకుడు మృతి చెందారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గురువారం ఉదయం 10.30 సమయంలో పాడేరు మండలం మినుములూరు గ్రామ సమీపంలో హుకుంపేట మండలం గొ%శీ%దిరాప గ్రామానికి చెందిన సోంలి వెంకట రమణ (26) విశాఖ షిప్ యార్డులో అప్రంటీస్ గా పనిచేస్తూ తన స్వగ్రామానికి విశాఖ నుంచి వస్తుండగా మినుములూరు గ్రామ సమీపంలో పాడేరు నుంచి మైదానం ప్రాంతానికి వెలుతున్న ఐషర్ వ్యాన్ బైక్ ను ఢీ కొట్టింది.. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వెంకటరమణ తుల్లీ పోయి తలకు బలమైన గాయం తగలగా అక్కడికక్కడే షిప్ యార్డు అప్రన్టీస్ దుర్మరణం చెందాడు. దీనిపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పాడేరు ఆస్పత్రికి పోస్టుమార్టం కు తరలించి పోస్టుమార్టం అనంతరం వెంకటరమణ మృతదేహాన్ని అప్పగించినట్లు పాడేరు ఎస్ ఐ సూర్యనారాయణ తెలిపారు. అలాగే బుదవారం రాత్రి గుత్తులపుట్టు గ్రామ సమీపంలో పోతురాజు గుడిపద్ద పెదబయలు మండలం పెద కోడాపల్లి పంచాయితీ కుసుమగరువు గ్రామానికి చెందిన తుర్రే నూకరాజు (20) పాడేరు నుంచి రాత్రి 8.30 గంటల సమయంలో ప్రమాదపుసాత్తూ విద్యుత్ స్తంభాన్ని ఢీ కొన్నాడు. దీంతో నుజరాజు తలకు బలమైన గాయం తగలడంతో అక్కడి కక్కడే దుర్మరణం చెందాడు. ఈ ప్రమాద వార్త తెలుసుకొని సంఘటనా స్థలానికి ఎస్ ఐ సూర్యనారాయణ సిబ్బంది తో వెళ్లి మృతదేహాన్ని పాడేరు ఆస్పత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహణ అనంతరం నూకరాజు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. పాడేరు మండలంలో జరిగిన వేర్వేరు ప్రమాదాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ సూర్యనారాయణ తెలిపారు. అయితే ఈ ప్రమాదాల్లో ఇద్దరు యువకులే కావడంతో వారి వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురికి జైలు శిక్ష.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు ఎలమంచిలి అడిషనల్ ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ నాలుగు రోజులు రిమాండ్ విధించినట్లు సీఐ కుమార్ స్వామి గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కోటపాడు మండలానికి చెందిన మాకేరెడ్డి శ్రీను, నాతవరం మండలం నాయుడుపాలెం చెందిన గొర్ల చిన్నప్పన్న, మండలంలోని ఉపమాక గ్రామానికి చెందిన గొర్ల సువర్ణ రాజు లు బహిరంగ ప్రదేశంలో బుధవారం మద్యం సేవిస్తుండగా జరిగిన దాడుల్లో పట్టుబడ్డారని తెలిపారు. పట్టుబడిన వారిని ఎలమంచిలి కోర్టులో హాజరుపరచగా నాలుగు రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారని తెలిపారు. ఆయనతోపాటు ఎస్సై సన్నీ బాబు ఉన్నారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీ శ్రీభరత్

తెలియజేశారు .ఆనందపురం జంక్షన్ వద్ద ఎన్ హెచ్ 16లోకి ప్రవేశ ర్యాంప్‌ను పునఃరూపకల్పన చేయాలి అని, ప్రస్తుత డిజైన్ గణనీయమైన ట్రాఫిక్ అడ్డంకులకు కారణమవుతోందని, ప్రణాళికాబద్ధమైన పునఃరూపకల్పన ట్రాఫిక్ అంతరాయాలను తగ్గిస్తుంది అని అందుకు అనుగుణంగా హైవే అధికారులకు సూచనలు ఇవ్వాలి అని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసారు. ప్రస్తుతం డీపీఆర్ దశలో ఉన్న వైజాగ్-ఖరగ్‌పూర్ బీచ్ కారిడార్ ప్రాజెక్టుకు సంబంధించి చర్చలు జరిపినట్టు ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు లక్ష్యం తీరప్రాంత కనెక్టివిటీని పెంచడం, పర్యాటకాన్ని ప్రోత్సహించడం మరియు తూర్పు తీరప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలను మెరుగుపరచడం అని, అందుకు తగిన మార్పులను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి అని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు అని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం విశాఖపట్నం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి రహదారి మౌలిక సదుపాయాలను అందించడంపై దృష్టి సారించిందని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా శ్రీభరత్ మాట్లాడుతూ విశాఖపట్నం ఒక ప్రధాన ఆర్థిక మరియు పర్యాటక కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది అందుకు హైవే కనెక్టివిటీ ఎంతో కీలకం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ప్రాంతానికి గేమ్-ఛేంజర్ అవుతుంది మరియు రోడ్డు కనెక్టివిటీ బాగా ప్రణాళికాబద్ధంగా మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా చూసుకోవాలి. విశాఖపట్నం మౌలిక సదుపాయాలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది. మన నగరానికి ఉత్తమ అభివృద్ధి ప్రాజెక్టులను తీసుకురావడానికి మరియు ప్రజల అవసరాలను సమర్థవంతంగా తీర్చడానికి నేను కృషి చేస్తూనే ఉంటాను." అని అన్నారు.

నాటు సారా సావరాలపై మెరుపు దాడి : దేవీపట్నం ఎస్సై కె షరీఫ్

దేవీపట్నం మార్చి 20 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఎస్ రామన్నపాలెం లో నాటు సారా సావరాలపై మెరుపు దాడి చేసినట్లు దేవీపట్నం ఎస్సై కే షరీఫ్ మెరుపు దాడి చేసి నాటు సారా కాస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేయడం జరిగినది అతని వద్ద 70 లీటర్ల నాటు సారా 100 లీటర్లు సారా తయారీ కి ఉపయోగించే పెద్ద గిన్నెని ధ్వంసం చేయడం జరిగినది అరెస్టు చేసినటువంటి ఆ వ్యక్తి పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచడం జరిగినది

అంగన్వాడీలకు పోషణ భీ పడాయి భీ శిక్షణ

పాడేరు,మార్చి20, ప్రభాతవార్త:

అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం పాడేరు ఐసిడియస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో పాడేరు సీడీపీఓ ఆధ్వర్యంలో ఘనంగా గురువారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా సూపెర్వైసోర్స్ రాజేశ్వరి, చల్లాయమ్మ, ఊర్మిళ,రమణి, కవిత,లక్ష్మి శిక్షణ పలు అంశాలను వివరించారు. ఈఅంగన్వాడీ కార్యకర్తలు శిక్షణను ఉపయోగించుకొని అంగన్వాడీ లో ప్రీస్కూల్ సంసిద్ధత కార్యకలాపాలను అభివృద్ధి చేసుకోవాలని సుపర్వైజర్లు సూచించారు.

మంచి నీటి పరిరక్షణ-పంచ సూత్రాలు పోస్టర్ ఆవిష్కరణ

పాడేరు,మార్చి 20, ప్రభాతవార్త:

గురువారం కలెక్టర్ చాంబర్ లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో విశాఖ జిల్లా నవ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన మంచి నీటి పరి రక్షణ-పంచ సూత్రాలు, జల్ జీవన్ మిషన్ %-%వర్కింగ్ ప్రాసెస్, విడబ్ల్యుఎస్ సి %-%విధులు భాధ్యతలు, సుజల సూక్తులు, వాష్ కార్యక్రమాలు మొదలగు ఐదు రకాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని తద్వారా ఆరోగ్యకర సమాజానికి దోహద పడదాలని సూచించారు. అదేవిధంగా నీటిని వృధా చేయరాదని, ప్రతి నీటి బొట్టును పొదుపు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వీఓ కె. పద్మామలత,జిల్లా నవ నిర్మాణ సమితి కార్యదర్శి ఎ రఘురామ్, సీనియర్ మేనేజర్లు కే. రవికుమార్, వివిఎస్ఎస్ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆదేశాలు 'విధి'గా.. ఆక్రమణ యధావిధిగా..!

ప్రభుత్వ స్థలాక్రమణపై గ్రామస్తుల అభ్యంతరం

కొయ్యూరు మార్చి20 ప్రభాతవార్త

ప్రభుత్వ స్థలంలో అక్రమ ఆక్రమణలకు పాల్పడవద్దంటూ అధికారుల ఆదేశాలున్నప్పటికీ గ్రామానికి చెందిన ఓ గిరిజనేతరుడు అక్రమంగా స్థల ఆక్రమణకు యధావిధిగా పాల్పడుతున్నాడంటూ మండలంలోని చీడిపాలెం పంచాయితీ, కాకరపాడు గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని సర్వేనెంబర్ 59-1 లో 24 సెంట్లు ప్రభుత్వ స్థలం ఉండగా ఇప్పటికే 10 సెంట్లులో కొంతమంది గిరిజనులు ఇల్లు నిర్మించుకున్నారు. అయితే మిగతా 14 సెంట్లును గ్రామానికి చెందిన గిరిజనేతరుడు ఆక్రమిస్తున్నాడు అంటూ గత నెల 24వ తేదీన పాడేరు సబ్ కలెక్టర్కు ఫిర్యాదు చేశామని, ఈ నేపథ్యంలో ఆ స్థలంలో ఆక్రమణకు పాల్పడ వద్దంటూ అధికారులు హెచ్చరిక బోర్డు పెట్టారని, అయినప్పటికీ ఆ బోర్డును తొలగించి ఆ గిరిజనేతరుడు యదేచ్ఛగా ముందు ఒక పాక నిర్మించినప్పటికీ, పట్టించుకోక పోవడంతో, తాజాగా మరొక పాక నిర్మిస్తున్నాడని గ్రామస్తులు జంగం గిరి, నౌంద్రు శ్రీనివాసరావు, కురుజు అమృత, ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణకు గురి కాకుండా చూడాలని వారు కోరుతున్నారు.

అంగన్వాడీ లకు మూడు రోజులు శిక్షణ ప్రారంభం

రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఐ. సి. డి. ఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల అంగన్వాడీ వర్కర్లకు పోషణ బి పడాయి బి అనే అంశంపై మూడు రోజులు శిక్షణ మండల విద్యాధికారి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రారంభమైంది. ఈసందర్భంగా సి. డి. పై. ఓ మాట్లాడుతూ బిడ్డ పుట్టినప్పటి నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 2 సం. నుండి 5 సం. వరకూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తూ సులభతర విద్యాబోధన, నేరుగా వారు ప్రతీ విషయాన్ని ప్రాసుకొనేలా సిద్ధం చేయాలని వర్కర్స్ సూచించారు. శిక్షణ లక్ష్యంను ఛాయాచిత్రాలు ద్వారా వర్కర్స్ సి. డి. పి. ఓ వివరించారు. మూడు రోజులు పాటు శిక్షణ కు సకాలంలో హాజరు కావాలన్నారు. ఈకార్యక్రమంలో సి. డి. పి. ఓ ఎల్. దేవమణి, సూపర్ వైజర్లు అరుణలత, నాగజయలక్ష్మి, అమ్మాజీ, అమ్మిరాజు, యు. డి. సి సత్యకుమారి, జగన్, సోనీ, చక్రవేణి, 101 మంది వర్కర్స్ పాల్గొన్నారు.

ఎయు టీంకి ఎంపికైన మర్రిపాలెం డిగ్రీ కళాశాల విద్యార్థినులు

కొయ్యూరు మార్చి 20 ప్రభాతవార్త

ఆంధ్ర యూనివర్సిటీ వారు %గొన్న' కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అగనంపూడిలో నిర్వహించిన ఆంధ్ర యూనివర్సిటీ సెలక్షన్ ట్రయల్స్ లో మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 18 నుండి 19లలో నిర్వహించిన ట్రయల్స్ లో మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి "సాఫ్ట్ బాల్ కు" మర్రి జానకి, మరియు "బేస్బాల్ కు" మర్రి జోష్ణకుమారి, సొలభం జయశ్రీ, ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.సుధ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వికెటి మహాలక్ష్మి, ఇతర అధ్యాపక బృందం టీం లో సెలెక్ట్ అయిన విద్యార్థినులను వారికి తర్ఫీదు ఇచ్చిన పిజికల్ డైరెక్టర్ ఎల్. రమణమ్మను అభినందించారు. విద్యార్థునులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ఉత్తమ ప్రదర్శనను కనబరిచినందుకు ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో క్రీడల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

జిల్లా పరిషత్ సిఈఓ నారాయణమూర్తి ఆదేశం

కొయ్యూరు, మార్చి 20ప్రభాతవార్త

మండలంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల నిర్మాణాలను వేగవంతం చేయాలని జడ్పీ సిఈఓ పి.నారాయణ మూర్తి ఆదేశించారు. మండలంలో గురువారం ఎంపీపీ బడుగు రమేష్ తో కలిసి ఆయన పర్యటించి రాజేంద్రపాలెం సచివాలయం పరిధిలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ రమేష్, ఎంపీడీవో ప్రసాద్ మండల పరిధిలో అభివృద్ధి చేసే పలు సమస్యలపై వివరించారు. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి పై అడిగితెలుసుకున్నారు. అనంతరం చెత్త నుండీ సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసి ఇంటింటి నుండీ చెత్త సేకరణ జరిపి పంచాయితీకి ఆదాయం సమకూర్చేలా తగు చర్యలు తీసుకోవాలని కార్యదర్శిని ఆదేశించారు. స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ అదితి గృహాన్ని సందర్శించి మరమ్మత్తు కు అవసరమైన 20 లక్షలతో ప్రతిపాదనలు పంపించాలని ఎంపీడీవో ప్రసాద్, జే ఈ ఈ లకు ఆయన ఆదేశించారు. కొయ్యూరు వీధిలో మంచి నీటి ట్యాంక్ మరియు సాయిబాబా ఆలయ దరి ఉన్న మంచి నీటి ట్యాంకులను సందర్శించారు. అనంతరం స్థానిక కార్యదర్శులు, ఇంజనీరింగ్ అధికార్లుతో సమావేశం అయిన సి ఈ ఓ. మాటలడుతూ- రానున్న వేసవి దృష్ట్యా మండలంలోని అన్ని సచివాలయలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. రాజేంద్ర ద్రపాలెం లో గ్రావిటీ ద్వారా వచ్చే నీటిని ఆ గ్రామప్రజలతో మాట్లాడి వారి అవసరాల కు ఉపయోగపడేలా చూడాలని తెలిపారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులు సి ఈ ఓ కు దుశాలువా తో సత్కరించారు. మండలంలోని పలు సమస్యల పరిష్కారం కు నిధులు మంజూరు చేసేందుకు అంగీకరించిన సి ఈ ఓ నారాయణ కు ఎంపీపీ రమేష్ బాబు, జడ్పీటీసీ నూకరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటన లో ఎంపీడీవో ప్రసాద్, జె ఈ రామకృష్ణ,జె ఈ సాయి కృష్ణ పలువురు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్లి చైల్డ్ కేర్ విద్య అభివృద్ధిపై కార్యకర్తలకు శిక్షణ

కొయ్యూరు, మార్చి 20, ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల పురోగతి, పోషణ నిర్వహణతో ఎర్లి చైల్డ్ కేర్ పై అభివృద్ధి పెంపొందించేందుకు కార్యకర్తలు తగిన కృషి చేయాలని ఐసీడిఎస్ ప్రాజెక్టు అధికారిణి విజయకుమారి అన్నారు. స్థానిక ఐసీడిఎస్ కార్యాలయం తో పాటు అన్ని సెంటర్ల లో గురువారం కార్యకర్తలకు పోషణ, మరియు ఈసిసిఈ పై ఆదర్శన నవచేతన శిక్షణ నేషనల్ కరికులం పై కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజుల పాటు ఈ శిక్షణ నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు. కార్యకర్తలకు ఈ శిక్షణ తో కెపాసిటి బిల్డింగ్ కి ఏంతో ఉపయోగపడతాయని , ప్రాజెక్టు ద్వారా ఈ సి సి ఈ పై పూర్తి అవగాహన కలుగుతుందని పి ఓ విజయకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సూపర్వైజర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

నియోజకవర్గ అభివృద్ధిపై సిఎంతో చర్చించిన ఎమ్మెల్యే

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాత వార్త :

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సీఎం చాంబర్ లో గురువారం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కలిశారు. దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించిలని కోరుతూ సీఎం తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గం అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి తో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కాసేపు చర్చించారు. దక్షిణ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని , నియోజకవర్గంలో పరిష్కారం కాని సమస్యలు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. సిఎం సానుకూలంగా స్పందించి తమవంతు సహాయ సహకారం ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎంపీ శ్రీభరత్

ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ అంతరాయాలకు చెక్ పెట్టేలా పునఃరూపకల్పన చేయాలి అని మంత్రిని కోరిన శ్రీభరత్

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కనెక్టివిటీని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సాయం చేయాలి

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాత వార్త

విశాఖపట్నంలో కనెక్టివిటీని పెంచడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం లక్ష్యంగా కీలకమైన రోడ్డు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై చర్చించడానికి ఎంపీ శ్రీభరత్ న్యూఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. విశాఖపట్నం నగరం వేగంగా అభివృద్ధి చెందడం, పెరుగుతున్న వాహనాల రాకపోకలను పరిగణనలోకి తీసుకుని, ట్రాఫిక్ రద్దీని తగ్గించాల్సిన తక్షణ అవసరాన్ని ఎంపీ శ్రీభరత్ ప్రస్తావించారు. కీలకమైన విమానయాన కేంద్రంగా మారనున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కనెక్టివిటీని పెంచడం యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన ఈ సందర్భంగా కేంద్ర మంత్రి

తరువాయి 6లో..

ఇకపై నియోజకవర్గంలో ప్రతి బుధవారం కార్యకర్తలతో సమావేశం

చంద్రబాబు, లోకేష్ సంచలన నిర్ణయం

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాత వార్త :

కార్యకర్తే అధినేత అన్న మాటను ఆచరణలో పెడుతున్న తెలుగుదేశం. ఇకపై ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరించాలి. నియోజకవర్గాల్లో ప్రతి బుధవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించాలంటూ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంచలన నిర్ణయం ప్రకటించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం. దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తెలుగుదేశానికి ఉంది. ఇటీవల కోటి సభ్యత్వాలతో చరిత్ర సృష్టించి అతిపెద్ద కుటుంబంగా మారిన నేపథ్యంలో కార్యకర్తే అధినేత అని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు అన్ని నియోజకవర్గాల్లో ప్రతి బుధవారం ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జ్ లు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారికి అండగా నిలవాలని, సమస్యలు పరిష్కరించాలని పార్టీ నాయకులు, శ్రేణులకు ఆదేశాలు జారీ చేశారు. తన నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలను కలుసుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్నారు నారా లోకేష్. క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో పాటు బాబు షఉరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ ఫీల్డ్ వర్క్, శంఖారావం ఫీల్డ్ వర్క్, ఓటర్ వెరిఫికేషన్, పార్టీ యాప్స్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచిన కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ వారిని అభినందిస్తున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల ప్రకారం అన్ని నియోజకవర్గాల్లో ఇన్‌చార్జ్‌లు, ఎమ్మెల్యేలు ప్రతి బుధవారం

ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి గ్రీవెన్స్ స్వీకరించాలి. మధ్యాహ్నం నుంచి నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు ఫిర్యాదులు స్వీకరించాలని ఆదేశించారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, అన్ని విభాగాలు, కార్యక్రమాలలో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని అభినందించాలని దిశానిర్దేశం చేశారు. సమావేశం అనంతరం మినిట్స్ ను కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. ప్రతి నెల ఇంచార్జ్ మంత్రులు తమకు కేటాయించిన జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించాలి. మొదటి రోజు జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించాలి. రెండవ రోజు పార్లమెంట్ అధ్యక్షులు, జోనల్ కో ఆర్డినేటర్లతో కలిసి పార్టీ క్యాడర్ సమావేశం ఏర్పాటు చేయాలి. మీటింగ్ మినిట్స్ ను కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపించాలి. ఎవరైనా మీటింగ్స్ ను నిర్వహించని పక్షంలో లిఖిత పూర్వక వివరణ ఇవ్వాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఆదేశాలు జారీచేయడం జరిగింది.

ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌తో టీడీపీలో చేరిన విశాఖ నగర కార్పొరేటర్లు

విశాఖ స్టేడియానికి వైఎస్ పేరు తొలగింపు

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాత వార్త :

అధికారం ఉంది కదా ప్రతీ దానికి వైఎస్ఆర్ పేరు తగిలించుకున్నారు నాటి ప్రభుత్వ పెద్దలు. ఇప్పుడు వాటిని తొలగించే పనిలో కూటమి ప్రభుత్వం ఉంది. ప్రభుత్వానికి నేరుగా సంబంధం లేకపోయినా వివిధ సంస్థలకు వైఎస్ఆర్ పేరు పెట్టారు. అలాంటి వాటిలో విశాఖలోని అంతర్జాతీయ స్టేడియం ఒకటి. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కు చెందిన స్టేడియానికి వైఎస్ఆర్ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరు తొలగిస్తూ ఏసీఏ నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం అనే పేరు ఉండేది. ఇక నుంచి ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంగా ఉంటుంది. ఈ మేరకు పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఐపీఎల్ మ్యాచులు జరగనున్న సమయంలో ఈ మార్పులు చేశారు. వైఎస్ఆర్ కు క్రికెట్ కు సంబంధం లేదు. స్టేడియానికి..వైఎస్‌కు సంబంధం లేదు. కానీ వైఎస్ చనిపోయిన తర్వాత ప్రతీ దానికి వైఎస్ పేరు పెట్టుకుంటూ పోయారు. విశాఖ స్టేడియానికీ అలాగే పేరు వచ్చి చేరింది. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీఏను

తరువాయి 6లో..

పాడేరు శ్రీ మోదకొండమ్మ

తల్లి అమ్మవారికి తాకిన సూర్య కిరణాలు

పాడేరు,మార్చ్20,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారికి గురువారం ఉదయం 6 గంటల సమయంలో సూర్యకిరణాలు అమ్మవారి విగ్రహానికి తాకాయి.దీంతో ఆలయ ప్రదాన పురోహితులు సుబ్రమణ్యం శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అమ్మవారికి సూర్య కిరణాలు తాకటంతో అమ్మవారు భక్తులు పరవసించారు.

కూటమి తీర్థం పుచ్చుకున్న కార్పొరేటర్లు

నారా లోకేష్ ఆధ్వర్యంలో ఆరుగురు

పవన్ కళ్యాణ్ సమక్షంలో ఒకరు

విశాఖపట్నం , మార్చి 20 ప్రభాతవార్త

జీవీఎంసీ కి చెందిన వైసీపీ కార్పొరేటర్లు ఏడుగురు కూటమిలో చేరారు. ఇందులో రాష్ట్ర మంత్రి ,టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ , టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , ఎమ్మెల్యే లు వెలగపూడి

తరువాయి 6లో..

ముడసర్లోవ పార్కులో అగ్నిప్రమాదం

- **అగ్నికి ఆహుతైన ఐదు వేల లీటర్ల ట్యాంకులు, వాటర్ పైప్ లైన్లు**
- **ఆకతాయిలు ఆగడాలే కారణమంటున్న అధికారులు**
- **తప్పిన పెను ప్రమాదం..**

ఆరిలోవ, మార్చి 20, ప్రభాతవార్త

విశాఖ నగరంలో పర్యాటక ప్రాంతాలు వరుసుగా అగ్ని ప్రమాదాలకు గురవుతున్నాయి.

ఈనెల 7వ తేదీన కైలాసగిరిలో జరిగిన ప్రమాదం మరవకముందే, నిన్న మూడసర్లోవ పార్క్ లో మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అధికారులు నిర్లక్ష్యమా లేదా.. ఆకతాయిల అ గడాలో తెలియదు గాని పర్యాటకలు మాత్రం భయాందోళనలకు గురవుతున్నారు. గురువారం ముడ సర్లోవ పార్కులో జరిగిన

అగ్నిప్రమాదంలో అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీ జరగలేదు. పార్క్ కి వచ్చిన మందుబాబులు చేసిన తప్పిదం కారణంగానే పార్కులో ఎండిపోయిన ఆకులకు నిప్పంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వాటర్ సప్లై వారు వెంటనే స్పందించి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే 5 వేల లీటర్ల ఆరు వాటర్ ట్యాంకులతో పాటు వాటర్ పైపులైన్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. ఆకాశాన్ని తాకినట్లు ఎగిసిపడుతున్న మంటలను చూసి పార్కు వచ్చిన పర్యాటకులు భయంతో పరుగులు తీశారు. అగ్నిమాప సిబ్బందికి సమాచారం అందడంతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆపే ప్రయత్నం చేసి మంటలను ఆపారు.

పేరుకుపోయిన ఎండుటాకులు కారణంగానే ప్రమాదం..

ముడుసర్లోవా పార్కు అభివృద్ధికి నోచుకోలేదు అనడంలో సందేహమే లేదు. 100 సంవత్సరాల చరిత్ర గల ఈ పార్కులో కనీస వసతులు కరువు అవడంతో పాటు ఎక్కడికి అక్కడే ఈ ఎండుటాకులు, చెత్త చెడారాలు దర్శనమిస్తాయని పర్యాటకులు వాపోతున్నారు. గురువారం జరిగిన అగ్నిప్రమాదం పేరుకుపోయిన ఎండుటాకులు కారణంగానే

తరువాయి 6లో..

సైలెంట్ కిల్లర్‌గా మోడీ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ

పిసిసి అధ్యక్షురాలు షర్మిల

విశాఖపట్నం, మార్చి 20 ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ ను బడా బాబులు కట్టబట్టేందుకే ప్రధాని మోడీ కంకణం కట్టుకున్నారని ఆ దిశగానే అడుగులు వేస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఒకవైపు కూటమి ప్రభుత్వం ప్రైవేడీకరణ జరగదని చెప్తున్నా మరోవైపు కేంద్రం నుండి తమ పనులు తాము చేసుకుపోతున్నారని ఆమె ఆరోపించారు. 11 వేల కోట్లు ప్లాంట్ కోసం ఇస్తున్నామని చెప్పి వాళ్ళు ఇచ్చేలోపు ఈ ప్లాంట్ ప్రాణాలు పోతాయని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఓటమి ప్రభుత్వం పచ్చి మోసమని ప్లాంట్ ను ఉద్ధరిస్తున్నట్టు చెప్పేది ఉత్తి మాటలేనని ఆమె దుయ్యబట్టారు. కేంద్రం ప్లాంట్ కు కట్టిన కత్తి ఇంకా వేలాడుతూనే ఉందని, ప్లాంట్ ను తక్షణమే సైల్ విలీనం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తక్షణమే ప్లాంటును ప్రైవేటీకరణ చర్యలు వెనక్కి తీసుకోవాలని ఆమె అన్నారు.

రోడ్డు వెడల్పు పనులు నిలుపుదల చేయాలని ఆందోళన

ఆనందపురం, మార్చి20, ప్రభాతవార్త

మండలంలోని వేముల వలస పంచాయితి పరిధిలోని భీమిలి క్రాస్ రోడ్డు నుంచి భీమునిపట్నం గొల్లలపాలెం వరకు చేయనున్న రోడ్డు వెడల్పు పనులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, రైతులు ఆందోళన చేశారు. మెట్రోపాలిటన్ రీజినల్ డెవలప్ మెంట్ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఇటీవల భీమిలి క్రాస్ రోడ్డు నుంచి గొల్లలపాలెం వరకు 200 అడుగులు రోడ్డు వెడల్పు చేయడానికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. పరిసర ప్రాంత ప్రజలకు పబ్లిక్ నోటీసులు కూడా జారీ చేశారు. కాగా 200 అడుగుల వెడల్పున రోడ్డు అవసరం లేదని స్థానిక ప్రజలు, రైతులు అంటున్నారు. భీమిలి క్రాస్ రోడ్డు నుంచి రోడ్డుకు ఇరువైపుల గల బొడ్డపాలెం, గొల్లలపేట, మన్యాలపేట తదితర ప్రాంతాలలో సుమారుగా 200 కుటుంబాలు చిన్న, చిన్న షాపులు పెట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని చెప్పారు. రోడ్డు వెడల్పు పనులు వలన వాళ్లందరూ రోడ్డును పడతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రకటించిన మాదిరిగా 100 అడుగులు లోపు వెడల్పు ఉండాలని ప్రజలు రైతులు కోరుతున్నారు. వారి ఆందోళనకి మద్దతుగా సిపిఎం పార్టీ 78 డివిజన్ కార్పొరేటర్ డా.గంగారావు, సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి, జోన్ కమిటీ నాయకులు ఎస్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ జిల్లెళ్ళమూడి అమ్మవారి రజతోత్సవాలు

విశాఖపట్నం, మార్చి 20 ప్రభాతవార్త

శ్రీ జిల్లెళ్ళమూడి అమ్మవారి రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు కుసుమ చక్రవర్తి తెలిపారు పెదవాల్తేరు ఆలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 22 నాటికి ఆలయం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా మార్చి 23 ఆదివారం సాహితీ సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో పలువురు సాహితీవ్రతలు పాల్గొంటారని చెప్పారు మాతృశ్రీ అధ్యయన పరిషత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో కన్వీనర్‌గా ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు ఆచార్యులు డా.ఆతుకూరి వెంకటేశ్వర యోగి సహకన్వీనర్‌గా ఎమ్మెస్ శరత్చంద్ర కుమార్ పాల్గొంటారని తెలిపారు

పూర్వ ప్రాథమిక విద్య మెరుగుకే పోషన్ భీ-పఢాయి- భీ పఢకం అమలు

ఆనందపురం, మార్చి 20, ప్రభాతవార్త

పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికే కేంద్ర ప్రభుత్వం పోషన్ భీ- పఢాయి- భీ పఢకాన్ని అమలు పరుస్తోందని అంగన్వాడీ కేంద్రాల సూపర్ వైజర్ పీవీ రత్నం చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అంగన్వాడి కార్యకర్తలకు, సేవకులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సూపర్ వైజర్ రత్నం మాట్లాడుతూ సున్నా నుంచి ఆరేళ్ల వయసు గల పిల్లలకు బాల్య సంరక్షణ విద్య అందించడంతో పాటు వారికి దృశ్య, శ్రవణ, శారీరక విద్యను అందించడానికి చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు పిల్లల అభివృద్ధికి తగిన బోధనా పద్ధతులను ఉపయోగించాలని చెప్పారు. అలాగే పౌష్టికాహారం లోపం వలన వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల సామర్థ్యాలను అభివృద్ధి చేయడమే ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రేఖావాణి పాల్గొన్నారు.

సముద్ర ఆహార ఉత్పత్తుల సాంకేతిక సిబ్బందికి శిక్షణ

ఆనందపురం, మార్చి 20, ప్రభాతవార్త

మండలంలోని గంభీరంలోని ఏపీఐసీసీ ప్రాంగణంలో ఉన్న ఎగుమతుల తనిఖీ విభాగం (చెన్నై) ఉప కార్యాలయంలో సముద్ర ఆహార ఉత్పత్తులపై సాంకేతిక సిబ్బందికి అందిస్తున్న శిక్షణ గురువారంతో ముగిసింది. ఎలిసా సాంకేతిక నైపుణ్యం ద్వారా మత్స్య ఉత్పత్తుల్లో నిషేధిత యాంటీబయాటిక్స్ పై అవగాహన కలిగించారు. డిప్యూటీ డైరెక్టర్, ఏజెన్సీ ఇన్ చార్జ్ జయపాలన్, అసిస్టెంట్ డైరెక్టర్ ఇంచార్జ్ సుధాన్సు శేఖర్ దాస్ సమక్షంలో ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి వివిధ సాంకేతిక నిపుణులతో శిక్షణను అందించారు. శిక్షణలో పాల్గొన్న విశాఖపట్నం, భీమవరం, కాకినాడ ప్రాంతాలకు చెందిన సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతిదారులకు, సాంకేతిక నిపుణులకు శిక్షణ సర్టిఫికెట్లను అందచేశారు.

అగ్నిమాపక శకటాల మరమ్మతులకు దివిస్ సహాయం

భీమునిపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

చిట్టివలస అగ్నిమాపక శకటాల మరమ్మత్తుల నిమిత్తం చిప్పాడ దివిస్ లేబరేటరీ జిఎం వై.ఎస్. కోటేశ్వరరావు చేతుల మీదుగా గురువారం రూ.65 వేల చెక్కును అగ్ని మాపక శాఖ అధికారి జి.శ్రీనివాస్ రాజుకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా దివిస్ జిఎం వై.ఎస్.కోటేశ్వర రావు మాట్లాడుతూ వచ్చేది వేసవికాలం కాబట్టి ఏదో ఒకచోట అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున దానికి తగ్గట్టు ముందస్తు ప్రణాళిక లో మనం ఉండాలని దానికి తగిన సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని అందులో భాగంగా అగ్నిమాపక శకటానికి అయినా మరమ్మత్తులు దివిస్ సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం చిట్టివలస అగ్నిమాపక శాఖ అధికారి జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ దివిస్ సంస్థ ద్వారా ఎటువంటి సహాయ సహకారాలు కోరిన వెంటనే తక్షణమే స్పందించి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తున్నందుకు దివిస్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దివిస్ సేఫ్టీ అధికారి ఎం.చంద్రశేఖర్ సిఎస్ ఆర్ ప్రతినిధి ఏ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రీమహాలక్ష్మికి స్వర్ణ పుష్పార్చన

జగదాంబ, మార్చి 20, ప్రభాతవార్త

అంబికాబాగ్ దేవస్థానం కళ్యాణ మండపంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ , వాసవి క్లబ్ వనిత కేసిజిఎఫ్ వైజాగ్ ఫెమినా మహిళా సభ్యుల ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ చైర్పర్సన్ బివి సావిత్రి సారధ్యంలో శ్రీ మహాలక్ష్మీదేవి అమ్మవారి జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించారు . వివిధ ప్రాంతాల నుండి 500 మందికి పైగా మహిళలు పాల్గొని శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారి యొక్క మహా మంత్రాన్ని స్మరిస్తూ భక్తిశ్రద్ధలతో స్వర్ణపుష్పార్చన చేశారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మంగళధ్వని వేదమంత్రముల తో అర్చకులు విఘ్నేశ్వర పూజను ఆచరించి తదుపరి శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి అష్టోత్తరము, సహస్రనామాలతో కుంకుమార్చన జరిపారు . అనంతరం ధూప దీప నైవేద్యము దివ్య మంగళ హారతి శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారికి సమర్పించి విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆధ్యాత్మిక భావంతో వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాసవి గవర్నర్ టి అమర్నాథ్ ప్రాజెక్ట్ చైర్ పర్సన్ బివి సావిత్రి సంస్థ ప్రతినిధులు బివి పద్మావతి, వంకాయల సాయినిర్మల , సిహెచ్ చందన, కే శారద, సి నిరూపమ, ఎం సీతా శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శాంతితోనే దేశాభివృద్ధి సాధ్యం

జగదాంబ, మార్చి 20, ప్రభాతవార్త

మత సామరస్యానికి కృషి చేస్తున్న జాతీయ సంస్థ యునైటెడ్ రిలీజియన్స్ ఇనిషియేటివ్ సంస్థ ఈ నెల 19, 20 తేదీలలో కేంద్ర పాలిత రాష్ట్రం పుదుచెర్రిలో శాంతి అభివృద్ధి అంశంపై జాతీయ సదస్సు జరిగింది. పలు రాష్ట్రాల నుంచి ప్రతి నిధులు పాల్గొన్నారు. ఈ జాతీయ సదస్సులో విశాఖపట్టణం విద్యా సామాజిక వేత్త నరవ ప్రకాశ రావు పాల్గొన్నారు. సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు శాంతితోనే అభివృద్ధి సాధ్యమని, అందుకు మత సామరస్యం అవసరమని, అందుకు ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని అభిప్రాయ వ్యక్తం చేసారు.సదస్సులో పాల్గొన్న నరవ ప్రకాశ రావు "శాంతి నెలకొల్పడంలో యువత పాత్ర" అంశం పై పత్రం సమర్పించి ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా నరవ ప్రకాశ రావును యుఆర్ఐ ఆసియ కోఆర్డినేటర్ ప్రొఫ్.అబ్రహం కర్రికం, యు ఆర్ ఐ సౌత్ ఇండియా లియసన్ ఆఫీసర్ కే.జి.మత్తయికుట్టి అభినందనలు తెలిపి నరవ ప్రకాశ రావుకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

తర్లువాడలో పిఎం జన్ ధన్ యోజన బ్యాంక్ ఖాతాలు ప్రారంభం

ఆనందపురం, మార్చి 20, ప్రభాతవార్త

ఆనందపురం మండలం తర్లువాడలో బిజేపి మండల శాఖ ఆధ్వర్యంలో పీఎం జన్ ధన్ యోజన బ్యాంక్ ఖాతాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షురాలు పిల్లా విజయ, జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు కెనరా బ్యాంక్ మేనేజర్ దాసరి శరత్ చంద్ర పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బ్యాంక్ ఖాతాలు ద్వారా ఎంతో ఉపయోగముందని ఏటీఎం కార్డు ఉన్న వారికి రూ.2 లక్షల భీమా సదుపాయం ఉందన్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష యోజన,బీమా చేసుకోవడం వల్ల ఎంతోమంది నిరుపేద కుటుంబాలు లబ్ది పొందుతాయని చెప్పారు. ఇవి గ్రామీణ ప్రాంతాల వారికి ఎంత గానో ఉపయోగ పడతాయని చెప్పారు. ప్రతి సంవత్సరం బ్యాంక్ ఖాతాను కొనసాగించడం వలన భీమా సదుపాయం ఉంటుందని, ప్రజలు కెనరా బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాట్రాజు అప్పారావు, మజ్జి రమేష్ నాయుడు, పిల్లా సూర్య నారాయణ డి.పి.జే.ఎస్.వెంకట రత్నం, డి.సుధాకర్ వర్మ,పోతిన జీవన్ సంతోష్, నిమ్మకాయల అప్పలరాజు పాల్గొన్నారు.

విశాఖ జిల్లా నోడల్ అధికారిగా భాగ్యలక్ష్మి నియామకం

గాజువాక,మార్చి 20,ప్రభాతవార్త

విశాఖ జిల్లా నోడల్ అధికారిగా ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మిని నియమిస్తూ ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. భాగ్యలక్ష్మి ఇంతకు ముందు ఎయిడ్స్ ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ గా, రెడ్ రిబ్బన్ క్లబ్స్ జిల్లా కో-ఆర్డినేటర్ గా, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారిగా జిల్లా స్థాయిలో పలు పదవులను నిర్వహించడం తెలిసిందే. ప్రస్తుతం జిల్లా నోడల్ అధికారిగా ఆమె పలు సేవా కార్యక్రమాలలో యువతను, ఉన్నత విద్యాసంస్థలను భాగస్వామ్యం చేయనున్నారు. ఈ సందర్భంగా ఈమెను ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరినాథ్, ఇతర జిల్లాల నోడల్ అధికారులు, సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు, పత్రికా ప్రతినిధులు అభినందించారు.

యువత ఆన్ లైన్ బెట్టింగ్ జోలికెళ్లి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

గాజువాక,మార్చి 20,ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెం బిజేపి పార్టీ కార్యాలయంలో గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో గురువారం ఆన్ లైన్ బెట్టింగ్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ నేటి నిరుద్యో యువత, విద్యార్థులు ఈజీ మనీకి అలవాటు పడిన వారు ఆన్ లైన్ బెట్టింగ్ లకు పాల్పడుతున్నారని అన్నారు. కొంత మంది సెలబ్రిటీలు కూడా ప్రచారం చేయడంతో సులభంగా డబ్బులు సంపాదించాలని చూసి అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. అటువంటి సెలబ్రిటీలపై పోలీసులు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "ఆన్ లైన్ బెట్టింగ్ జోలికి వెల్లవద్దు - మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు "అని నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు, కృష్ణారెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

2025 గెట్‌లో సింహాచలం విద్యార్థి ప్రతిభ

సింహాచలం, మార్చి 20, ప్రభాతవార్త

2025 గెట్ సింహాచలం విద్యార్థి చింతా దినేష్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో ఆల్ ఇండియా 23 ర్యాంకు సాధించాడు. దినేష్ ఫైనల్ ఇయర్ బీటెక్ చదువుచున్నాడు, తండ్రి హరి శివ ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్ పిహెచ్సి తుంపాలలో పనిచేయగా సుజాత గృహణి, మేనమామ అజయ్, తాత సత్యనారాయణ మాస్టారు ప్రోత్సహంతో ఈ ర్యాంకు సాధించినట్లు దినేష్ తెలియపరిచాడు.

పని వత్తిడి తగ్గించాలని ఎంపీడీవోకు పంచాయతీ కార్యదర్శుల వినతి

ఆనందపురం, మార్చి 20, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించడంతో పాటు పని వత్తిడి తగ్గించాలని కోరుతూ ఆనందపురం మండలంలోని వివిధ పంచాయితీల కార్యదర్శులు గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.జానకికి వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం వివిధ రకాల సర్వేల బాధ్యతలను అప్పగించడం వలన పనిభారం పెరిగి మానసిక వత్తిడికి గురవుతున్నామని పేర్కొన్నారు. సెలవు రోజు కూడా విధులు నిర్వహించవలసి రావడంతో కుటుంబ సభ్యులతో గడపలేని పరిస్థితి నెలకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. పని వత్తిడి వలన అనారోగ్యాలకు గురవుతున్నామని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించ డానికి కృషి చేయాలని పంచాయితీ కార్యదర్శులు ఆ వినతి పత్రంలో కోరారు.

ఏప్రిల్ 8న అప్పన్న వార్షిక కళ్యాణం

కళ్యాణ ఏర్పాట్లుపై చర్చించిన ఈవో.కె.సుబ్బారావు

సింహచలం, మార్చి 20, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో ఏప్రిల్ 8న వార్షిక కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. ప్రతి ఏటా సంప్రదాయ బద్ధంగా నిర్వహించే ఈ ఉత్సవాన్ని ఈ ఏడాది అత్యంత వైభవంగా జరిపించనున్నారు. ఇందులో భాగంగా ఉగాది పర్వదినం రోజున ఆలయంలో పెళ్లిరాట వేయనున్నారు. అదే రోజు నుంచి స్వామి పెళ్లి పనులు ప్రారంభించనున్నారు. అని ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాస చార్యులు తెలియజేశారు. ఏప్రిల్ నెల 8న రాత్రి 8గంటలకు రథోత్సవం, 10.30గంటలకు కళ్యాణోత్స వం జరిపించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఆలయ ఈవో కె. సుబ్బారావు ఆయా ఉత్సవాలకు సంబంధించి వైదిక వర్గాలతో కలసి చర్చించి చేయవలసిన ఏర్పాట్లు పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు బండారు రాంబాబు ఇతర అధికారులతో చర్చించారు. ప్రధానంగా భక్తుల రాకపోకలు, స్వామిని సులభతరంగా భక్తులు దర్శించుకోవడానికి అవసరమైన ఏర్పాట్లపై వైదిక వర్గాల నుంచి సలహాలు స్వీకరించారు. గత ఉత్సవాల నిర్వహణ, అమలు ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమన్వయ సమావేశానికి ఏసీపి , గోపాలపట్నం సిఐ అప్పారావు, ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు, ఎస్సై అప్పలనాయుడు మెడికల్ డిపార్ట్మెంట్, డాక్టర్. రామిరెడ్డి ఏపీ ఈపీడీసీఎల్ ఏఇ రామనాయుడు ఏపీఎస్ఆర్టీసీ, ఫైర్ డిపార్ట్మెంట్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు ఆలయఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె సుబ్బారావు తో సమావేశమై స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో డి ఈ ఓ ఎస్ రాధా, దేవస్థానం సహాయ కార్య నిర్వహణ అధికారి ఎన్ ఆనంద్ కుమార్ రాజేంద్రకుమార్ పిల్లా శ్రీనివాస్ డి ఈ హరి, పర్యవేక్షణ అధికారులు జి వి ఎస్ కే ప్రసాద్ ,పాలూరి నర్సింగరావు ,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి వివిధ డిపార్ట్మెంట్ అధికారులను దేవస్థానం సిబ్బందిని స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా దిగ్విజయం చేయాలని కోరారు.

పూరిల్లు దగ్ధం!

నక్కపల్లి, మార్చి20, ప్రభాతవార్త

గ్యాస్ లీకై మంటలు వ్యాపించడంతో ఒక పూరిల్లు దగ్ధమైంది. గురువారం సాయంత్రం ప్రసాదుల జగదీష్ భార్య టీ పెట్టేందుకు గ్యాస్ వెలిగించడంతో ఒక్కసారిగా లీకై మంటలు వ్యాపించడంతో బయటికి పరుగులు తీసింది.! ఆ మంటలు వ్యాపించడంతో బయటికి పరుగులు తీసిన విషయాన్ని గమనించిన గ్రామస్తులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌కి మాజీ ఎంపిటిసి కొనగల రామకృష్ణ సమాచారం అందజేయగా తహశీల్దార్‌కు జరిగిన సంఘటనకు న్యాయం చేయాలని కోరారు.

ఎలక్షన్ కోడ్‌లో తెలుగు తముళ్లు

రామకృష్ణాపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి తొలగించని ముసుగు -తెలుగు తమ్ముళ్లు తీరిపై మండిపడుతున్న గ్రామ ప్రజలు

ఆరిలోవ, మార్చి 20, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ పూర్తయి నెలరోజులు గడు స్తున్న రామకృష్ణాపురంలోని ఉన్న ఎన్టీఆర్ విగ్రహా ని కి మాత్రం ముసుగు తీయకపోవడంపై స్థానిక నాయకులపై ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ సమయములో విగ్రహం కనబడకుండా మాస్కులు వేసి ముసుగు కప్పిన సంగతి విధితమే. అయితే ఎలక్షన్ కోడ్ తొలగించి నెలరోజులు గడుస్తున్న ప్రస్తుతం ఆ విగ్రహానికి వేసిన మూసుకు వేసినట్లే ఉంది. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహంపై ఇంత చిన్న చూపా అని అక్కడ ప్రజలు వాపోతున్నారు. విగ్రహం పక్కనే ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాత్రం ఆ పార్టీ నాయకులు కోడ్ అనంతరం విగ్రహానికి చుట్టుకుని ఉన్న క్లాత్ ను తొలగిం చారు. కానీ తెలుగు తమ్ముళ్లు మాత్రం పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కూడా ఆ వార్డులో నాయకులు కరువైనట్లు కనీసం అటు పక్క చూడకపోవడం వింతనే చెప్పవచ్చు. రామకృష్ణాపురంలో తెలుగుదేశం బలం లేనట్టేనా అనిపించేలా నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు విగ్రహాన్ని అలాగే ఉంచడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా తెలుగు తమ్ముళ్లు కళ్ళు తెరిచి విగ్రహానికి చుట్టి ఉన్న క్లాత్‌ను తొలగించి పార్టీ ఆ గ్రామంలో పార్టీ బలోపేతం చేస్తారని తెలుగుదేశం పార్టీ శ్రేణులు కోరుతున్నారు.

ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు న్యాయం చేయాలి

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు కృషిచేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర రెల్లి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు, అనకాపల్లి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు భూపతి అప్పారావు

సబ్బవరం, మార్చి 20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు రాష్ట్ర రెల్లి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు, అనకాపల్లి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు భూపతి అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో ముందుండి రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ నిర్వహించి, శాసనసభ ఉప సంఘం ద్వారా అధ్యయనం చేసి, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదించడం శుభపరిణామం అన్నారు. అయితే గతంలో చంద్రబాబు నాయుడు 1999-2000 సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అప్పటి వర్గీకరణల్ ఎస్సీలను ఏ,బి, సి, డి లుగా నాలుగు గ్రూపులుగా విభజించి సమన్యాయం చేశారన్నారు అయితే ప్రస్తుత వర్గీకరణలో ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజించి ఎస్సీ-ఏ గా రెల్లి ఉప కులాల గ్రూపును, ఎస్సీ-బీగా మాదిగ ఉప కులాల గ్రూపును, ఎస్సి-సి గా మాల ఉప కులాల గ్రూపును విభజించి, రెల్లి గ్రూపు ఉప కులాలకు అన్యాయం చేశారని, దీనిని శాసనసభ ఉప సంఘం పునః పరిశీలించి గతంలో మాదిరి గా ఎస్సీలను నాలుగు గ్రూపులుగా విభజించి ఎస్సీ -ఏ కు ఒక శాతము, మాదిగ ఎస్ సి- బికి 6%, మాల ఎస్సీ-సికి ఏడు శాతం, అది ఆంధ్ర ఎస్సీ -డి నకు ఒక శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన కోరారు. ప్రస్తుత ఎస్సీ వర్గీకరణ లో మూడు గ్రూపులు చేయడం తో రెల్లి ఉప కులాలకు నష్టం వాటిల్లిందని, గతంలో ఉన్న ఎస్ డి గ్రూప్ నకు చెందిన ఆదిఆంధ్రను రెల్లి గ్రూపులో విలీనం చేయడం అలాగే బేడ, బుడగ, జంగం కులాలను రెల్లి గ్రూపులో కలపడానికి ప్రతిపాదన చేయడం తగదన్నారు. అందువల్ల గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు మరోసారి ఈ వర్గీకరణ బిల్లుపై పునః పరిశీలించి గతంలో మాదిరిగా ఎస్సీలను ఏ,బి,సి,డి లు గా విభజించి, గతంలో వలే రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రెల్లి ఉపకులాలకు రెల్లి కార్పొరేషన్ ను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రెల్లి ఉపకులాలకు జనాభా ప్రాతిపదికన సమన్యాయం జరగలేదని వాపోయారు. రెల్లి ఉపకులాల జనాభా ను ఆన్లైన్లో జనాభా జాబితాలో చేర్చాలని, రాజకీయ పదవుల్లో ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వి.మాడుగుల, మార్చి 20, ప్రభాతవార్త

వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో మంజూ రైన యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు. గురువారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాడు గుల మండలానికి వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్స రానికి యంత్రాలు మంజూరైనట్లు రైతులకు తెలిపారు. మంజూరు కాబడిన రాయితీపై యంత్రాలు వరుసుగా బ్యాటరీ స్ప్రేయర్లు 25, పవర్ స్ప్రేయర్లు 13, బ్రష్ కట్టర్ 1,పవర్ టిల్లర్లు 2 పవర్ వీడర్1, రొటోవేటర్ 1, ట్రాక్టర్ అనుబంద పరికరాలు 30 రై తులు వీటిని ఉంచుకోవాలని కోరారు. కావున అవసరమైన రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి ఆన్లైన్లో దరఖాస్తు చేసి కోవలసినదిగా మండల వ్యవసాయ అధికారి ఎం వాసుదేవరావు రైతులకు ప్రకటన ద్వారా తెలియజేశారు.

పోషణీ బీ-పధై బీ.. అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ..

ఎలమంచిలి, మార్చి 20, ప్రభాతవార్త

మండలంలోని పులపర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో పోషణ భి- పధై బిలో భాగంగా 40 మంది అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణా తరగతులను ప్రారంభించిన సిడిపిఓ ఇంద్రాదేవి. ఈ శిక్షణా తరగతుల్లో నవచేతనం-జననం నుండి మూడు సంవత్సరాల వరకు పిల్లల కోసం ఎర్లీ చైల్డ్ ఫుడ్ లేషన్ కోసం జాతీయ ఫ్రేమ్ వర్క్ అధర్యిల మూడు నుండి ఆరు సంవత్సరాల వరకు పిల్లల కోసం ఎర్లీ చైల్డ్హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కోసం జాతీయ పార్టీ అంశాలు 2024 లో ఉన్నాయి ప్రతి ఏ డబ్ల్యూసి లో ఈసీసీఈ కోసం ఆట ఆధారిత కార్యకలాపాలు ఈసీసీఈ కోసం వారపు ఆట ఆధారిత క్యాలెండర్ పై ప్రధాన ప్రాధాన్యత వాసన కాంపోనెంట్‌లో పిల్లల పోషకాహారం లోపం నిర్వహణ కోసం ప్రోటోకాల్ ఎస్ఏఎం, ఎంఏఎం, పిల్లలలో సూక్ష్మ పోషక లోపాలు, సిఫార్సులో చేర్చడం ప్రత్యేక చర్యలు నిర్దేశించ బడ్డాయి. ఆధార్ శిల నుండి వారపు కార్యకలాపాలు షెడ్యూలు, గృహ సందర్శన మార్గదర్శకత్వం, పిల్లల అభివృద్ధిని ట్రాక్ చేయడానికి అంచనా సాధనాలు మొదలైన నిబంధనలు పోషణ ట్రాకర్లో చేర్చబడ్డాయి. పిల్లలతో సరళమైన ఆట ఆధారిత అభ్యాసాల కార్యక్రమాలను ఎలా నిర్వహించాలో వీడియోల రూపంలో రోజువారి ఉద్యోగంలో వీటిలో ఉన్నాయి. అనే అంశాలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుం దని అన్నారు. ఈ శిక్షణను అనుభవిధ్యులైన మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వబడునని తెలియజేశారు.

తులసీ నగర్ ప్రాంత వాసులకు తీరునున్న విద్యుత్‌లో ఓల్టేజీ సమస్య..

ఎలమంచిలి, మార్చి 20, ప్రభాతవార్త

పట్టణంలోని తులసి నగర్ ప్రాంతవాసులకు విద్యుత్‌లో ఓల్టేజీ సమస్యతో ఇబ్బందులకు గురవు తున్నారు. ఇది గమనించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి విద్యుత్ శాఖ అధికారు లతో చర్చించి ఆ ప్రాంతంలో ట్రాన్స్‌ఫారమును ఏర్పా టు చేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మ్‌ను స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి విద్యుత్ శాఖ ఏఈ కనకరాజు గురువారం ప్రారంభించారు. దీంతో ఈ ప్రాంతంలో లో వోల్టేజీ అధిగమించడంతో ఆ ప్రాంతవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సుమారు 20 లక్షల పీఎం శ్రీ నిధులతో రోలుగుంట హై స్కూల్ డెవలప్మెంట్

రోలుగుంట, మార్చి 20, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యా ర్థులకు అవసరమైనటువంటి కోకో, కబ్బాడి, లాంగ్ జంప్, సెటిల్, బ్యాట్మెంటన్, వాలీబాల్, మొదలగు కోర్టులతో పాటు వికలాంగుల ర్యాంప్‌కి సుమారు 5లక్షల పిఎం శ్రీ నిధి గ్రాంట్, అలాగే మరిముఖ్యంగా మ్యాథమెటిక్స్ కు స్టూడెంట్స్ గాను సుమారు 15 లక్షల పీఎం శ్రీ నిధి గ్రాంట్‌తో అదనపు కెమిస్ట్రీ ల్యాబ్ నిర్మాణానికి సుమారు 20 లక్షల గ్రాంట్ శాంక్షన్ అయిందని అలాగే పనులు కూడ చేరవేరకంగా జరుగుతున్నాయని విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉత్తేజాన్ని ఉల్లా సాన్ని కల్పించే ఆటల పోటీల సమయంలో వారికి ఎంతో ప్రోత్సాహం ఇవ్వడానికి ఈ ప్లేగ్రౌండ్ నా ఆయాంలో జరగడం నాకు ఎంతో ఆనందకరంగా ఉందని, ఎంతోమంది తెలివైన మ్యాథమెటిక్స్ విద్యార్థులు తన తెలివితేటలు పెంచుకోవడానికి కెమిస్ట్రీ ల్యాబ్ రావడం మరి ఆనందదాయక మని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన అధ్యాపకులు ప్రసాద్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇకనుంచి రోలు గుంట హై స్కూల్ నుంచి కూడా టోర్నమెంట్‌కి పంపించే ప్రయత్నాలు జరుగుతాయని వెల్లడించారు.

తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ గుర్తింపు కార్డులు పంపిణీ

చోడవరం, మార్చి 20, ప్రభాతవార్త

చోడవరం మండలం తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు చోడవరం టౌన్ పరిధిలో టౌన్ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు పంపిణీ చేయగా మండ లంలో మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, మాజీ జెడ్పిటిసి మత్స్య రాజు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ఆధ్వర్యంలో టిడిపి గుర్తింపు కార్డులు చోడవరం మండలంలో 31 గ్రామపంచాయతీలకు పంపిణీ చేశారు ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు ఇచ్చి వ్యాప్ లో అప్లోడ్ చేయా లని తెలిపారు అలా చేసినట్లయితే పార్టీలో ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని తద్వారా క్రియాశీలకం ద్వారా గుర్తింపు పొందిన వారికి పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు

పాత మల్లంపేట పంచాయతీలో శరవేగంగా సిసి రోడ్లు నిర్మాణ పనులు

గొలుగొండ, మార్చి 20, ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు చొరవతో పంచాయతీకి మంజూరు చేసిన అభివృద్ధి నిధులతో శరవేగంగా సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని పాత మల్లంపేట సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి ఆనంద్ తెలిపారు. పంచాయితీలో ఉన్న గ్రామాల్లో సిసి రోడ్ నిర్మాణ పళ్ళు జరుగుతున్నాయని ఇప్పటికే 38 లక్షల నిధులతో ఉక్కంపేట భీమిని పట్నం చిన్న హుక్కుంపేట అంటి మాని జోర్లు లో సిసి రోడ్లు నిర్మాణం చేశామన్నారు. మరో 30 లక్షలుతో బుడ్డడపాడు, అచ్చంపేట, కొత్తపాలెం, నిమ్మగడ్డ, ఎన్ గదపాలెం, ఎం.గదభపాలెం, గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పంచాయతీ కి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఎస్టీ గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించారని తెలిపారు దీంతో గ్రామాల్లో పూర్తిస్థాయిలో సిసి రోడ్లు నిర్మాణాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గెడ్డం నానాజీ, వార్డ్ నెంబర్లు బీడీజినా పోతురాజు, అడ్డూరు బంగారమ్మ,మజ్జి సోములు, రుత్తల సత్యనారాయణ మాకిరెడ్డి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏఎల్ పురంలో బాలికల వసతి గృహం నిర్మాణానికి స్థలం పరిశీలన

గొలుగొండ, మార్చి 20, ప్రభాతవార్త

ఏ ఎల్ పురంలో బాలికల వసతిగృహం నిర్మాణానికి గురువారం స్థలం పరిశీలిం చారు. తాహశీల్దార్ పి.శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షుడు అడిగేర్ల అప్పల నాయుడు ఆధ్వర్యంలో స్థానిక గ్రామ కమిటీ నాయకులు సమక్షంలో స్థలాన్ని పరిశీలించారు. వసతి గృహం నిర్మాణానికి రెండు కోట్ల పన్నెండు లక్షలు రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. మండలంలో మొట్టమొదటిసారిగా బాలికల వసతి గృహం నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుందని ఎందుకు నిధులు కూడా మంజూరయ్యాయని అన్నారు. జేఈఈ సత్యనారాయణ, ఎంపీటీసీ భక్తుల రామకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొడ్డు జమీలు, లగుడు రమేష్, అప్పల నాయుడు, సన్నిబాబు, స్వామి నాయుడు స్థానిక వీఆర్వో రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన.!

నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

మండలంలోని సిహెచ్ఎల్ పురంలో జరుగు తున్న ఉపాధి హామీ పనులను ఎండిఓ దెందు కూరు సీతారామరాజు గురువారం ఉదయం పరిశీలించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కూలీలకు సూచించారు. అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలని పనులు కల్పించే విషయంలో నిర్లక్ష్యం వద్దని అన్నారు.

లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి : ఎండిఓ దెందుకూరి

నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి అనుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ప్రతి ఒక్కరికి 300 రూపాయలు వచ్చేటట్లు 100 రోజులు పని కల్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఉగాది నాటికి షెడ్లు నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ఏపీవో భాగ్యలక్ష్మి వీఆర్పీలు తదితరులు ఉన్నారు.

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కలిసిన ప్రగడ..

ఎలమంచిలి,మార్చి 20, ప్రభాతవార్త

రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని విజయవాడలోనీ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రహదారులు కుల నిర్మాణం కొరకు, కొత్త రహదారుల నిర్మాణం కొరకు చర్చించారు. మంత్రి జనార్దన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

నేటి నుంచి రెండు రోజులు పాటు గ్రామసభలు

నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల్లో ఆర్థిక గణాంక సర్వే లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించ నున్నామని, ఈ గ్రామ సభలను జయ ప్రదం చేయాలని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు కోరారు. 21వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఈ గ్రామ సభలో అన్ని సచివాలయాలు పరిధిలో నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరూ సహకరించాలని కోరారు.

సబ్ ట్రెజరీ కార్యాలయానికి స్థల పరిశీలన.!

నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

మండలంలోని కొద్దిరోజుల్లో నిర్మించ బోయే సబ్ ట్రెజరీ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన స్థల పరి శీలన టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పరిశీలన చేశారు. గతంలో రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న పాత భవనాన్ని తొలగించి ఆ స్థలంలోనే ట్రెజరీ నిర్మించేందుకు అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని నిర్మించేందుకు ముందుకు రావడంతో రూ. 75 లక్షల నిధులు మంజూరు చేశారని చెప్పారు. నక్కపల్లి మండల కార్యాలయం కేంద్రంగా ఏఏ భవనాలు అవసరమో ఆ భవనాలన్నీ నిర్మించేందుకు రాష్ట్ర హోంమంత్రి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. స్థలం పరిశీలించిన సందర్భంగా ఎస్టిఓ అనిత, డిఈ ప్రసాద్, ఏఈ స్వరూపలతో మాట్లాడారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 24 మందికి జరిమానా 2,40,000..

ఒకరికి నాలుగు రోజుల రిమాండ్.. ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ

ఎలమంచిలి, మార్చి 20, ప్రభాతవార్త

పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 25 మందిని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా వారిలో 24మందికి ఒక్కొక్కరికి పదివేలు చొప్పున 2,40,000 జరిమానా విధించా రని, 1రికి నాలుగు రోజులపాటు రిమాండ్ విధించారని ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేశారు.

ప్రతి ఒక్కరు దంతాలపై దృష్టి పెట్టాలి..

అగనంపూడి, మార్చి 20, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు దంతాలపై దృష్టి పెట్టాలని దంత వైద్యులు జాన్సన్ జయ శేఖర్ అన్నారు. గురువారం అగనంపూడి ప్రభుత్వ హాస్పటల్లో వరల్డ్ ఓరల్ హెల్త్ డే సందర్భంగా మాట్లా డుతూ ప్రతి ఒక్కరు రోజు ఉదయం సాయం త్రం బ్రష్ చేయాలని, అవయవాలు కూడా శుభ్రంగా ఉంటే అన్నారు, పలు రోగులకు వీటిపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ డాక్టర్ భారతి, హాస్పటల్ సిబ్బంది, ప్రజల పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

జిల్లా రెవెన్యూ అధికారి వై.సూర్యనారాయణరావు

అనకాపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

ఓటరు జాబితాలో సమస్యలు, అభ్యంతరాలు ఉంటే బూత్ లెవెల్ అధికారికి గాని, అసిస్టెం ట్ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారికి గాని లేదా ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారికి తెలియ జేయ్యాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా రెవిన్యూ అధికారి వై.సూర్యనారాయణ రావు సూచించారు. గురువారం జిల్లా రెవి న్యూ అధికారి ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల నేతలతో అయన ఓటరు జాబితాల సవరణలో భాగంగా సమావేశాన్ని నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం వారి ఆదేశాలు ప్రకారం ఓటర్లు జాబితా తయారీ చేయుట కోసం అన్ని రాజకీయ పార్టీల తో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగిందని అయన తెలిపారు. ఓటురు జాబితాలో అసెంబ్లీ స్థాయిలో పరిస్కరం కాని సమస్యలు మరియు అభ్యంతరాలు ఉన్న, ఓటురు జాబితాలో ఎవరైనా అన్నార్హులు ఉన్న బి ఎల్ ఓ లకు గాని, ఎఈఆర్ఓలకు లేదా ఈఆర్ఓల దృష్టికి తీసుకురావలని రాజకీయ పార్టీల నాయులను కోరారు, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు నిరంతర ప్రక్రియ కానుక రాజకీయ పార్టీల ప్రతినిధులు జాబితాను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. ఓటరు జాబితాలోని సమస్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని. ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేసేందుకు, పరస్పర అనుకూలమైన సలహాలు, సూచనలు అందించేందుకు రాజకీయ పార్టీలకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని రాజకీయ పార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బూత్ స్థాయి అధికారుల నియామకం, ఓటరు జాబితాలను నాణ్యతగా తయారు చేసేందుకు, మెరుగుపరిచేందుకు మరింత మంది బూత్ స్థాయి అధికారులు, ఎలక్ట్రోరల్ అధికారుల నియామకానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అలాగే మంచి ఓటర్లు జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీల వారు సహకరించా లని జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యనారాయణ రావు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.నాయుడు, టిడిపి నాయకులు బొలిశెట్టి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు కె ఎం నాయుడు, వివి సంతోష్ కుమార్, సిపిఎం నాయకులు గంట శ్రీరాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల సుబ్బన్న, మల్లపాటి కోటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు హరినాథ్ బాబు, పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ

నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలం లో ఎంపిక చేయబడిన అంగన్వాడీ కార్య కర్తలకు పోషన్ బి పడాల్ బి అనే కార్యక్ర మంలో భాగంగా మూడు రోజులు పాటు మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు ఉన్నత పాఠశాలలో పిఓ ఎం.శ్రీవిద్య ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. మొదటిరోజు అంగన్వాడీ కార్యకర్తలకు పోషణతోపాటు విద్య నేర్పించే విషయంలో ఎటువంటి మెలకువలు మూడు సంవత్సరాలకే వారికి అర్థమయ్యే రీతిలో ఉండేటట్లు కోర్స్ నిర్వాహకులు తెలియజేశారు. ఇది ఇలా ఉండగా నవచేతన ద్వారా మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ఐదు రకాల పద్ధతుల్లో ఏ విధంగా తీర్చిదిద్దాలి అనే విషయం పైన శిక్షణ ఇచ్చారు. శారీరిక, మేధా, భాష, సామాజిక సాంస్కృతిక వంటి వాటిపైన ఈ శిక్షణ ప్రధానంగా ఏర్పాటు చేశారు. ముందుగా పీవో శ్రీవిద్య ప్రారంభించి పలు విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కవిత, సూపర్వైజర్లు సిహెచ్. సత్యవతి, జి. సౌజన్య, ఎంపీ నిషా తదితరులు ఉన్నారు.

కొండయ్యవలసలో వైభవంగా జరిగిన శ్రీ మరిడిమాంబ మహోత్సవం

అగనంపూడి, మార్చి 20, ప్రభాతవార్త

జీవీఎంసీ 85 వార్డు కొండయ్య వలస గ్రామం ఆరాధ్య దేవత శ్రీ మరిడిమాంబ అమ్మవారి మహోత్సవం సందర్భంగా అమ్మవారిని మరియు ఆలయ మను ఎంతో వైభవంగా అలంకరణ చేసి తెల్లవారుజామునే అమ్మ వారిని ప్రత్యేక అలంకరణ చేసి ధూప దీప నైవేద్యాలు పెట్టి అనంతరం భక్తులకు దర్శన అనంతరం ప్రసాదాలు పంచారు ఆలయ ప్రాంగణంలో పులిహారి బూంది మజ్జిగ మంచినీరు భక్తులు వితరణతో పంపిణీ చేశారు. కేరళ వారి మేళ తాళాలు భక్తులు ఆకట్టుకున్నాయి.భక్తులు సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు కొండయ్యవలస గ్రామం మరియు అగనంపూడి పునరావాస గ్రామాలు, అపార్ట్మెంట్ నివాస కుటుంబాలు విశేషంగా పాల్గొన్నారు సాయంత్రం గ్రామ పొడవునా సాంస్కృత కార్యక్రమంలో శ్రీ మరిడిమాంబ అనుపు మహోత్సవం మేళ తాళాలతో డాన్సులతో అబ్బురపరిచే లైటింగ్‌తో బండ్ల వేషాలతో మందు గుండు సామాగ్రి పురావాస కాలనీ దద్దరిల్లి విధంగా చేశారు గ్రామ కంఠము సీతారామాలయం ప్రాంగణం నుండి శ్రీ మరిడిమాంబ ఆలయం వరకు వీధిలో ఊరేగింపు తో పురవీధుల్లో జరిగింది.

స్పీకర్, డిప్యూటీ స్పీకర్లను కలిసిన చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు

చోడవరం, మార్చి 20, ప్రభాతవార్త

అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు లను చోడవరం ఎమ్మెల్యే కెఎస్ ఎన్ఎస్ రాజు మర్యాద పూర్వకముగా కలిశారు అమరా వతి స్పీకర్ ఛాంబర్‌లో కలసి నియోజకవర్గలో పలు సమస్య లను వివరించారు సమస్యలపై స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సాను కూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, గౌరీశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గూనూరు సురేష్, విజయరామరాజుపేట సర్పంచ్ దొడ్డి కిషోర్, రొంగలి రమణ పాల్గొన్నారు.

నాటుసారా నిర్మూలనే నవోదయం 2.0 లక్ష్యం

జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు,మార్చి20,ప్రభాతవార్త:

నాటు సారా నిర్మూలనే నవోదయం 2.0 లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నుండి నాటు సారా నివారణపై రెవెన్యూ, అటవీశాఖ, పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నాటు సారా తయారీ దారులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని సూచించారు. నాటు సారా నివారణకు గ్రామస్తులు, ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని తెలియజేసారు. గ్రామ మండల స్థాయి, డివిజన్ స్థాయిలో ప్రత్యేకాధికారులను నియమిస్తామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో నాటు సారా నిర్మూలన చర్యలు చేపట్టాలన్నారు. తయారీ దారులు గ్రామస్తులు నివారణకు సహకరించకపోతే నాటు సారా తయారు చేసే గ్రామాలకు ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయని గ్రామస్తులకు వివరించాలన్నారు. సారా తయారీని విడిచి పెట్టిన తయారీ దారులకు ప్రత్యామ్నాయంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. బెల్లం సరఫరా దారులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. సారా తాయారు చేసే గ్రామాలను ఎ. కేటగిరీగాను, తాయారీ, పంపిణీ చేసే గ్రామాలను బి కేటగిరీ గ్రామాలుగాను, సారా వినియోగించే గ్రామాలను సి కేటగిరీగాను విభజించాలన్నారు. అటువంటి గ్రామాలపై దాడులు చేసి నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. నాటు సారా వినియోగంపై కలిగే నష్టాలను చెడు ప్రభావాన్ని వినియోగదారులకు వివరించాలన్నారు. గ్రామాలలో పూర్తి స్థాయిలో సారా తాయారీ, వినియోగం లేదని అధికారులు చర్చించి సారా రహిత గ్రామంగా ప్రకటించాలని చెప్పారు. సారా తయారీపై 14405 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం అందించాలన్నారు. అనంతరం నవోదయం ప్రచార రథాన్ని ప్రారంభించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ గంజాయి మాదిరిగానే నాటు సారా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. సారా తయారీ చేసే కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్. సుజిత్ సింగ్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ పి.నాగ రాహుల్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని. ఎక్సైజ్ ఎన్ ఐలు, పర్చువల్గా రంపచోడవరం వె ఓ కె. సింహచలం, పాడేరు ఐటిడి ఏ ఇన్చార్జి పి ఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, చింతూరు పి. ఓ అపూర్వ భరత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ జిల్లా పంచాయతీ అధికారి బి. లవరాజు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి పి. ఎస్. కుమార్, డివిజనల్ ఫారెస్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన ప్రతి బిడ్డా మనదేశ భవిష్యత్తుకు పునాది

పౌష్టికాహార లోప నివారణే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి.

అంగన్వాడీ కార్యకర్తలకు సిడిపిఓ విజయ గౌరీ దిశా నిర్దేశం.

చింతూరు మార్చి 20 ప్రభాత వార్త.

భారతదేశంలో పుట్టిన ప్రతి బిడ్డ మన దేశ భవిష్యత్తుకు పునాది రాయి అని, పసిబిడ్డల్లో పౌష్టికాహారం లోపం లేకుండా చేయడమే లక్ష్యంగా ప్రతి ప్రతి కార్యకర్త పనిచేయాలని చింతూరు సిడిపిఓ విజయ గౌరీ అంగన్వాడీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పౌష్టికాహారంపై దృష్టి సారించడంతోపాటు ప్రీస్కూల్ విద్య నాణ్యతను మెరుగుపరచడానికి అంగన్వాడీ కార్యకర్తలకు గురువారం చింతూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఫౌషన్ భి పడాయి భి శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బ్యాచ్ కు 45 మంది అంగన్వాడీ కార్యకర్తలకు రాష్ట్ర స్థాయి శిక్షకుల ద్వారా పౌష్టికాహారం ప్రాముఖ్యత, నవచేతన మోడల్, గృహ సందర్శనలు, ఆదర్శిలా ప్రిస్కూల్ విద్య, గ్రోత్ మానిటరింగ్, అభివృద్ధి డోమైన్స్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ సి సి ఈ పై మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్, నేషనల్ ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కరికులమ్ (3-6 సంవత్సరాలు) 2024 మరియు నేషనల్ ఎర్లీ చైల్డ్ హుడ్ స్టిమ్యులేషన్ ఫ్రేమ్ వర్క్ (పుట్టుక నుండి 3 సంవత్సరాలు) 2024 యొక్క సిఫార్సులకు అనుగుణంగా శిక్షణ ప్రణాళిక చేయబడిందని, అంగన్వాడీలలో విద్య నాణ్యతను మెరుగు పరిచే లక్ష్యంతో ఫౌషన్ భి పడాయి భి శిక్షణ జరుగుతుంది అని ఎస్ ఎల్ ఏం టీ లు ఏ ఆటంకాలు లేకుండా 3 రోజుల శిక్షణ పూర్తి చెయ్యాలని అంగన్వాడీ కార్యకర్తలు అందరూ హాజరై శ్రద్ధగా పూర్తి చెయలన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారులు పి. సంఘ మిత్ర, సత్యవతి, బీపీసీ రాజు, యూడీసీ షాలేం రాజు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

టిడిపి కేంద్ర కార్యాలయం లో వినతులు స్వీకరణలో రాష్ట్ర జి.సి.సీ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్:

పాడేరు,మార్చి 20,ప్రభాతవార్త:

రాష్ట్ర రాజధాని విజయవాడలో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో 6రాష్ట్ర ప్రజలు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను,ప్రజలు ఇచ్చిన వినతులను రాష్ట్ర జి.సి.సీ చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ గురువారం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కష్టాలు కోరికలు నెరవేర్చడం టిడిపి కూటమి ప్రభుత్వం భాధ్యత అని ప్రజలు వివిధ సమస్యలపై వినతులు చేసి ఉన్నారనీ ఈ సమస్యలు సంభందిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన ఆన్నారు.కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరుగుతుందని దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం పార్టీ కేంద్ర కార్యాలయంలోనే గ్రీవెన్స్ ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి ఆయా శాఖల దృష్టికి ప్రజలు ఇచ్చిన వినతి పత్రాలను పంపిస్తున్నామన్నారు.ఎప్పుడు ప్రజా సమస్యలపైనే తెలుగుదేశం పార్టీ దృష్టి పెడుతుందని అది ఒక్క విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుకే సాధ్యమన్నారు.ప్రజా సమస్యలు పరిష్కారానికి వేదికగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఉంటుందని ఏ సమస్య ఉన్న నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తో కలిసే అవకాశం ఉంటుందని టిడిపి అనేది ప్రజల పార్టీ అని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమం అందించడమే టి డి పీ లక్ష్యం అని కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

ఏప్రిల్ 1 నుండి పాడేరులో రాష్ట్రస్థాయి మెగా క్రికెట్ టోర్నీ

విజేతలకు మొదటి బహుమతి రూ.1.20లక్షలు షీల్డ్: రెండో బహుమతి రూ. 60వేలు షీల్డ్:

బెస్ట్ టీమ్ కు రూ. 20వేలు షీల్డ్: మ్యాన్ ఆఫ్ ద సిరీస్ రూ. 15వేలు, షీల్డ్

ఎంట్రీలకు ఈనెల 26వరకు గడువు: ఎంట్రీ ఫీజు రూ. 3వేలు

పాడేరు,మార్చి 20, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల అరాధ్యదేవతా,మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవారు రాష్ట్ర గిరిజన జాతర మహోత్సవాలు సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏప్రిల్ 1 వ తేదీ నుండి రాష్ట్ర స్థాయి మెగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు టోర్నీ నిర్వాహకులు కొంటా దుర్గారావు, సిదరి రాంబాబు, బాకురు మహేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నీలో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి రూ.1.20లక్షలు, షీల్డ్, ద్వితీయ బహుమతి రూ. 60వేలు,షీల్డ్, బెస్ట్ టీమ్ కు రూ. 20వేలు షీల్డ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ కు రూ. 15వేలు, షీల్డ్ తో పాటు వ్యక్తిగత పెర్మర్మెన్స్ బహుమతులు ఒక్కో విభాగానికి రూ. 5వేలు, షీల్డ్ , ప్రతి మ్యాచ్ కు మ్యాన్ ఆఫ్ ధ మ్యాచ్ షీల్డ్ అందజేస్తామని వారు చెప్పారు. క్రికెట్ సిమెంట్ పిచ్ పై మేట్ వేసి పీస్ బాల్ తో ఆడిస్తామన్నారు. క్రికెట్ కిట్ టోర్నీ నిర్వాహక కమిటీ వద్ద అందుబాటులో ఉంటుందన్నారు. ఈ టోర్నీలో పాల్గొనే ఆసక్తి గల క్రికెట్ జట్లు రూ. 3వేలు ఎంట్రీ ఫీజు చెల్లించి టోర్నీలో పాల్గొనాలన్నారు. ఎంట్రీలు నమోదుకు ఈనెల 26 వ తేదీ వరకు గడువు ఉందన్నారు. మరిన్ని పూర్తి వివరాలకు 8919854104, 6302694492, 93477 97008 నంబర్లకు సంప్రదించాలని టోర్నీ నిర్వాహకులు కొంటా దుర్గారావు సూచించారు.

నర్సీపట్నంలో ఉచిత ఎంసెట్ కోచింగ్ : కరస్పాండెంట్ ఉమామహేశ్వరి

చింతపల్లి మార్చి 20 ప్రభాతవార్త.

నర్సీపట్నంలోని సాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు చారిటీ ఆధ్వర్యంలో ఉచిత ఎంసెట్ కోచింగ్ను ఇస్తున్నట్లు కరస్పాండెంట్ ఉమామహేశ్వరి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 24 నుండి నర్సీపట్నంలోని రామారావు పేటలో ఉచితంగా ఎంసెట్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని మన్యం గిరిజన విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు 9182396247, 94932956 38 నంబర్లను సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సాన్ ఫౌండర్ సూరెడ్డి అప్పలనాయుడు, ఆర్గనైజర్ ఎస్ కృష్ణ పాల్గొన్నారు.

కొమరాపురంలో వైద్య శిబిరం.. 300 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, మార్చి %ఎ%20, ప్రభాత వార్త

గురువారం కొమరాపురం గ్రామంలో వైస్సార్సీపీ సీనియర్ కార్యకర్త జి. శేషగిరి ఆధ్వర్యంలో విశాఖపట్నం మెడికవర్ (ఆరిలోవ, వెంకోజిపాలెం), ఆసుపత్రి, విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ మెగా వైద్య శిభిరాన్ని వాతంగి సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి ప్రారంభించారు. 300 మంది రోగులు వైద్యసేవలను పొందారు. డా. వై. శ్రవణ్ (కార్డియాలజీ), డా. జి. బాగ్యరాజ్ (జనరల్ ఫిజీషయేన్) లు 220 మందికి వైద్య పరీక్షలను చేశారు. కేన్సర్ స్క్రీనింగ్, ఇ. సి. జి. పరీక్షలు కూడా నిర్వహించారు. పుష్పగిరి కంటి ఆసుపత్రి డా. యం. ఎస్. ఎల్. రాజు 80 మందికి కంటి పరీక్షలను చేసి 30 మందికి కంటి అపురేషన్లు అవసరమని గుర్తించారు. వారిని విజయనగరం ఆసుపత్రికి తరలిస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శేషగిరి, రెండు ఆసుపత్రులు వారికి ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి తరుపున నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఆద్య రమేష్ (కొత్త రమేష్) కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కొంగర మురళీకృష్ణ, కించు వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి,జుర్రా జాన్ బాబు,అమినాబాద్ ఉపసర్పంచ్ చేదులూరి నాగబాబు, చేదులూరి అర్జుబాబు, పోసిన అప్పారావు, ముంగారి నాని, మెడికవర్ మార్కెటింగ్ శివ, అభి, మురారి, నర్సులు నీరజ, ప్రియాంక, దిగాల్ పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కొయ్యూరు కేజీబీవీ ప్రిన్సిపల్ పరిమళ

కొయ్యూరు మార్చి 20 ప్రభాతవార్త

2025 -26 విద్యా సంవత్సరానికి సంబంధించి కొయ్యూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఈ వివిధ తరగతుల్లో ప్రవేశానికై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కేజీబీవీ ప్రిన్సిపాల్ పరిమళ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఎంపీసీ) 40 సీట్లు, అలాగే ఏడవ తరగతిలో 2, 8వ తరగతిలో 1, 9వ తరగతిలో1, అలాగే 10వ తరగతిలో 9, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం (ఎంపీసీ)1 సీట్లు చొప్పున ఖాళీలు ఉన్నట్టు వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు ' ఎపికెజిబివి. ఎపిసిఎఫ్ఎస్ఎస్. ఇన్ ' వెబ్ సైట్ లో ఈనెల 22 నుండి ఏప్రిల్ 11 లోగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు తమను సంప్రదించాలని ప్రిన్సిపల్ పరిమళ కోరారు.

ఆరోగ్యకరమైన తేనె పెట్టెల నిర్వహణ సాధ్యమే. : డాక్టర్. కె.మోహన్ రావు.

చింతపల్లి మార్చి 20 ప్రభాతవార్త.

ఆరోగ్యకరమైన తేనె పెట్టేలా నిర్వహణను గిరి రైతులు సాధ్యం తీసుకోవచ్చునని ఏలూరు జిల్లా, విజయరాయి ప్రధాన శాస్త్రవేత్త మరియు వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ .కె .మోహన్ రావు అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానంలో శాస్త్రీయ తేనెటీగల పెంపకం నాలుగవ రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన 30 ఏళ్ల సుదీర్ఘ తేనెటీగల పెంపక శాస్త్ర విజ్ఞానమును శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు అందించారు. దీని పెట్టెల పెంపకంలో రైతుల ఎదుర్కొంటున్న కీటకాలు మరియు వ్యాధులు సమస్యలు తేనె పెట్టెలో వచ్చే మైనపు పురుగుల నివారణ వంటి వాటికీ పరిష్కారాన్ని వివరించారు. అలాగే కందిరీగల నివారణ వ్యాధులలో యూరోపియన్ పౌల్ బ్రోడ్ వ్యాధి నివారణ సాక్ బ్రోడ్ వైరస్ నివారణ పై అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన తేనె పెట్టెల నిర్వహణ తేనెటీగలను పక్షుల నుంచి కాపాడుకునే విధానం తదితర విషయాలపై ఆయన రైతులతో చర్చించారు. గిరి రైతులు ప్రత్యామ్నాయంగా తేనె పంటను సాగు చేయడం ద్వారా ఆర్థికంగా బలపడవచ్చు అన్నారు. ఇటువంటి తేనె పట్టు పెంపకంపై శిక్షణను పొందిన గిరిజన రైతులు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం కేటీఆర్ డాక్టర్ రాళ్ల అప్పలస్వామి, శాస్త్రవేత్త సందీప్ నాయక్, చింతపల్లి జికే వీధి మండలాల రైతులు పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను మా జాతిలో కలపొద్దు

వారిపై మీకు అంత ప్రేమ ఉంటే మీ జాతిలో కలుపుకోండి.

భారతీయ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజబాబు.

చింతపల్లి మార్చి 20 ప్రభాతవార్త.

వాల్మీకి బోయల్ని మా జాతిలో కలపద్దని మీకు వారిపై ప్రేమ ఉంటే మీ కులాలలో కలుపుకొండని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి భారత్ ఆదివాసి పార్టీ అధ్యక్షుడు ముట్టడం రాజు బాబు సూచించారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అనాధికాలంగా అడవుల్లోనే బ్రతుకుతున్న ఆదివాసీల జీవితాలను ప్రభుత్వాల ప్రశాంతంగా ఉండనివ్వడం లేదన్నారు. 1950 జనవరి 26వ తారీఖున రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటినుండి ఏదో ఒక కులాన్ని తీసుకొచ్చి గిరిజన జాబితాలో కలుపుతూనే ఉన్నారన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు దేశంలో ఉన్న ఆదివాసీలలో 2 ఉప జాతులు ఉండగా ఏదో ఒక కులాన్ని గిరిజన జాబితాలో కలపడం వల్ల ప్రస్తుతం 700 పైచిలుకు ఉపజాతులు ఏర్పడ్డాయి అన్నారు. అప్పటికి గిరిజన రిజర్వేషన్ నాలుగు శాతం ఉండగా వివిధ కులాలను గిరిజన జాబితాలో కలపడం వల్ల ప్రస్తుతం రిజర్వేషన్ ఆరు శాతానికి వచ్చిందన్నారు. ఈ ఆరు శాతం రిజర్వేషన్ కూడా ఎవరైతే వేరే కులాల నుండి కలపబడ్డారు వారే అనుభవిస్తున్నారు తప్ప నిజమైన ఆదివాసీలకు నష్టం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన ఆడపిల్లలను గిరిజన ఇతరులు పెళ్లి చేసుకుని గిరిజనుల పేర్లతో కొంతమంది గిరిజనులతో సంబంధం లేకుండా మరికొంతమంది బోగస్ గిరిజనులు గిరిజన రిజర్వేషన్ను ఉపయోగించుకుంటున్నారని ఆయన అన్నారు. దీనివల్ల నిజమైన ఆదివాసీలకు తీవ్ర నష్టం జరుగుతోందని దీనిపై పాలవకులు ఆలోచించాలి తప్ప ఓటు బ్యాంకు రాజకీయం చేయడం వల్ల అమాయక ఆదివాసీలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో గిరిజన జనాభా సుమారు 28 లక్షల మంది ఉండగా 50 లక్షల మంది పైసలుకు వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలిపితే గిరిజన జాబితాలో వాల్మీకి బోయలు కలిపినట్లు కాదని గిరిజనులన్నీ వాల్మీకి బోయల్లో కలిపినట్లు ఉంటుందని తోడేళ్ల మందలోకి మేకల్ని కలిపితే ఏ విధంగా తోడేలు మేకలని చంపకు తింటాయో ఆ విధంగా ఆదివాసీల పరిస్థితి దయనీయంగా మారుతుంది అన్నారు. గతంలో 2017 డిసెంబర్ 2న తెదేపా ప్రభుత్వం 2023 మార్చ్ 25న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారన్నారు. ఇది ముమ్మాటికి ఓట్లు కోసమేనని ఏ ఆదివేశతర రాజకీయ పార్టీ కూడా వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలపద్దని మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. ఏ ఆదివాసేర రాజకీయ పార్టీకి కూడా ఆదివాసీల పక్షున నిలబడదా ప్రశ్నించారు. ఏ రాజకీయ పార్టీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే ఆయా పార్టీలలో ఉన్న ఆది వాసి ఎమ్మెల్యేలు మాట్లాడలేకపోవడం బాధాకరమన్నారు. ఎదురు తిరిగితే మరోసారి టికెట్ ఇవ్వరనే భయంతో మాట్లాడలేకపోతున్నారన్నారు. రెండవసారి టికెట్ ఇచ్చినా ఉపయోగం లేదన్న విషయం ఓడిపోయిన తర్వాత ఆదివాసి ఎమ్మెల్యేలకు తెలుస్తుంది అన్నారు ప్రస్తుతం వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు తమ తమ పలుకుబడిని వారి కులం కోసం ఉపయోగిస్తున్నారన్నారు. ఆదివాసి ఎమ్మెల్యేలు కూటమి నాయకులు ఆదివాసి జాతి కోసం ఏం చేస్తారని ఆదివాసులు ఆశగా ఎదురుచూస్తున్నారని, భారత్ ఆదివాసి పార్టీ ఆదివాసీల పక్షాన నిలబడి పోరాడుతుందని భారత్ ఆదివాసి పార్టీ ఎంపీ రాజ్ కుమార్ రోడ్డు పార్లమెంట్ లో ఉన్న 47 మంది గిరిజన ఎంపీలతో పాటు మిగతా ఎంపీలతో కేంద్ర ప్రభుత్వ పెద్దలతో రాష్ట్రపతితో కలిసి వాల్మీకి బోయలను గిరిజన జాబితాలో కలపద్దని కొరతారని రాజబాబు తెలిపారు.

నాలుగు ఎకరాల జీడితోట దగ్ధం.. ఆదుకోవాలని గిరిజన మహిళ విన్నపం

రాజవొమ్మంగి, మార్చి 20, ప్రభాత వార్త

చికిలింత పంచాయితీ కరుదేవపాలెం గ్రామానికి చెందిన బచ్చలి లక్ష్మి అనే గిరిజన కొండరెడ్డి తెగకు చెందిన మహిళకు ఇదే పంచాయితీలో గల మద్దిబంధల గ్రామంలో సర్వే నెంబర్ 234/2 లో ఐదు ఎకరాలు. జీడిమామిడి తోట కలదు. ఆకస్మిక అగ్నిప్రమాదంలో నాలుగు ఎకరాల తోట పూర్తిగా కాలిపోయింది. కాపుదశ పంట నష్టం జరిగింది. ఆ తోట ఫలసాయం జీవనధారంగా ఏడాది పొడవునా జీవిస్తున్నట్లు ఆమె కన్నీటి పర్యంతమైంది. జీవనా ధారం కోల్పోయిన తనకు జిల్లా కలెక్టర్, ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ అధికారి సహకారం అందించి ఆదుకోవాలని లక్ష్మి కోరుతుంది.

సాయి నగర్లో శాశ్వత మంచినీటి సరఫరాకు కృషి

జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య.

చింతపల్లి మార్చి 20 ప్రభాతవార్త.

చింతపల్లి సాయి నగర్ లో దశాబ్దాలుగా ఉన్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానిక జడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్పర్సన్ సుభద్రమ్మను విశాఖలోని ఆమె నిమిషంలో కలిసి సాయి నగర్ వీధిలో ఉన్న మంచినీటి సమస్యను వివరించడం జరిగిందన్నారు. దశాబ్దాలుగా సమస్య ఉన్నప్పటికీ అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని సమస్యను పూర్తిగా పరిష్కరించలేకపోయారన్నారు. దీంతో సాయి నగర్ వాసులు ఖాళీ బిందెలతో మండల కార్యాలయానికి ముట్టడి చేసి నిరసన తెలుపుతున్నారన్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరగా స్పందించిన చైర్పర్సన్ 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తారని చెప్పారన్నారు. ఉత్తర్వులు మంజూరు జారీ చేసిన వెంటనే సాయి నగర్ వీధిలో శాశ్వత మంచినీటి సరఫరాకు పరిష్కారం చెబుతామని హామీ ఇచ్చారన్నారు. పది లక్షల రూపాయలు మంజూరు చేసిన జడ్పీ చైర్పర్సన్ కి సాయి నగర్ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంబంధిత అధికారులు ఈ నిధులతో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఆయన కోరారు. అవసరమైతే పార్లమెంటు సభ్యులు డాక్టర్. గుమ్మడి తనుజరాని ని కలిసి మరిన్ని నిధులు మంజూరు కోరుతామని ఆయన అన్నారు.

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేసిన చింతూరు ఐటీడీఏ పీవో

చింతూరు మార్చి 20 ప్రభాతవార్త.

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మొదటి వార్షికోత్సవం మరియు తృతీయ సంవత్సరం విద్యార్థినీ,విద్యార్థులకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చింతూరు గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మరియు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, గౌరవ అతిథిగా చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్.నాగుల్ మీరా విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలనతో ఐ టీ డి ఏ పి ఓ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్.కె రత్న మాణిక్యం మాట్లాడుతూ కళాశాల ప్రారంభమైనప్పటి నుండి కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, కళాశాల అభివృద్ధిని వివరించారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన అదనపు స్థలం కొరకు కృషి చేస్తున్న చింతూరు ఐ.టి.డి.ఏ పి.ఓ., డీ.ఎఫ్.ఓ., ఎఫ్.ఆర్.ఓ., చింతూరు తహసిల్దార్ తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇటీవల ప్రధానమంత్రి ఉచ్చితార్ శిక్ష అభియాన్ నుండి మంజూరైన రూ. 5 కోట్లు సంబంధించిన వివరనాత్మక ప్రాజెక్టు నివేదికను సమర్పించి, పరిపాలన అనుమతుల కొరకు వేచి చూస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు కళాశాల అభివృద్ధికి కృషి చేయుటకు హామీ ఇచ్చారు 2021- 2024 బ్యాచ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, నగదు బహుమతులు అందజేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్.నాగుల్ మీరా మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని క

హిజ్రాపై అనుమానం, రెండవ వివాహం ఉద్దేశ్యం, ఆభరణల కోసమే హత్య

జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా వెల్లడి

కసింకోట, మార్చి 20, ప్రభాతవార్త

హిజ్రాపై అనుమానం, నిందితుడు రెండో వివాహంపై వ్యామోహం, ఆభరణాల కోసమే నిందితుడు హిజ్రా దీపును హత్య చేసినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా వెల్లడించారు. ఈ మేరకు కసింకోట పోలీస్ స్టేషన్లో గురువారం విలేకరుల సమావేశంలో ఎస్పీ తూహిన్ సిన్హా మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం మండలం పొదలాడ గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ ఆలియాస్ బన్నీ, హిజ్రా దీపూతో గత నాలుగు సంవత్సరాల నుండి సహజీవనం చేస్తున్నాడని చెప్పారు. బన్నీ ఇటీవల వేరే హిజ్రాతో అక్రమ సంబంధం పెట్టుకున్న నేపథ్యంలో దీపుకు బన్నీకి మధ్య గొడవలు జరుగుతున్నాయని అన్నారు. ఇంకా దీపు వేరే వారితో అక్రమ సంబంధం కలిగి ఉందని అనుమానం బన్నీకి కలిగిందని చెప్పారు. దీంతో హిజ్రా దీపూని హతమార్చాలని బన్నీ నాలుగైదు రోజుల నుండి పన్నాగం పన్నాడని తెలియజేశారు. ఈనెల 17వ తేదీన మునగపాక మండలం నాగులపల్లిలో అద్దెకు నివాసం ఉంటున్న ఇంట్లో అతి కిరాతకంగా కత్తితో నరికి ముక్కలుగా చేసి హత్యకు పాల్పడ్డాడని చెప్పారు. బన్నీ ఈ హత్య విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకు దీపు శరీరాన్ని భాగాలుగా వేరుచేసి కసింకోట మండలం బయ్యవరం బ్రిడ్జి వద్ద నడుము కింద భాగం రెండు కాళ్లు కుడి చెయ్యి భాగాలను, తాళ్లపాలెం వద్ద సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ పక్కన గల బ్రిడ్జి వద్ద మొండెం భాగాన్ని, అనకాపల్లి బైపాస్ రోడ్డు వై జంక్షన్ డైట్ కళాశాల తల ఎడమ చేయి భాగాలను మూటలు కట్టి పడేసాడని చెప్పారు. విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు 8 పోలీసు బృందాలను రంగంలోకి దింపి సిసి ఫుటేజ్ ఆధారంగా హత్య జరిగిన 24 గంటల్లోపు నిందితుడు దుర్గాప్రసాద్ ఆలియాస్ బన్నీని కసింకోట మండలం విస్సన్నపేట వద్ద అరెస్టు చేసినట్లు చెప్పారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో నిందితుడు బన్నీకి త్వరితగతిన శిక్షపడేలా చర్యలు చేపట్టామని చెప్పారు. మృతి చెందిన హిజ్రా కుటుంబానికి పరిహారం అందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత చర్యలు చేపట్టినట్లు ఎస్పి చెప్పారు. హిజ్రా దీపు హత్య కేసును త్వరితగతిన ఛేదించిన అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి, కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సైలు మనోజ్ కుమార్, లక్ష్మణరావు, సిబ్బందిని ఎస్పి తుహీన్సిన్హా అభినందించారు.

రెల్లిలకు రిజర్వేషన్ శాతంను పెంచాలని 22న నర్సీపట్నంలో ర్యాలీ

నర్సీపట్నం,మార్చి 20,ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న నర్సీపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు తెలిపారు. గురువారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి రెల్లివీధిలో రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాపారావు మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు సిబిఎం కాంపౌండ్ వద్ద ర్యాలీ ప్రారంభమైన ఏరియా ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, కృష్ణాబజారు, అబీద్ సెంటర్, పాల్ ఘాట్ సెంటర్, ఆర్డీవో కార్యాలయం మీదుగా ఆర్టీసి కాంప్లెక్స్, శ్రీకన్య జంక్షన్ వరకు ఈ ర్యాలీ కొనసాగుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు తీరని అన్యాయం చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా అయిన అభివృద్ధికి నోచుకోని అన్ని రంగాలలో అణగారిన రెల్లి కులానికి 5శాతం రిజర్వేషన్ వాటా పెంచి సామాజిక సమన్యాయం చేస్తారని ఆశించామని, కానీ నిరాశే మిగిలిందన్నారు. వర్గీకరణ కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా నివేదిక ఆధారంగా క్యాబినేట్లో ఐదుగురు మంత్రుల కమిటీ రెల్లిలకు 1 శాతం రిజర్వేషన్ కేటాయించి అణగారిన రెల్లి సామాజిక వర్గానికి అన్యాయం చేశారన్నారు. వర్గీకరణ కమిషన్ మంత్రుల కమిటీ మరోసారి క్షేత్రస్థాయిలో పునరాలోచన చేసి రెల్లిలకు న్యాయం జరిగేలా అసెంబ్లీలో మరోసారి తీర్మానం చేయాలన్నారు. ఈ మంత్రుల కమిటీలో మాల మాదిగ మంత్రులు వలనే మాలలకు 6.5 శాతం, మాదిగలకు 7.5 శాతం కేటాయించగా అభివృద్ధికి నోచుకోని రెల్లిలకు 1 శాతం కల్పించడం సరైంది కాదన్నారు. కావున రేపు జరిగే ర్యాలీలో నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి రెల్లి కులస్థులతో పాటు విద్యార్థి సంఘాలు, నిరుద్యోగ యువత, మహిళా సంఘాలు, రిటైర్డు ఉద్యోగులు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. ఇప్పటికైనా రిజర్వేషన్ శాతాన్ని పెంచకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రెల్లి సంఘ నాయకులు యర్రంశెట్టి అప్పన్నబాబు, జిల్లా నాయకులు ఇల్లపు లోవరాజు, డివిజన్ నాయకులు చిన్నబ్బాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గోవాడ ఫ్యాక్టరీ వద్ద 21న మహాధర్నాకు తరలిరండి

చోడవరం, మార్చి 20, ప్రభాతవార్త

గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికుల బకాయిల చెల్లించాలని, ప్రభుత్వం ఫ్యాక్టరీ ఆధునికరణ కై నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తు 21న గోవాడ ఫ్యాక్టరీ వద్ద ఉదయం 10 గంటలకు జరుగు మహాధర్నా ను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, సీఐటీయూ జిల్లా కోశాధికారి వి వి శ్రీనివాసరావు లు రైతులు, ప్రజలకు పిలుపునిచ్చారు. మహా ధర్నా ఆటో ప్రచార కార్యక్రమం ఈరోజు చోడవరంలో ప్రారంభించి మండల వ్యాప్తంగా గోవాడ, అంబేరుపురం, భోగాపురం, చోడవరం,అంకుపాలెం, శ్రీరామ్ పట్నం, పిఎస్. పేట, జుంతాడ తదితర గ్రామాల్లో పర్యటించి రైతులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఫ్యాక్టరీ ఏరోజు ఆగితుందో, ఎప్పుడు తిరుగుతుందో తెలియని పరిస్థితి నుండి ఈ అవాంతరాలు, ఆటంకాలు లేకుండా నడపాలని, రోజుల తరబడి రైతులు చెరకుని ఎండలో ఎండి దిగుబడి రాక నష్టపోతున్నారన్నారు. జిల్లా కలెక్టర్, ప్రభుత్వం కనీసం దీనిపై దృష్టి పెట్టకపోవడం అన్యాయం అన్నారు. తక్షణమే ఫ్యాక్టరీ రిపేర్లకు 35 కోట్లు, ఆధునీకరణకు తగిన నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇక్కడ నాయకులు ఇచ్చిన హామీ ఏమయ్యిందని దుయ్యబట్టారు. ఫ్యాక్టరీని ఇక్కడ రైతాంగం, కార్మికులు, ప్రజలు కాపాడుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని, దీని కోసమే ఈనెల 21న గోవాడ ఫ్యాక్టరీ వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఈ మహా ధర్నాలో రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదా శివరావు, నాగిరెడ్డి సత్యనారాయణ, లక్ష్మణ్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్త శివనారాయణరాజుపై దాడి అమానుషం

జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నేతల నాగేశ్వరరావు

నర్సీపట్నం,మార్చి 20,ప్రభాతవార్త:



సామాజిక కార్యకర్త కే.శివనారాయణరాజుపై దాడి చేయడం అమానుషమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నేతల నాగేశ్వరరావు మండిపడ్డారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుని నులిమి వేయాలనుకునే బెదిరింపు రాజకీయాలు ప్రశాంతమైన ఈ ఉ త్తరాంధ్ర ప్రాంతానికి కొత్తగా ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఒక ఆర్గనైజేషన్ ప్రతినిధిగా ఒక సామాజిక కార్యకర్తగా విషయాన్ని మాట్లాడినప్పుడు దానికి ప్రజాస్వామ్య పద్ధతిలోనే సమాధానం ఇవ్వాలి తప్ప ఇలాంటి దాడుల చేయడం సమంజసం కాదన్నారు. అక్రమ క్వారీలపై ప్రశ్నించినందుకు దాడి చేయడం సరైంది కాదన్నారు. ఈ దాడి వెనుక బాధ్యతలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైఎస్సార్ పేరును తొలగించడం ఘోరం

వైఎస్ఆర్సిపి నాయకుడు గండి రవి

సబ్బవరం, మార్చి 20, ప్రభాతవార్త

క్రికెట్ స్టేడియం పేరులో డాక్టర్ వైఎస్ఆర్ పేరు తొలగించడం ఘోరమని పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకుడు గండి రవికుమార్ అన్నారు, మండలంలోని మొగలి పురం గ్రామంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పీఎం పాలెం లో గల క్రికెట్ స్టేడియం పేరులో డాక్టర్ వైయస్సార్ పేరును రాత్రికి రాత్రే తొలగించడం ఘోరమని ఆయన అన్నారు. వైఎస్ఆర్ పేరును తొలగించినా ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచి పోయిన ఆయన పేరును తొలగించలేరన్నారు. 2007లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ స్టేడియం ప్రారంభించారని, ఆయన 2009లో మరణానంతరం అప్పటి చైర్ పర్సన్ గోకరాజు గంగరాజు ఆయన పేరును జత చేయడం జరిగిందని తెలిపారు, రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ సబ్బవరం మండలం పై ప్రత్యేకమైన అభిమానం ఉందని గుర్తు చేశారు. పేదల కోసం ఆయన ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు ఎప్పటికీ ఏ ప్రభుత్వం వచ్చినా అవే అమల్లో ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎడ్ల నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న పంచకర్ల వెంకటేశ్వరరావు

సబ్బవరం, మార్చి 20, ప్రభాతవార్త

మండలంలోని అంతకాపల్లి పంచాయతీ గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి మారువారం పండగ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు సోదరుడు, పంచకర్ల వెంకటేశ్వరరావు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావుని ఘనంగా సత్కరించి మెమెంటోని అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎం మహాలక్ష్మి నాయుడు, రంగలి దేవుడి బాబు, సబ్బవరపు రమణ, ఎస్ నారాయణ ,భోకం శ్రీను ,సబ్బవరపు నరసింహమూర్తి, కిల్లి సత్యనారాయణ, ఎస్ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

గొర్లివానిపాలెంలో అగ్ని ప్రమాదం 10 లక్షలు మేర ఆస్తి నష్టం

సబ్బవరం, మార్చి 20, ప్రభాతవార్త

మండల కేంద్రం గొర్లివాని పాలెం గ్రామంలో మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు పశువుల పాకలు ఒక గడ్డిమేటు అగ్నికి ఆహుతయ్యాయి. వివరాల్లోకి వెళితే గురువారం మధ్యాహ్నం కొందరు రైతులు తమ పశువుల పాకల వద్ద నుండి దట్టమైన పొగ తో కూడిన అగ్ని కీలకలు రావటం గమనించి ఉటావుటన కల్లాల వద్దకు వెళ్లి చూడగా అగ్ని కీలకలతో పాకలు గడ్డివాములు చుట్టుకోవడం చూసి నిర్ఘాంత పోయారు. వెంటనే రైతులు వెళ్లి పశువులను పశువుల పాకలో నుంచి బయటికి తొలి వేశారు దీంతో పశువుల నష్టం జరగలేదన్నారు. వెంటనే ఈ విషయాన్ని అగ్రిమాపక సిబ్బందికి ఫోన్ చేసి తెలపడంతో ఫైర్ ఆఫీసర్ చిరంజీవి తమ సిబ్బందితో వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మూడు పశువుల పాకలు ఒక గడ్డిమేట అగ్నికి ఆహుతి కాగా, అవి గొర్లి అప్పలనాయుడుకు చెందిన ఒక గడ్డి మేట పశువుల పాక ,గొర్లి సత్యం కు చెందిన ఒక పశువుల పాక, గొర్లి నరసింహమూర్తి ఒక పశువుల పాక కాగా మూడు ఎకరాల మేర టేకు తోట నేలగిరి తోటలో అగ్నికి ఆహుతి అయ్యాయని వీటి విలువ సుమారు రూ.10లక్షలు ఉంటుందని తెలిపారు.

వ్యక్తి అనుమానస్పద మృతి.!

నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

మండలంలోని బుచ్చిరాజుపేట శివారు నల్లమట్టి పాలెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మండలంలోని రాజయ్యపేట సమీపంలో ఒక కల్లుపాక వద్ద మృతి చెందిన సంఘటనపై సీఐ కె.కుమారస్వామి ఆధ్వర్యం లో ఎస్సై సన్నీ బాబు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నల్ల మద్ది రాము అనే వ్యక్తి మద్యానికి బానిసై బుధవారం రాత్రి ఇంటికి రాకుండా రాజయ్యపేట శివారులో ఉన్న కల్లుపాక వద్దకు వెళ్లాడు. ఎప్పటికీ ఇంటికి రాకపోవడంతో పోలీసులను ఆశ్రయించిన కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా రాజయ్యపేట వద్ద అనుమానాస్పదంగా మృతి చెంది ఉన్న విషయాన్ని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

ఎగువపేటలో మూగి నూకరాజు మరణం తీరని లోటు

గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు నివాళి

భీమునిపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

భీమిలి జోన్ 3వ వార్డు ఎగువపేట గ్రామంలో నివా సం ఉంటున్న మూగి నూకరాజు బుధవారం సాయం త్రం వారి నివాసం వద్ద అకాలమరణం చెందారని తెలుసుకున్న గ్రామాభివృద్ధి సేవాసంఘం సభ్యులు, గ్రామ కులపెద్దలు వారి నివాసంకి చేరుకొని ఆయన మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ గ్రామ కులపెద్దగా, సంఘం కోశాదికారిగా, మరబోటు యజమానిగా ప్రత్యేకమైన గుర్తింపు పొందిన మూగి నూకరాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడనీ, 1983 నుండి తెలుగుదేశం పార్టీలో క్రియాశీల సభ్యునిగా పనిచేశారనీ, సంఘం కోశాదికారిగా గ్రామ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. బోటు యజమానిగా ఎంతోమందికి ఉపాధి కల్పించడంతో పాటు ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్న మంచి మనసున్న వ్యక్తి, గ్రామ కులపెద్దగా గ్రామ కట్టుబాట్లు విషయంలో గాని, గ్రామ ఐక్యత విషయంలో గాని ఆయన తీసుకున్న నిర్ణయాలు ఈరోజుకి గ్రామానికి మంచి పేరును తెచ్చి పెట్టాయని గంటా నూకరాజు అన్నారు. అటువంటి మూగి నూకరాజు మరణం ఎగువపేట గ్రామానికి తీరని లోటని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తు న్నామని గ్రామ అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు.

విశాఖ క్రికెట్ స్టేడియంకు వైఎస్ఆర్ పేరు తొలగిస్తామంటే సహించం

మండిపడ్డ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ -విశాఖపట్నం క్రికెట్ స్టేడియం ఎదుట వైయస్ఆర్‌సీపీ ఆందోళన

విశాఖపట్నం, మార్చి 20, ప్రభాతవార్త

అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి పేరును తొలగించేందుకు చేస్తున్న కుట్రను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని వైయస్ఆర్‌సీపీ విశాఖజిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ హెచ్చరించారు. గురువారం పీఎంపాలెంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వద్ద వైయస్ఆర్ పేరును తొలగించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా స్టేడియం వద్ద మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ వైయస్ఆర్ పేరును తొలగించాలన్న కూటమి ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనలను సాగనివ్వమని స్పష్టం చేశారు. మహానేత వైయస్ఆర్ ఆనవాళ్ళను తుడిచేయాలని సీఎం చంద్రబాబు అనుకోవడం ఆయన అవివేకానికి నిదర్శనమని మండిపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండుసార్లు సీఎంగా పనిచేసిన స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి సేవలకు గుర్తుగా పీఎంపాలెంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు ఆయన పేరును పెడుతూ 2009లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ నిర్ణయం తీసుకుంది అని చెప్పారు.ఈ మేరకు గత పదహారు సంవత్సరాలుగా డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంగానే ఇక్కడ అనేక అంతర్జాతీయ, జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరిగాయి అని గుర్తు చేశారు. స్టేడియంలో మాజీ సీఎం స్వర్గీయ వైయస్ఆర్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారని తాజాగా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఈ పదినెలల్లోనే రాష్ట్రంలో ఎక్కడా వైయస్ఆర్ అనే పేరు లేకుండా చేయాలనే కుట్రతో దుర్మార్గంగా వ్యవహరిస్తోంది ఆయన దుయ్యబట్టారు. దానిలో భాగంగానే 2024 జూన్‌లో అధికారంలోకి రాగానే ఎఎన్‌యులో ఉన్న వైయస్ఆర్ విగ్రహాన్ని తొలగించారు అని తెలిపారు. బాపట్లలో వైయస్ఆర్ విగ్రహానికి నిప్పు పెట్టారు అని సీతకొండ వద్ద ఆనాడు వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి చెసిన వ్యూహాయింట్‌కు వైయస్ఆర్ పేరు పెడితే దానిని ధ్వంసం చేశారు అని ఆయన ఆరోపించారు. రైతుభరోసా కేంద్రాలు, ఆరోగ్యశ్రీ పథకాలకు వైయస్ఆర్ పేరును తొలగించారని తెలిపారు. ఇప్పుడు విశాఖ అంతర్జాతీయ స్టేడియంకు ఉన్న వైయస్ఆర్ పేరును కూడా తీసేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్న నేపథ్యంలో అందోళనలు చేయ కుండా సంయమ నం పాటిస్తున్నాం అని స్టేడియం వద్ద నిరసనలు తెలియచేస్తామని చెప్పడంతో వైఎస్ ఆర్ సీపీ నేతలు, కార్యకర్త లను పోలీసులు గృహ నిర్బంధంలోకి తీసు కున్నారని చెప్పారు. అర్ధరాత్రి సమ యాల్లో నేతల ఇళ్ళకు వెళ్ళి పోలీసులు హం గామా సృష్టిం చడం దారుణం ఆయన హితో పలికారు.

రేబాక ఆలయానికి భక్తుల తాకిడి

నక్కపల్లి, మార్చి 20, ప్రభాతవార్త

మండలంలోని రేబాక శ్రీ గూడుపమ్మ తల్లి ఆలయాన్ని గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. చోడవరం, నక్కపల్లి, పాయకరావుపేట, తుని మండలాల్లోని పలు గ్రామాల నుంచి భక్తులు రేబాక గూడుపమ్మ వారిని దర్శించుకున్నారు. భక్తుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు చేశారు. ఈ క్షేత్రంలో వున్న సుబ్రహ్మ ణ్యస్వామికి ప్రత్యేక అలంకరణ చేసి, హారతులిచ్చారు. గూడుపమ్మ ఆలయంలో శ్రీ సూక్త విధానంలో పూజా కార్యక్రమాలు చేసి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KOTIKALAPUDI BHANU VINEESHA W/O SINGAMSETTI PHANI KRISHNA CHAITANYA previously called KOTIKILAPUDI BHANU VINEESHA R/O 4-92, KOTIKALAPUDI VEEDHI, NAGULLANKA, EAST GODAVARI, now changed my name from KOTIKILAPUDI BHANU VINEESHA to KOTIKALAPUDI BHANU VINEESHA Henceforth I will be called as KOTIKALAPUDI BHANU VINEESHA for all purposes. (Ro.No.47304)

★ I, KOYALA CHAITANYA KUMAR S/O KOYALA GOVINDA RAJULU previously called KOYALA CHAITENYA KUMAR R/O 5-49, DONDAPADU, ELURU, now changed my name from KOYALA CHAITENYA KUMAR to KOYALA CHAITANYA KUMAR Henceforth I will be called as KOYALA CHAITANYA KUMAR for all purposes. (Ro.47316)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం, డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంబిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

స్వాధీనత ప్రకటన

Annexure-13 (Revised Sl-10) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: ఎల్‌జిసి బిల్డింగ్ (046200)) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: మెస్సర్స్ రజత్ ఇంటర్నేషనల్, ప్రొప్రయిటర్ : రిషబ్ సురానా మరియు హామీదారు : శ్రీ రజత్ సురానా, మెస్సర్స్ రజత్ ఇంటర్నేషనల్ పేరున రుణం పొందినారు మరియు శ్రీ రజత్ సురానా మరియు శ్రీ రిషబ్ సురానా వారు హౌసింగ్ లోన్ పొందినారు, వారు తేది.30-12-2024 నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం క్యాష్ క్రెడిట్ అకౌంట్ నెం. 0462008700003907 నకు రూ.52,19,486.48/- మరియు హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 046200NC00005233 నకు రూ.1,27,66,134.22/-, మొత్తం రూ.1,79,85,620.70 పై (అక్షరాల ఒక కోటి డెబ్బై తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల ఇరవై రూపాయల డెబ్బై పైసలు మాత్రమే) + తేది.01-12-2024 నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.31-12-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది (తేది.27-12-2024న ఎన్.పి.ఏ అయినది).

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము తేది.15-03-2025న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీన పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.30-12-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,79,85,620.70 పై (అక్షరాల ఒక కోటి డెబ్బై తొమ్మిది లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల ఇరవై రూపాయల డెబ్బై పైసలు మాత్రమే) + తేది.01-12-2024 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

స్థిరాస్తి వివరములు

శ్రీ రిషబ్ సురానా మరియు శ్రీ రజత్ సురానా గార్ల పేరున గల ఆస్తి : సమాన తనఖాలో గల విశాఖపట్నం – 530003, జివిఎమ్‌సి ఏరియా, రెవెన్యూ వార్డు నెం.18, హార్బర్ పార్క్ రోడ్డు, వాల్తేరు వార్డు, ఆర్ స్క్వేర్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్, నార్త్ బ్లాక్ లోని 5వ ఫ్లోర్ నందు టిఎస్ నెం.1011/35, డోర్ నెం.7-8-16 & 7-8-17 తో గల నివాస ఫ్లాట్ నెం.602. ఫ్లాట్‌కు హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : బాట్ లాట్ ఏరియా/లిఫ్ట్/ఫ్లాట్ నెం.604/ దక్షిణం బ్లాక్, పడమర : కామన్ కారిడార్/ఫ్లాట్ నెం.601, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

ఆస్తి హద్దులు : షెడ్యూలు-ఎ: విశాఖపట్నం, వాల్తేరు వార్డు, బ్లాక్ నెం.39, టి.ఎస్.నెం.1011/35 వద్ద డోర్ నెం.7-8-17 లోని 1168.45 చదరపు అడుగులు (976.973 చదరపు మీటర్లు) విస్తీర్ణం గల స్థలం.హద్దులు : తూర్పు : చింతకాయల పీపుల్ యొక్క ఆస్తి, దక్షిణం : శ్రీమతి చింతల శ్రీదేవి గారి ఆస్తి, పడమర : జివిఎమ్‌సి యొక్క వాల్తేరు క్లబ్ రోడ్డు, ఉత్తరం : రెడ్ క్రీక్ అపార్ట్‌మెంట్స్. షెడ్యూల

కలచెదిరింది.. కథమారింది..

సాలూరు, మార్చి 20 ప్రభాతవార్త

వైసీపీ పాలనలో విసిగి వేసారిపోయిన మందుబాబుల వెతలు తీరుతాయని ఎలక్షన్ లో కూటమి సర్కార్ విజయం సాధించడానికి కీలక పాత్ర వహించి ఓట్లు గుద్దితే ఈ ప్రభుత్వంలో కూడా వారి కల చెదిరింది కథ మారింది ఇక కన్నీరే మిగిలింది అనే పాత పాటలా తయారైంది. కూటమి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ మొదటిలో అంతా బాగుంది అనుకునే టైంలో లిక్కర్ కింగ్ల సిండికేట్ల వ్యవహారం తెరపైకి రావడంతో మందుబాబుల నెత్తిన పిడుగు పడింది. ఇక అక్కడి నుండి ఊర్లో ఉన్న మద్యం షాపులు ఊరు బయట వెలసాయి అంతేకాకుండా కోటర్ పై పది పెంచి బాధడంతో కూటమి సర్కార్ తమని నమ్మించి మోసం చేసిందని మద్యం ప్రియులు మత్తు వదిలింది. ఎన్నికల ప్రచారంలో నేతలు చేసిన వాగ్దానాలు ఎంఆర్పీ రేట్లు ఎక్కడ అలాగే ప్రీమియం బ్రాండ్లు ఏవి అని వాపోతున్నారు అలాగే ఎవరికి చెప్పాలో తెలియక కోటర్ మందేసి ఆ బాధను మర్చిపోతున్నారు. ఇంకా బెల్ట్ షాపుల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది పుట్టగొడుగుల్ల వెలసిన బెల్ట్ షాపులు గురించి అడిగే నాథుడే లేకుండా పోయింది. ఇంత జరుగుతున్న వారిపై ఒక్క కేసు లేకపోవడం పోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారుల ఉదాశీనత మీకు అర్థమౌతుందా రాజా.... మద్యం తాగి టేక్స్ రూపంలో ప్రభుత్వ పాలనలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న మందుబాబుల కష్టాలు ఎవరు వింటారు.

కొండపాలెం పైడితల్లి అమ్మవారి వనం గుడి వద్ద బోరు ఏర్పాటు

గరివిడి, మార్చి 20 ప్రభాతవార్త

కొండపాలెం పైడితల్లి అమ్మవారు వనం గుడి వద్ద మంచినీటి బోరు ఏర్పాటు చేశారు. మండల పరిషత్ నిధుల తో నిర్మించే బోరు బావికి ఎంపీపీ మీసాల విజయలక్ష్మి నిధులు కేటాయించారు. స్థానిక ప్రజాప్రతినిది బొంపల్లి వెంకట రావు, వైకాపా నాయకులు శివుకు కాంతారావు, సాగి భాస్కర రాజు తదితరులు కృషితో మంజూరైన బోరుని గుడి వద్ద నెల కొల్పారు. కాగా బోరు బావి మంజూరు చేయించిన ఎంపిపి విజయలక్ష్మి, మీసాల విశ్వేశ్వర రావు లకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. బోరు ప్రారంభ కార్యక్రమంలో బొంపల్లి, శివుకు,సాగి లతో పాటు ములగాపు సతీష్,అప్పన్న బాబు,గొట్టిముక్కల సత్తిరాజు, వాల్లే శ్రీను,జమ్ము పైడి నాయుడు, కొండపర్తి సీతారాం పాల్గొన్నారు.

పోషణ భి పడాయి భి పై అంగన్వాడీలకు శిక్షణ

కురుపాం, మార్చి 20 ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తలు బాలికల విద్య ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి కె. విజయ గౌరీ అన్నారు. గురువారం కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం ప్రాంభించారు. ఈ కార్యక్రమం మార్చి20వ తేదీ నుంచి 22 వరకు పోషణ భీ పడాయి భీ పై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు.ఈకార్యక్రమం లో మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలకు బాలికలు విద్య ఆరోగ్యం ప్రాముఖ్యత పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ భవాని, జానకి, గౌరి, శ్రావణి ,ఐసీడీస్ సిబ్బంది భాగ్యలక్ష్మి, చక్రధర్, శ్రీనివాస్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గున్నారు.

నాణ్యమైన ఓటర్ల జాబితా తయారీకి బిఎల్వోలు కృషి చేయాలి..

నెల్లిమర్ల, మార్చి 20 ప్రభాతవార్త

ఓటర్లు జాబితా నాణ్యత, స్వచ్ఛత మెరుగుపరచడానికి బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓ) నిరంతరం కృషి చేయాలని నెల్లిమర్ల నియోజకవర్గం సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తహసిల్దార్ బి సుదర్శన్ రావు సూచించారు. బిఎల్వోలతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రాతినిధ్య చట్టాల ప్రకారం ఓటర్ల జాబితా తయారీ పక్కాగా జరగాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు విషయంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. పోలింగ్ బూత్లు ఓటర్ నివాసానికి రెండు కిలోమీటర్లలోపు ఉండాలని అన్నారు. ఓటర్లను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఓటర్ల, అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధుల సలహాలను స్వీకరించాలని, వారిని గౌరవించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో హెచ్ డి టి రవిశంకర్, ఎన్నికల విభాగం డిటి వివిఆర్ జగన్నాధ రావు, ఈఓఆర్డి శంకర్ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

సతివాడలో భూ సర్వే పై ర్యాలీ. .

సమగ్ర భూ సర్వే పై మండలంలోని సతివాడ గ్రామంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రైతులను ఉద్దేశించి తహసిల్దార్ సుదర్శన రావు మాట్లాడారు. సర్వే ఆవశ్యకతను వివరించారు. సర్వేలో భాగంగా భూ సరిహద్దులు నిర్ణయిస్తామని, రైతులు తమ ఆధారాలను పట్టుకొని సర్వే సిబ్బందికి సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రి సర్వే డిటి సత్యనారాయణ, మండల సర్వేయర్ టి దివ్య మానస, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం ద్వారా కళ్లకు వెలుగు

రామభద్రపురం, మార్చి 20 ప్రభాతవార్త :

రామభద్రపురం మండలంలోని సత్యసాయిసేవా సమితి వారి ఆధ్వర్యంలో సత్యసాయి మందిరం వద్ద గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి,విశాఖపట్నం వారిచే కంటి సంబంధిత సమస్య ఉన్నవారికి తనిఖీలు నిర్వహించారు. ఆప్తమొలజిస్ట్ వివేక్ వర్మ 102 మంది కంటి రోగులకు పరీక్షలు జరపగా 65 మంది కేటరాక్ట్ సర్జరీకి ఎంపిక చేశారు..వీరందరికీ శంకర్ ఫౌండేషన్ బస్ ద్వారా ఆసుపత్రికి తరలించి,అనంతరం అక్కడ ఆపరేషన్ చేసి,తిరిగి బస్లో ధింపనున్నారు..కంటి తనిఖీలు చేయించుకున్న వారికి సత్యసాయి సేవా సమితి భోజనాలు పంపిణీ చేశారు. సత్య సాయి కన్వీనర్ దేవర అప్పలస్వామి, సమితి సభ్యులు వెంకటరమణ, శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు.. సీపీఎం నేత తమ్మినేని

శృంగవరపుకోట, మార్చి 20 ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారని జిల్లా సీపీఐ(ఎం)కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం ఎస్.కోటలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో తమ్మినేని పాల్గొన్నారు. ఈసందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సమస్యలను పట్టించుకోలేదని సూపర్సిక్స్ పథకాలను అమలు చేయలేదని ఆరోపించారు. రైతాంగాన్ని నట్టేట ముంచేశారని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, బీసీలకు యాభై ఏళ్లకే ఫించన్,తల్లికి వందనం తదితర పథకాలు అమలు చేయలేదన్నారు. డీఎస్సీపై తొలి సంతకం చేసిన ఇప్పటి వరకు నోటిఫికేషన్ విడుదల చేయలేదని అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలైనా కూటమి ప్రభుత్వం ఎటువంటి హామీలు నెరవేర్చలేదని తదితర సమస్యలపై ఆయన ఆరోపణలు గుప్పించారు.అదేవిధంగా ఎస్.కోట నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల్లో తగిన మౌళిక సదుపాయాలు కల్పించాలని గిరిజనలకు పోడు పట్టాలు మంజూరు చేయాలనన్నారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మండల సీపీఎం కార్యదర్శి మద్దిల రమణ పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కిసాన్ యాప్‌తో బహుళ ప్రయోజనాలు

మెరకముడిదాం, మార్చి 20 ప్రభాతవార్త

కిసాన్ క్రాంతి ఎఫ్‌పిఒ ఆధ్వర్యంలో బుదరాయివలస గ్రామంలో గురువారం డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి కమలాకర్ సమావేశం పెట్టి సుమారు 60 మంది రైతులకు అవగాహన కోసం ఫార్మర్, చాట్‌యాప్ ద్వారా కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. దీని ద్వారా సుమారు వంద కిటోమీటర్ల పరిధిలో గల అన్ని మార్కెట్‌లలో అన్ని పంటల ధరలు తెలుస్తాయన్నారు. పంటలకు నష్టం చేకూర్చే చీడ పురుగులపై చెబుతూ ఏఏ సమయాల్లో ఎంత మోతాదులో క్రిమిసంహారక మందులు వేయాలో తెలిపారు. ప్రతీ రైతు సారం తెలుసుకోవడానికి మట్టి పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. కిసాన్ క్రాంతి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కిట్లో మట్టి పరీక్షలు చేయడానికి పరికరాలు ఉన్నాయన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్రేడ్స్ కోఆర్డినేటర్ శివ, కిసాన్ క్రాంతి ఎఫ్‌పిఒ సీఈఓ వెంకటరెడ్డి, కిసాన్ ఎఫ్ పిఒ అధ్యక్షులు బాలి చిన్నారి, గ్రామ రైతులు యువ రైతులు పాల్గొన్నారు.

ఉల్లాస్ పరీక్షకు సిద్ధం చేయండి.. ఎంపీడీవో సురేష్..

చీపురుపల్లి, మార్చి 20 ప్రభాతవార్త

అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లివింగ్ లెర్నింగ్ ఆల్ ఇన్ సొసైటీ కన్వర్ సింగ్ మీటింగ్ వెలుగు మరియు ఐసిడిఎస్ సిబ్బందికి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గత 3 నెలల నుండి చదవడం, వ్రాయడం, చిన్న చిన్న లెక్కలు తెలుసుకోవడం పైన శిక్షణ తీసుకొన్న డ్వాక్రా సంఘాలలో గల సభ్యులకి 2025 మార్చి23 తేది ఆదివారం నాడు పరీక్ష నిర్వహించడం జరుగుతుంది అని ఎంపీడీవో వివరించారు. ఈ పరీక్ష నిర్వహించే విధానం, పరీక్ష సెంటర్స్, మార్క్స్ వివరాలు, వంటి విషయాలు పైన వెలుగు ఐసిడిఎస్ సిబ్బందికి కన్వెర్జెన్సీ సమావేశంలో ఎంపీడీఓ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏపీఎం ఎన్ అప్పలనాయుడు, సీసీలు, వి ఏ ఓ లు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గొల్లాది వంతెన ఉపజాతీయ రహదారి : ఎమ్మెల్యే

బొబ్బిలి, మార్చి 20 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని గురువారం బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన మర్యాద పూర్వకంగా కలిసి గొల్లాది వంతెన ఆవశ్యకతపై వివరించారు. బొబ్బిలి నియోజకవర్గం బాడంగి మండలం గొల్లాది గ్రామంలో వేగావతి నదిపై వంతెన నిర్మాణం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా "రా.. కదలిరా" సభలో గౌరవ టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ "శంఖారావం" సభలో మాట ఇచ్చినట్లు గుర్తుచేస్తూ, ఆ వంతెన నిర్మాణం వల్ల కేవలం బొబ్బిలి బాడంగి ప్రాంతమే కాకుండా రాజాం మండలం,గజపతినగరం నియోజకవర్గంలో దత్తిరాజేరు, చీపురుపల్లి నియోజకవర్గంలో మెరకముడిదాం గ్రామాలతో పాటు బొబ్బిలి, పార్వతీపురం మన్యం జిల్లాల అనుసంధానానికి ఉపయోగపడుతుందని వివరించామని ఎమ్మెల్యే తెలిపారు. ఈవంతన నిర్మాణం జరిగితే మా నియోజకవర్గ ప్రజలతో పాటు అంతర్రాష్ట్ర ప్రయోజనాలు జరుగుతాయని తెయజేశారు.

పోషణ భి పడాయి భి పై అంగన్వాడీలకు శిక్షణ

బలిజిపేట,, మార్చి 20 ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తలు బాలికల విద్య ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఎస్. సులేఖ అన్నారు. గురువారం బలిజిపేట ప్రాజెక్టు అరసాడ, పెదపెంకి సెక్టార్లకు మూడు రోజులు పోషన్ బి పడాయి బిపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం ప్రాంభించారు. ఈ కార్యక్రమం మార్చి 20వ తేదీ నుంచి 22 వరకు పోషణ భీ పడాయి భీ పై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈకార్యక్రమంలో మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలకు బాలికలు విద్య ఆరోగ్యం ప్రాముఖ్యత పైన అవగాహన కల్పించారు. సూపర్వైజర్ బి పద్మావతి. అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది హాజరయ్యారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.పదివేలు జరిమాన

పాచిపెంట, మార్చి 20 ప్రభాతవార్త

పాచిపెంట పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన నలుగురు వ్యక్తులకు జె.ఎఫ్.సిఎం. (సాలూరు) వి.కనకలక్ష్మి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున గురువారం జరీమాన విధించినట్లు పాచిపెంట ఎస్.ఐ కే వెంకట సురేషు విలేకరులకు తెలిపారు. రెండవ సారి దొరికితే మూడు నెలలు జైలు శిక్ష విధించడం జరుగుతుందని జడ్జి హెచ్చరించారన్నారు.

బోరుబావికి హెడ్ ఏర్పాటు.. స్పందించిన అధికారులు

వేపాడ, మార్చి 20 ప్రభాతవార్త

మండలంలోని చినగుడిపాల గ్రామంలో శివ యుపి పాఠశాలకు సమీపంలో గురువారం బోరుబావిలో మోటారు తొలగించి హెడ్‌ను ఏర్పాటు చేశారు. 'ప్రభుత్వ బోరు ప్రైవేట్ పెత్తనం' అన్న శీర్షికన ఈ నెల 16వ తేదీన వార్తలో ప్రత్యేక కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ పైడిరాజు స్పందించారు. తక్షణమే మోటార్ తొలగించి హెడ్ ఏర్పాటు చేయాలని స్థానిక ఆర్డబ్ల్యూఎస్ జేఈని ఆదేశించారు. ఆ మేరకు సిబ్బంది వచ్చి ప్రైవేటు వ్యక్తులు వేసిన మోటారును తొలగించి, స్థానికులు, ప్రయాణికులు మంచినీరు తోడుకునేందుకు వీలుగా హెడ్ ను అమర్చడంతో వారంతా హర్షాన్ని వ్యక్తం చేస్తూ ప్రభాత వార్తకు కృతజ్ఞతలు తెలియజేశారు.

54వ సేఫ్టీ వారోత్సవాలు

లక్కవరపుకోట, మార్చి 20 ప్రభాతవార్త

మండలములోని శ్రీ రాంపురము గ్రామ పంచాయతీ పరిధిలో గల స్టీల్ ఎక్స్ చేంజ్ ఇండియా లిమిటెడ్ ఫ్యాక్టరీలో గురువారం 54వ సేఫ్టీ వారోత్సవాలను కంపెనీ వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ సురేష్ బాబు విచ్చేసి సేఫ్టీ యొక్క ఆవశ్యకతను ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కార్మికులకు వివరించారు అలాగే ఫ్యాక్టరీ లో 2023-24 కంపెనీకి సంబందించిన పవర్ ప్లాంట్‌లో ఒక్క ప్రమాదం కూడా జరగక పోవడం పై అక్కడి పని చేసే సేఫ్టీ అధికారిని కార్మికులను అభినందించారు వారికీ కంపెనీ ఏర్పాటు చేసిన ప్రోత్సాహక బహుమతులను సురేష్ బాబు ఎచ్ ఆర్ మేనేజర్ బాలకృష్ణ తో కలిసి అందజేశారు అలాగే మిగిలిన యూనిట్ల లో ప్రమాదాలు సంఖ్య గతం తో పోల్చితే తగ్గడం పై సంతృప్తి వ్యక్తం చేసారు ఈ సందర్భంగా ఫ్యాక్టరీస్ లో ఎక్కువ శాతం ప్రమాదాలు ఎత్తు పై నుంచి జారీ పడటం వలన అజాగ్రత్త వలన జరుగుతున్నాయని పని ప్రదేశం లో జాగ్రత్తగా వుంటూ పని ముగిశాక అంతే జాగ్రత్తగా ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులతో సంతోషంగా ఉండాలని సూచించారు పవర్ ప్లాంట్ లో పని చేసే కార్మికులకు అందరికి వైస్ బహుమతులు ఇస్తున్నట్లు ప్రకటించారు వచ్చే ఏడాది మిగిలిన అన్ని సెక్షన్స్‌లో కార్మికులు ఇలా బహుమతులు గెలుచుకోవాలని వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ కార్మికులకు వుద్యోగులకు సూచించారు డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ సురేష్ బాబు పవర్ ప్లాంట్ ని సందర్శించారు కంపెనీ ఉద్యోగులు కంపెనీ ప్రతినిధులు సురేష్ బాబును ఘనంగా సన్మానించారు.

భూముల రీ సర్వేపై అవగాహన ర్యాలీ

లక్కవరపుకోట, మార్చి 20 ప్రభాతవార్త :

మండలములోని రెల్లి గౌరమ్మపేట పేట గ్రామం లో గురువారం భూముల రీ సర్వే పై గ్రామస్థులకు అవగాహన కల్పించేందుకు తహహసిల్దార్ ప్రసాద్ రావు ఆధ్వర్యములో అవగాహన ర్యాలీ నిర్వహించారు ప్రభుత్వము ఈ రీ సర్వే ఎందుకు చేస్తుంది అనే విషయాన్ని గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో వివరించారు. ఈ రీ సర్వే వలన అసలు భూ యజమానులను గుర్తించి శాశ్వత భూ హక్కు కల్పించడం వలన భూ తగాదాలకు స్వప్తి పలక వచ్చన్నారు అలాగే ప్రభుత్వ భూములు జిరాయితీ భూముల పై ఒక స్పష్టత వస్తుందని తెలిపారు ఈ సర్వేలో రైతులు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు దూరంగా వున్నా భూ యజమానులు సర్వే సమయానికి భూమి వున్నా చోటకి వచ్చి హద్దులు గుర్తించి సర్వే రాళ్ళూ వేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమములో వి ఆర్ ఓ సర్వేయర్ గ్రామ సర్పంచ్ ఇతర పెద్దలు రైతులు పాల్గొన్నారు

పి 4 సర్వేపై ఎస్సైరైటింగ్

మక్కువ, మార్చి 20, ప్రభాతవార్త

మండలంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలలో ఎనిమిదో తరగతి, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పేదరిక నిర్మూలన, పబ్లిక్, ప్రైవేట్ మరియు పీపుల్ పార్ట్నర్ షిప్ పైన ఎస్సే రైటింగ్ ను పాఠశాల సిబ్బంది నిర్వహించారు. ప్రథమ స్థానంలో మక్కువ జిల్లా పరిషత్ విద్యార్థి చందన, ఏకలవ్య పాఠశాల విద్యార్థి ఒబామా, కస్తూరిబా పాఠశాల విద్యార్థిని సుజాత విజేతలుగా నిలిచినట్టు ఎంపీడీవో డిడి స్వరూపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి.సత్యనారాయణ శ్యామసుందర్రావు లు పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

హత్య కేసులో నలుగురు అరెస్ట్.... ఆర్థిక లావాదేవీలే కారణం. : డిఎస్పీ భవ్యరెడ్డి

గజపతినగరం, మార్చి 20 ప్రభాతవార్త

సర్కిల్ పరిధిలోని ఆంధ్ర పోలీస్ స్టేషన్లో నమోదైన రాళ్లపూడి అంకమ్మ హత్య కేసులో నలుగురిని అరెస్టు చేశారు . ఈ హత్యకు ఆర్థిక లావాదేవీలలో ఏర్పడిన విభేదాలు కారణంగా దర్యాప్తులో తేలింది. బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి గురువారం సాయంత్రం స్థానిక సర్కిల్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ హత్యకేసు కు సంబంధించి వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 16వ తేదీన ఆంధ్ర పోలీస్ స్టేషన్ పరిధిలోని రెల్లి గూడెం గ్రామంలో రాళ్లపూడి అంకమ్మ (75) అనుమానాస్పదంగా మృతి చెందింది. అయితే, అంకమ్మ మనవరాలు పైల దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.అంకమ్మ మృతదేహానికి శవపంచనామా నిర్వహించారు. వృద్ధురాలు అంకమ్మను గొంతు నులిమి చంపినట్లు పోస్టుమార్టంలో తేలింది. దీంతో దర్యాప్తును సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఏవి రమణ, ఆంధ్ర ఎస్సై సీతారాం ముమ్మరం చేశారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన దానాల రాము, దానాల దుర్గారావు, దానాల రాములమ్మ ,పాల్తేటి రాములప్పుడు అలియాస్ బొడ్డు, అంకమ్మను తామే హత్య చేసినట్లు అంగీకరించి గురువారం ఉదయం 11 గంటల సమయంలో స్వచ్ఛందంగా లొంగిపోయారు. వారి వద్ద నుంచి పావు తులం బంగారం, 740 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. ఈ కేసును త్వరితగతిన చేదించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ, ఎస్సై సీతారాం లను డిఎస్పి అభినందించారు. ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సి ఏ వి రమణ ఆంధ్ర ఎస్సై సీతారాం పాల్గొన్నారు

అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ భీ.. పడాయి. భీపై శిక్షణ

దత్తిరాజేరు, మార్చి 20 ప్రభాతవార్త

మండల కేంద్రమైన వెలుగు సమైఖ్య భవనంలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ బి పడాయి బీపై మూడు రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సూపర్వైజర్ శకుంతల. శ్యామలత అన్నారు. బాలికల విద్య ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని తెలిపారు. శిక్షణ తరగతుల కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ 2023 సంవత్సరంలో బెంగళూరులో పోషణ బి పడాయి భీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 2030 నాటికిజాతీయ విద్యా విధానం ద్వారా నాణ్యమైన భాల్య సంరక్షణ మరియు విద్య పై అభివృద్ధి సాధించాలని ముఖ్య ఉద్దేశం అన్నారు.

అరసాడ గ్రామంలో పలుచోట్ల అభివృద్ధి కార్యక్రమాలు

బలిజిపేట, మార్చి 20 ప్రభాతవార్త

మండలంలో అరసాడ గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పింకు వేణు నాయుడు గ్రామంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. మా నాయకుడు పార్వతిపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర ఆదేశాల మేరకు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఎటువంటి నాణ్యత లోపాలు లేకుండా చూడాలనేదే అతని ధ్యేయమని చెప్పారు సుమారుగా గ్రామంలో వివిధ రకాల పనులకు 5 లక్షల 50 వేలు అంచనా వ్యయంతో ఈ కార్యక్రమాలు జరుగుతున్నట్లు వెల్లడించారు పల్లివీధి, కొత్త సాలిపేట వివిధ అభివృద్ధి కార్యక్రమాలు పాల్గొన్నారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేశారు. వీరితోపాటు గొల్ల సింహాచలనాయుడు. మరిచర్ల చిన్నమనాయుడు, కె సింహాచలనాయుడు. కల్లూరు గౌరీశ్వరరావు, వి జగదీశ్వరరావు తెలుగుదేశం కార్యకర్తలు క్లస్టర్ ఇన్‌చార్జి బాబ్జి పాల్గొన్నారు.

దిక్కు ముక్కు లేని మార్కెట్ యార్డ్ పనులు..

నిరుపయోగంగా ఏడు ఎకరాల ప్రభుత్వ స్థలం..

చీపురుపల్లి, మార్చి 20 ప్రభాతవార్త :

అనుకున్నది ఒక్కటి అయినది మరొకటి అన్న సామెత మాదిరిగా చీపురుపల్లి ప్రాంతంలో పాలకుల పనితీరు దర్శనం ఇస్తుందంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టు కోవాలన్న రీతిలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పాలకులు ప్రభుత్వ పథకాలు పనులు ప్రారంభించి వారి జేబులు నిండిన వెంటనే ప్రజా ప్రయోజనార్థం ప్రారంభించిన పనులను సైతం గాలికి వదిలేస్తున్నారు. చీపురుపల్లి నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో పాల్గొన పనితీరుని దివ్య పడుతున్నారు. పట్టణ నడిబొట్టు గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ స్థలాన్ని గత తెలుగుదేశం పార్టీ అధికారులు ఉండగా అప్పటి ఎమ్మెల్యే కిమిడి చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించడం జరిగింది. మార్కెట్ యార్డ్ చేసిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రజలకు అవసరమైన వైద్య సేవలతో పాటు ఆసుపత్రిను కూడా 100 పడుకుల ఆసుపత్రిగా అభివృద్ధి చెందడానికి అధికారులు సైతం ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇంతవరకు పాలకుల పనితీరు బాగానే ఉన్నప్పటికీ ఇక్కడినుండి చీపురుపల్లి గరుడి పట్టణాల మధ్య అగ్నిమాపక కేంద్రం వెనుక భాగంలో వ్యవసాయ మార్కెట్ ని తరలించి మార్కెట్ యార్డ్ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. నాన్న మాత్రం మార్కెట్ యార్డ్ నిర్మాణాన్ని గాలికి వదిలేయడంతో పాలకుల పనితీరుని తీయబడుతున్నారు. మార్కెట్ యార్డ్ కార్యాలయంతో పాటు గోదాముల నిర్మాణాలకు అదే ప్రాంతంలో సుమారు 7.4 ఎకరాల విలువైన భూమిని అప్పటి ప్రభుత్వం కేటాయించింది. సుమారు 5.5 కోట్లు ఎంతో ఆదర్శ మార్కెట్ యార్డ్ నిర్మాణమునకు శంకుస్థాపనలు జరిపి పనులు కూడా ప్రారంభించారు. ఈ దశలోనే మార్కెట్ యార్డ్ భవనాన్ని మాత్రమే నిర్మించి మిగిలిన పనులకు ఎన్నికల కోడ్ పేరుతో బుట్ట దాఖలు చేశారు తదితరు ప్రభుత్వం అధికారులకు వచ్చినప్పటికీ నిర్లక్ష్యంగా వదిలేసిన మార్కెట్ యార్డ్ పనుల పైన కనీసం దృష్టి సారించకపోవడంతో ఆ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగా ఉండిపోయాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహిస్తున్న మార్కెట్ యార్డు స్థలంలో గోదావరి కూడా నిర్వహి

పని ఒత్తిడి తగ్గించాలని ఎంపీడీఓకు వినతి

నందిగాం, మార్చి 20 ప్రభాతవార్త

పంచాయతీ కార్యదర్శులు తమకు పనిభారం తగ్గించాలని ఎంపీడీఓ రాజారావు వద్ద మొర పెట్టుకున్నారు. ఉద్యోగ రీత్యా తమ తమ పంచాయతీల్లో సక్రమంగా విధులు నిర్వహిస్తూ వస్తున్నప్పటికీ పని భారం తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వివిధ సర్వేలు చేయాలని ఆజ్ఞాపించిన మేరకు నిరంతరంగా విధులు నిర్వహిస్తున్నామని చెప్పారు. అధిక పని భారం వలన చాలా మంది కార్యదర్శులు ఒత్తిడికి లోనవుతున్నారని, పని ఒత్తిడి కారణంగా పలువురు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్దిష్ట సమయానికి తగిన సర్వేలు అప్పగించాలని, అదనపు సర్వేల కోసం ఎక్కువ సమయం కేటాయించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బందిపై ఒత్తిడి లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ రాజారావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్‌కుమార్, రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

అటవీ ఉత్పత్తులను మద్దతు ధర కల్పిస్తూ జీసీసీ కొనుగోలు చేయాలి

కొత్తూరు, మార్చి 20 ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాల్లోని అటవీ ఉత్పత్తులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి జిసిసి ద్వారా కొనుగోలు చేయాలని కోరుతూ పలువురు గిరిజన సంఘం నేతలు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. గురువారం మండలంలోని గొట్టిపల్లిలో జరిగిన ఆదివాసీల ధర్నాలో భాగంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు, జీసీసీ గిరిజన అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామని చెబుతున్నా నేటికీ గిరిజన ఉత్పత్తులు కొనుగోలు చేయడంలో జీసీసీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జిల్లాలో 12 మండలాల్లో లక్షా 5వేల గిరిజన కుటుంబాలు ఉన్నాయని, వీరంతా పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని అప్పన్న అన్నారు. వీరు పండిం చిన పంటలు గిరిజన కార్పోరేషన్ ద్వారా కొనుగోలు చేయాలని ఆయనతో పాటు గిరిజన కుటుంబాలు డిమాండ్ చేశాయి. గిరిజనుల అభివృద్ధి కోసం పని చేస్తున్న ఐటీడీఏ జోక్యం చేసుకోవాలని ఈ సంద ర్భంగా వారంతా కోరారు. అనంతరం సచివాలయ అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సవర మోహనరావు, సవర జమ్మయ్య, సవర సూర్యారావు, సవర బాగన్న, సవర నాగేష్, నిమ్మక రత్నాలమ్మ పాల్గొన్నారు.

కళావతమ్మ ప్రథమ వర్ధంతి

నివాళులు అర్పించిన కేంద్ర రాష్ట్ర మంత్రులు, కుటుంబ సభ్యులు

కోటబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాతృమూర్తి కింజరాపు కళావతమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడుతో కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, కుటుంబ సభ్యులు నిమ్మాడ ఘాట్‌లో గురువారం ఆమెకు ఘన నివాళులు అర్పించారు. మంత్రి అచ్చెన్నాయుడుతో పాటు ఆయన సోదరులు మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజ రాపు హరివరప్రసాద్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్డీ కింజరాపు ప్రభాకరరావు, దివంగత నేత ఎర్ర న్నాయుడు సతీమణి విజయమ్మ నివాళులర్పించారు. మనవడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు కుటుంబ సభ్యులు ఇక్కడికి చేరుకుని ఆమెతో తమకున్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఇవాళ తామంతా అసాధారణ విజయాలు అందుకునేందుకు కారణం తమ మాతృమూర్తి కళావతమ్మ అని అన్నారు. ఇవాళ కింజరాపు కుటుంబాన్ని నమ్ముకుని వేల కుటుంబాలు ఉన్నాయని, వారికి మేలు చేయ డం, వారి ఉన్నతికి పాటు పడడం తమ ప్రథమ కర్తవ్యమని వెల్లడించారు. ఇలా అందరి విజయాలను చూసి అందరి ఉన్నతిలో భాగమై ఆమె చిరాయువు అని కొనియాడారు. కింజరాపు కుటుంబ సభ్యులు, కూటమి శ్రేణులు చేరుకుని కళావతమ్మకు నివాళులు అర్పించారు. కళావతమ్మకు నివాళులు అర్పించేందుకు జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన ప్రజలు, నిమ్మాడ ఘాట్ వద్దకు చేరుకుని నివాళులు అర్పించారు. కళావతమ్మతో తమకున్న అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు.

పట్టపగలే నిమ్మాడలో చోరీ

కోటబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త

పట్టపగలే గుర్తు తెలియని వ్యక్తులు అదే గ్రామానికి చెందిన శిమ్మ కృష్ణారావు ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. అక్కడకు కూతవేటు దూరంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తల్లి ప్రథమ వర్ధంతి నిర్వహించడం, జనసంద్రం, పోలీస్ పహరా మధ్యలో పట్టపగలే చోరీ జరగడంతో సర్వాత్రా ఉత్కంఠకు గురి చేసింది. 11 గంటల సమయంలో శిమ్మ కృష్ణారావు కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో అదును చూసి చోరీకి పాల్పడడం చర్చనీయాంశమైంది. చోరీలో ఆరున్నర తులాలు అపహరణకు గురైనట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. తాము బయట నుంచి వచ్చే సరికి తాము వేసిన తాళం తీసి ఉందని, ఇంటిలోపలకి వెళ్లి చూడగా బీరువా తాళం తెరిచి ఉండడం, అందులో ఉన్న ఆరున్నర తులాలు బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు లబోదిబోమన్నారు. అక్కడే ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వడంతో దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

ప్రీస్కూల్ పిల్లలకు అవగాహన కల్పించండి

వీరఘట్టం, మార్చి 20 ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాల్లో ఫ్రీ స్కూలు పిల్లలకు కేంద్రాలకు వెళ్లే విధంగా అవగాహన కల్పించాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ అన్నారు. గురువారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ బీ పడాయి బీ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మూడు నుంచి 5 సంవత్సరాల్లోపు ప్రీస్కూల్ పిల్లలు ప్రతిరోజు సక్రమంగా కేంద్రానికి వచ్చే విధంగా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే పోషకాలను వారికి సరైన మార్గంలో అందించే విధంగా చొరవ చూపాలన్నారు. ఎవరు కూడా ఎటువంటి తప్పిదాలకు పోకుండా కేంద్రాలు సక్రమమైన మార్గంలో నడి పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు ఆహ్లాదకరంగా ఉండాలని, కేంద్రాల నిర్వహణలో వీరఘ ట్టం మండలం జిల్లాకే ఆదర్శంగా నిలవాలని ఇందుకు మీరంతా కృషి చేయాలని ఆయన అన్నారు. ఏఓ వెంకటరమణ, సూపర్‌వైజర్లు రాజేశ్వరి, జ్ఞానమ్మతో పాటు 90 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వసపను వదలని గజరాజుల గుంపు

-ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళనలో గ్రామస్తులు -ఏనుగుల గుంపుతో ఫారెస్ట్ అధికారులకు తప్పని తిప్పలు

కొత్తూరు, మార్చి 20 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని వసప గ్రామ శివారున గల అరటి మామిడి తోటలతో పాటు వ్యవసాయ భూముల్లో నాలుగు ఏనుగుల గుంపు గడచిన కొన్ని రోజులుగా తిష్ట వేయడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళనలో గ్రామస్తులు ఉండడంతో పాటు ఏనుగులు సంచరిస్తున్న ప్రదేశాలకు వెళ్లలేని పరిస్థితులు నెలకొని ఉండడంతో రైతులకు ఎంత నష్టం జరిగిందోనన్న ఆలోచనల్లో పడ్డారు. చాలా రోజులు గడుస్తున్నా ఏనుగులు గుంపు గ్రామాన్ని విడిచి పెట్టక తిష్ట వేయడంతో ఫారెస్ట్ అధికారులు తలలు పట్టుకుంటున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. రాత్రనక, పగలనక ఏనుగులు గుంపు కదలికలను నిత్యం ట్రాకర్స్‌తో పర్యవేక్షణ జరుపుతూనే ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు చెబుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఏనుగుల గుంపు తిష్ట వేసిన పరిసర రైతులు అటు వైపు వెళ్లలేకపోవడంతో పాటు వ్యవసాయ పనులు లేక నానా ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. ఇదిలా ఉండగా పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం వస్తుందో లేదోనన్న అనుమానాలు రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఏదీ ఏమైనా ఏనుగుల గుంపు రాకతో పాటు గ్రామ శివారున గల తోటలు, వ్యవసాయ భూముల్లో తిష్ట వేయడం వసప రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని చెప్పక తప్పదు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఫారెస్ట్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏనుగుల గుంపును ఇతర ప్రాంతాలకు తరలించే చర్యలు త్వరగా చేపట్టాలని వసప గ్రామస్తులు కోరుతున్నారు.

మద్యం బాటిళ్లతో వ్యక్తి అరెస్ట్

కవిటి, మార్చి 20 ప్రభాతవార్త

కవిటి మండలంలో చిన కపాసుకుద్ది గ్రామానికి చెందిన కూర్మారావు 22 180 ఎంఎల్ మద్యం బాటిళ్లతో పట్టుబడ్డాడు. కవిటి ఎస్సై వి.రవివర్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తోటపల్లి కాలువ పనులకు నిధులు కేటాయించండి

అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

వీరఘట్టం, మార్చి 20 ప్రభాతవార్త

తోటపల్లి ప్రాజెక్ట్ ఎడమ, కుడి కాలువలకు నిధులను కేటాయించి పనులను పునరుద్ధరించి రైతులను ఆదుకోవాలని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అసెంబ్లీలో గళమెత్తారు. గురువారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మాట్లాడుతూ తోటపల్లి రెగ్యులేటర్ నాగావళి నదిపై ఎడమ ప్రధాన కాలువ మరియు కుడి ప్రధాన కాలువల ద్వారా 64000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడానికి 1908లో ఒక శతాబ్దం క్రితం తోటపల్లి రెగ్యులేటర్ నిర్మించియున్నారని తోటపల్లి బ్యారేజి ప్రాజెక్ట్ ఒక దశాబ్దం క్రిందట మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే నూతనం తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్టును రూ.774.90 కోట్లుకు సవరించిన అంచనా విలువతో మంజూరు చేసి నిర్మాణం కూడా చేసియున్నారని ఆయన సభ దృష్టికి తీసుకు వచ్చారు. మన తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2018 సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లా తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్ యొక్క ప్రస్తుత నాగావళి ఎడమ మరియు కుడి ప్రధాన కాలువ వ్యవస్థను ఆధునీకరించి రూ.195.34 కోట్ల అంచనా విలువతో పనులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే సదరు పనిని మాత్రం 23% మేరకే చేయడం జరిగిందని ఆయన సభలో వెల్లడించారు. మొత్తం 41 కోట్ల రూపాయల బిల్లు విడుదల కాగా, 18 కోట్ల రూపాయలు విడుదల కావల్సియున్నదని అన్నారు. రైతులను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాకుడు, జలవనరుల శాఖమంత్రి చొరవ చూపి ఎస్ఎస్ఆర్ రేట్లు ప్రకారం నిధులను కేటాయించి తోటపల్లి ఆధునీకరణ పనులను తిరిగి ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలా అయితే ఈ ప్రాంతంలో పంటలు పుష్కలంగా పండి రైతులు సుభిక్షంగా ఉంటారని జయకృష్ణ విన్నవించారు.

మూడు రెట్లు వృద్ధి నమోదు

టెక్కలి, మార్చి 20 ప్రభాతవార్త

భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఫ్యాషన్ వినియోగాన్ని ప్రదర్శించే పరివర్తనాపరమైన వృద్ధి నమూనాలను తెలియజేస్తూ జెన్ జెడ్ కోసం భరతదేశపు మొదటి ప్రత్యేకమైన డిజిటల్ ఫ్యాషన్‌గా 2023లో ప్రారంభించబడిన ఈ వినూత్నమైన స్టోర్ ఫ్రంట్ జెన్ జెడ్ కస్టమర్లలో మూడు రెట్లు పెంపుదలకు ప్రేరకంగా నిలిచింది. టియర్ టు పట్టణాల ఉంచి గణనీయమైన నాలుగురెట్లు పెరుగుదలను సూచించింది. అమెజాన్ ఫ్యాషన్ తమ నెక్స్ట్ జెన్ కోసం గొప్ప మైలు రైళ్లను వెల్లడించింది.

అవుట్‌లెట్ ప్రారంభం

ఎచ్చెర్ల, మార్చి 20 ప్రభాతవార్త

భారతదేశపు ప్రముఖ ప్రైవేటు రంగం డెయిరీ కంపెనీ హాట్సన్ అగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్ నేడు భీమవరంలో 4000 బీ హాప్ డైలీ అవుట్‌లెట్‌ను ప్రారంభించింది. వినియోగదారులకు నేరుగా ఉన్నతమైన నాణ్యత, తాజాదనం గల డెయిరీ ఉత్పత్తులను అందజేయడం లక్ష్యంగా అవుట్‌లెట్‌ను ఏర్పాటు చేశామని హాట్సన్ అగ్రో ప్రొడక్ట్స్ ప్రతినిధి ఆర్.జి.చంద్రమోహన్ చెప్పారు. హెచ్ఎపి డైలీ ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్ కంపెనీ రీటైల్ విస్తరణ వ్యూహంలో భాగంగా ఉందన్నారు. అరుణ్ ఐస్ క్రీమ్‌లు, ఆరోక్య, హనోబర్ సహా విస్తృతశ్రేణి బ్రాండ్స్‌ను అందిస్తుందన్నారు. ఈ స్టోర్స్ ఐస్‌క్రీమ్‌లు, తాజా పాలు, పెరుగు, మజ్జిగ, పన్నీర్, యోగర్ట్, చాకొలెట్స్, జ్యూసెస్, వెన్న ఇంకా ఎన్నింటినో విక్రయిస్తుందన్నారు.

అసంపూర్తిగా గృహనిర్మాణాలకు అదనపు నిధులు

ఆముదాలవలస, మార్చి 20 ప్రభాతవార్త

గృహనిర్మాణాలు జరిపి మధ్యలో నిలిపి వేసిన అసంపూర్తి నిర్మాణాలకు ప్రభుత్వం అదనపు నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పీఎంఏవై అర్బన్, బిఎల్‌సి వారికి పీఎం గ్రామీణ్, పీఎం జనం పథకాల ద్వారా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే సగం నిర్మాణమై పూర్తి కాని గృహానికి ఎస్సీ, బీసీ వర్గాలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు, పివిజిటి సవర వర్గాలకు లక్ష రూపాయలు అదనపు నిదులను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ స్కీమ్‌లో స్లాబ్ వరకు నిర్మాణం జరిగి అసంపూర్తిగా ఉన్నవాటికి ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకుని ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు.

వార్డుల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు

సీసీ రోడ్లు శంకుస్థాపనలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత

ఆముదాలవలస, మార్చి 20 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 9, 10 వార్డుల్లో 15వ ఫైనాన్స్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు పనులు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వార్డులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సీసీ రోడ్లు, మురుగు కాలువలు లేని ప్రాంతాలను గుర్తించి సత్వరమే నిర్మాణాలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. వార్డుల్లో మౌళిక సదుపాయాలు కల్పించకపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ ఏపీఎస్ జాన్సన్, టీడీపీ నాయకులు సంపతిరావు మురళి, తంగి గురయ్య, నాగళ్ల మురళి, బీవీ రమణమూర్తి, గురుగుబెల్లి మురళి, బమ్మిడి రాజేంద్ర, పీవీకే రాజు, అన్నేపు కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బార్ అధ్యక్షుడుగా శ్రీనివాస్

కోటబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త

కోటబొమ్మాళి జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా లఖినేని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం స్థానిక జూనియర్ సివిల్‌కోర్టులో బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో జనరల్ సెక్రటరీగా ఉప్పాడ తిరుమలరావు, ఉపాధ్యక్షుడుగా సంపతిరావు తిరుపతిరావు, సహాయ కార్యదర్శిగా కె.వెంకటరావు, ట్రెజరర్ బమ్మిడి ధర్మారావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా సీనియర్ న్యాయవాది ఎండ వెంకటరావు వ్యవహరించారు. బార్ అధ్యక్షుడుగా శ్రీనివాసరావు ఐదోసారి ఎన్నిక కావడంతో న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

రసాయన ఎరువులు వల్ల భూసారం, దిగుబడి తగ్గుతుంది

కోటబొమ్మాళి, మార్చి 20 ప్రభాతవార్త

గత 30 సంవత్సరాలుగా రసాయన ఎరువులు క్రిమి సంహారక పురుగు మందుల వినియోగం వల్ల మండలంలో భూసారం క్రమేపి తగ్గుతూ దిగుబడులు కూడా తగ్గుతుండడం గమనించడం జరిగిందని ప్రకృతి వ్యవసాయ నిపుణులు ఆర్ఎల్‌డి ప్రకాష్ అన్నారు. గురువారం స్థానిక మండల మమిళ సమాఖ్య భవనంలో ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడొస్తున్న ప్రకృతి వైపరీత్యాలకు మరియు రాబోవు ప్రకృతి విపత్తులను నివారించుటకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పీఎండిఎస్ అనగా ఋతుపవనాలు రాక ముందే పొలాల్లో నవధాన్యాలు ఎకరానికి పన్నెండు కేజీలు వేసుకుని 30 నుంచి 40 రోజుల తర్వాత రోటావీటర్‌తో దుక్కి దున్నుకోవడం ద్వారా నేలలో స్థూల సూక్ష్మ పోషకాలు వృద్ధి చెంది తర్వాత వేసుకునే ప్రధాన పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ నిపుణులు హేమసుందర్, శ్రీకాకుళం జిల్లా డీపీఎం రేవతి, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త

మహిళల రక్షణ కవచం శక్తి యాప్‌పై అవగాహన సదస్సు

నరసన్నపేట, మార్చి 20 ప్రభాతవార్త

మహిళలకు రక్షణ కోసం శక్తియాప్ ఉపయోగపడుతుందని ఎస్సై వి.బాలకృష్ణ అన్నారు. స్థానిక ఎల్వీఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం విద్యార్థులకు శక్తియాప్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు ఆపద కాలంలో అత్యవసర సహాయం అందించేందుకు శక్తియాప్ కీలకంగా పని చేస్తుందని తెలిపారు. శక్తియాప్ డౌన్‌లోడ్ చేసుకుని మూడుసార్లు మొబైల్ షేక్ చేసినట్లయితే ఆ కంప్లైంట్ రిజిస్టర్ అయి పోలీసులు ఆరు నుంచి తొమ్మిది నిమిషాల్లో వచ్చి వారి సమస్యని పరిష్కరించబడుతుందని చెప్పారు. ఈ శక్తియాప్ ప్రతి ఒక్క మహిళ తన మొబైల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు. మహిళలు అత్యవసర పరిస్థితిలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే కంప్లైంట్ చేయవచ్చునని విద్యార్థులకు వివరించారు. ఈ శక్తియాప్‌లో 13 రకాల ఫీచర్స్ ఉన్నాయని ఈ సేవలన్నీ మహిళలకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రసాదరావు, డి.కోటేశ్వరరావు, వై.రాంబాబు, ఎన్ఎస్ఎస్ పీఓ పి.మోహనరావు, కానిస్టేబుల్ ప్రసాద్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

సోంపేట, మార్చి 20 ప్రభాతవార్త

సోంపేట మండలంలో వెనుకబడిన తరగతులు వారికి 50శాతం సబ్సిడీతో లోన్లు కొరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ సి.హెచ్.ఈశ్వరమ్మ తెలిపారు. ఇందులో జనరల్ యూనిట్లు 108, జనరల్ మెడికల్ షాపులు 2, ఎకానమీ వీకర్ సెక్షన్ 1, కాపు కార్పోరేషన్ 4, మొత్తం 115 యూనిట్లుకు గాను ధరఖాస్తులు స్క్రూట్నీ మార్చి 25, ధరఖాస్తులు తిరస్కరణ ఏప్రిల్ 2, అర్హులైన అప్లికేషన్ నిర్ధారణ జాబితా ఆన్‌లైన్ ద్వారా ఏప్రిల్ 5, తుది అప్లికేషన్ నిర్ధారణ జాబితా ఏప్రిల్ 11, అప్లికేషన్ బ్యాంక్ సబ్సిడీ ఏప్రిల్ 19, వీటిని ధరఖాస్తు చేయడానికి చివరి తేది మార్చి 22. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా సంబంధిత సచివాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని సోంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సిహెచ్.ఈశ్వరమ్మ తెలిపారు.

ఆశీళ్ల వేలంపాటలు వాయిదా

ఇచ్ఛాపురం, మార్చి 20 ప్రభాతవార్త

వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను మున్సిపాలిటీ, డైలీ మార్కెట్‌లలో వీధిగుత్త, బజారుగుత్త ఆశీళ్ల వేలం పాటలకు నిర్వహించిన వేలంపాటలు వాయిదా పడ్డాయి. మూడేళ్ల సరాసరితో కమిషనర్ ఎన్.రమేష్ 23లక్షల రూపాయలతో వేలం పాటను ప్రకటించారు. అయితే గత ఏడాది దుకాణదారులు సరిగా చెల్లించలేదని ఆశీళ్ల వసూళ్లకు మున్సిపల్ సిబ్బంది సహకరించడం లేదని పాటదారులు ఫిర్యాదు చేశారు. తాము బలవంతంగా వసూలు చేస్తే ధర్నాలకు దిగుతున్నారని అన్నారు. గత ఏడాది పాట మొత్తం చెల్లించినప్పటికీ 18శాతం జిఎస్‌టి చెల్లించాలని నోటీసు ఇవ్వడం దారుణమని అన్నారు. అలాగే ప్రస్తుత ఏడాది కూడా 18శాతం జిఎస్‌టి విధించడంతో తాము వసూలు చేయలేమని చేతులెత్తేశారు. డైలీ మార్కెట్‌లో వాచ్‌మెన్ పోస్టు లేనప్పటికీ 2.40లక్షల రూపాయలు వాచ్‌మెన్ జీతాల పేరుతో వసూలు చేస్తున్నారని అన్నారు. తీవ్ర వాదోపాల మధ్య కమిషనర్ రమేష్ ఈ నెల 25కు వాయిదా వేశారు. వాస్తవానికి ఉదయమే పాటలు జరగాల్సి ఉండగా కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉండడంతో మధ్యాహ్నం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసపల్ మేనేజర్ యాదం అప్పలస్వామి, ఆర్ఐ పటాన మోహన్, పాల్గొన్నారు.

యోగా పోటీల్లో శ్రీకాంత్ మహంతి ప్రతిభ

ఇచ్ఛాపురం, మార్చి 20 ప్రభాతవార్త

ఈ ఏడాది ఫిబ్రవరి 13 నుంచి 16 వరకు కేరళ తిరువంతపురంలో జరిగిన జాతీయస్థాయి యోగా పోటీల్లో ఇచ్ఛాపురంనకు చెందిన యోగా గురువు శ్రీకాంత్ మహంతి 18 నుంచి 35 వయస్సు గల సీనియర్ విభాగంలో జాతీయస్థాయిలో బహుమతి సాధించారు. యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 49వ సీనియర్ నేషనల్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో భాగంగా కేరళ యోగా అసోసియేషన్ ఈ పోటీలను నిర్వహించింది. అలాగే పాండిచ్చేరిలో జనవరి 4 నుంచి 7 మధ్యలో జరిగిన 26 నుంచి 35 ఏళ్ల వయస్సు విభాగంలో అంతర్జాతీయ యోగా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి మెరిట్ సర్టిఫికేట్ పొందారు. ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ వద్దకు తీసుకు వెళ్లి పరిచయం చేశారు.

అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల పాటు శిక్షణ

ఇచ్ఛాపురం, మార్చి 20 ప్రభాతవార్త

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల పాటు పోషణ భి-పడాయి భి అనే కార్యక్రమంలో భాగంగా 257 మంది కార్యకర్తలకు మూడు రోజుల పాటు శిక్షణ ప్రారంభించారు. ఇచ్ఛాపురం, కవిటి మరియు మున్సిపాలిటీ కార్యకర్తలకు శిక్షణ అందించారు. శిక్షణ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ వి.శంకరరావు ప్రారంభించారు. జాతీయ విద్యావిధానాన్ని నిపుణ్ భరత్ వివరించారు. నవచేతన, ఆధార్‌శీల వంటి కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి, సూపర్‌వైజర్లు సుజాత, నీలవేణి, లక్ష్మి, కృష్ణవేణి, పల్లవి, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ప్ర

21- 3pg 9 cheli.qxd:21- 3pg 9 cheli.qxd 1/1/02 6:38 AM Page 1

విశ్వ రహస్యాలను ఛేదిస్తూ..

చిన్నారుల్లో సైన్స్‌పై ఉండే ఆసక్తికి తల్లిదండ్రులు పిల్లలకు సైన్స్ పట్ల ఆసక్తిని ప్రోత్సహిస్తే గొప్ప ఫలితాలు. వాళ్ళు వస్తారు. అందుకే చుక్కలు దాటి కనపడని విశ్వ రహస్యాలను ఛేదిస్తున్న ఖగోళ శాస్త్రవేత్త, తెవాలి అమ్మాయి పక్కా రాగదీపిక ప్రయాణం కంటికి కనిపించే ప్రయాణం.

నేను ఇంజినీరింగ్ చేయను... పదో తరగతిలోనే సైంటిస్ట్ కావాలనే లక్ష్యం చెప్పాను కానీ మా అమ్మ కాదనలేదు. తండ్రి రాజగోపాల్ కేంద్ర ప్రభుత్వ సివిల్ ఇంజనీర్, తల్లి కనకదుర్గ వీణా విద్వాంసు రాలు. నా లక్ష్యాన్ని చేరుకోవడానికి సాధ్యమైన మార్గాలను వెతకడం ప్రారంభించిన మా నాన్న నన్ను ఢిల్లీకి బదిలీ చేశారు. అక్కడ ఖివిద్యామందిర్ క్లాసెస్‌ఖి అనే శిక్షణా సంస్థ ఉండేది. ఇంటర్మీడియట్ స్కూల్లో పక్క కాలేజీకి వెళుతున్నప్పుడు, నేను ఆదివారాలు ఆ క్లాసులకు వెళ్లేదాన్ని, వారు భావన డైరీలో పాఠాలు చెప్పేవారు. 2007లో, సైన్స్ పరిశోధనలను ప్రోత్సహించేందుకు కేంద్రం WEST (నేషనల్ ఎంట్రన్స్ స్క్రీనింగ్ టెస్ట్)ను ప్రవేశపెట్టింది. అది రాసి శాంతినికేతన్ లో ఇంటిగ్రేటెడ్ MC చేయడానికి 2010లో సీటు సంపాదించాను. ఫిజిక్స్ మేజర్, మ్యాథ్స్, కెమిస్ట్రీ, బయాలజీ మైనర్ సబ్జెక్టులు

సైన్స్‌పైన ఆసక్తి ఎందుకంటే...!

మా నాన్న అహ్మదాబాద్‌లోని ఇస్రో సెంటర్‌లో డిప్యూటేషన్‌పై పనిచేశారు. అక్కడ ఐదు తరగతులు చదివాను. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు నిర్వహించిన 'యంగ్ సైంటిస్ట్' కార్యక్రమంలో చేరి, ఆదివారాల్లో దూరదర్శన్‌లో సైన్స్ ప్రయోగాలు చూసేవాడిని. ఇదంతా సైన్స్‌కు దారితీస్తే.. న్యూటన్ చలన నియమాలు భౌతికశాస్త్రంపై ఆసక్తిని కలిగించాయి. గెలాక్సీలు ఒకదానికొకటి దూరమవుతున్నాయని, విశ్వం విస్తరిస్తున్నదని చెప్పిన భౌతిక శాస్త్రవేత్తలకు 2011లో నోబెల్ బహుమతి లభించింది. అప్పటి నుంచి విశ్వం గురించి పరిశోధించాలనుకున్నా. శాంతినికేతన్‌లో ప్రతినెలా రూ.5 వేలు స్కాలర్‌సిప్‌తోపాటు, ఏటా పరిశోధించాలనుకున్నా. శాంతినికేతన్‌లో ప్రతినెలా రూ.5వేల స్కాలర్‌షిప్‌తోపాటు ఏటా పరిశోధనకు రూ.20 వేల గ్రాంటు వచ్చేది. అక్కడ చదువుతూ టిఐఎఫ్‌ఆర్ బాంబే, పిఎల్‌ఆర్ అహ్మదాబాద్, ఆరిస్ నైనీతాల్‌లలో ఏటా వేసవిలో ఇంటర్న్‌షిప్‌లు చేసేదాన్ని. చివరి ఏడాది బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజికన్స్‌లో 'సన్‌స్పాట్స్'పైన పరిశోధనలు చేశా. మొదటిసారి పేపర్ ప్రచురితమైంది అప్పుడే జర్మనీలో మాక్స్‌ప్లాంక్ ఇన్‌స్టిటూట్యట్ ఆఫ్ సోలార్ సిస్టమ్స్‌లో మూడు నెలల ఇంటర్న్‌షిప్ చేశా.

ఎన్నో ప్రయోజనాలు నేను యునైటెడ్ స్టేట్స్‌లోని అరిజోనా విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి లో చేరాను. మూడవ సంవత్సరంలో యుకెలో జరిగిన ఒక సమావేశానికి హాజరైతే బ్లాక్ హోల్స్ మరియు డ్వార్ఫ్ గెలాక్సీల ఉనికిపై మంచి చర్చ జరిగింది. అదనంగా ఆ దశలో పిహెచ్‌డి పూర్తి చేయడానికి మరింత సమయం ఉంటే, పరిశోధన చేస్తానని గైడ్‌ను అడిగాడు. ఇది 5000 ఫైబర్ ఆప్టిక్ కెమెరాలతో ఒకేసారి 5000 గెలాక్సీల చిత్రాలను తీస్తుంది. మరుగుజ్జు గెలాక్సీలలో దాదాపు 500 బ్లాక్ హోల్స్ ఉన్నాయని అప్పటి వరకు భావించారు. కానీ 2500 ఉంటుందని నా నేతృత్వంలోని బృందం గుర్తించింది. ప్రాజెక్ట్ 2023లో పూర్తయినప్పటికీ, మేము నిశితంగా పరిశీలించి డిసెంబర్ 2024లో వివరాలను వెల్లడిస్తాము. దాంతో ఈ ఏడాది జనవరిలో ఆస్ట్రోఫిజికల్ జర్నల్‌లో మా పరిశోధనా పత్రం ప్రచురితమైంది. నేను ప్రస్తుతం యూనివర్శిటీ ఆఫ్ యుటాలో పోస్ట్డాక్టరల్ పరిశోధకురాలిని. "గెలాక్సీలు, బ్లాక్‌హోల్స్ ఎలా వ్యాపినత అవుతుంది అనే పరిశోధనలు, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉన్నాయా లేదా అనేది దైనందిన జీవితంలో ఖగోళ శాస్త్ర ఆవిష్కరణలు ఉపయోగపడతాయి. ప్రతి సంవత్సరం నేను డిసెంబర్ మరియు జనవరి నెలల్లో భారతదేశంలో ఉంటాను. సంక్రాంతి నాడు అమ్మతో కలిసి బొమ్మలు వేస్తాం. ఒక అభిరుచిగా, మీరు పజిల్స్ చేస్తారు, మీరు బోర్డ్ గేమ్స్ ఆడతారు. నాకు ప్రయాణాలు అంటే ఇష్టం. నేను నా తల్లిదండ్రులతో కలిసి విహారయాత్రలకు వెళ్తాను. నన్ను సంప్రదించే భారతీయ విద్యార్థులకు నేను మార్గనిర్దేశం చేస్తాను. అతను భారతదేశానికి తిరిగి వచ్చి విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ స్థిరపడతా. ▯

పిల్లల భవిష్యత్తుకు ప్రాజెక్టులు పునాది

ఆ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఒక ఉపాధ్యాయుడు... నేను వచ్చినట్లు వ్యవహరించరు, నేను వెళ్లను. పిల్లలకు ఆటల ద్వారా పాఠాలు చెబుతారు. ప్రాజెక్టులతో భవిష్యత్తుకు గట్టి పునాది వేస్తారు. ఉపాధ్యాయుడు సిహెచ్. ఉషారాణి. ఆ వివరాలు ఆమె మాటల్లోనే... 2018లో బొబ్బిలిలో జరిగిన 'జన్మభూమి' కార్యక్రమంలో మా స్కూల్ స్టూడెంట్ 'బాగా మాట్లాడాడు'. మీరు పెద్దయ్యాక ఏమవుతారు?"అని ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించగా.. "డాక్టర్" అంటూ సీఎం తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసి.. ఎంతో గర్వంగా ఉంది అని రాశారు. నేనప్పుడు చాలా సంతోషపడ్డా. ఆ పాప మాత్రమే కాదు, మా పాఠశాలలో పిల్లలందరూ అలగే చురుగ్గా, లక్ష్యంపైన స్పష్టతతో ఉంటారు. వాళ్లని నా సొంత పిల్లలుగానే భావించి పాఠాలు చెబుతాను. వాళ్ల ఆలోచనల్ని తెలుసుకుని లక్ష్యాలు నిర్దేశించుకునేలా మార్గనిర్దేశం చేస్తారు. జబ్బిలి మధు పిరికి, తండ్రి వీరాచారి, తల్లి లక్ష్మి 2000లో ఉద్యోగంలో చేరారు. పట్టణంలోని శ్రీవేణుగోపాల ప్రాథమిక పాఠశాలలో 12 ఏళ్లుగా పనిచేస్తున్నాడు. 2004లో ఒక అబ్బాయి పుట్టాడు. ఏడాదిగా కిడ్నీ సంబంధిత సమస్య ఉందని తెలిసి తట్టుకోలేక ఆ డిప్రెషన్ నుంచి బయటపడేందుకు స్కూల్ టీచర్‌గా పని చేస్తూ వారికి శిక్షణ ఇచ్చింది. పుస్తకాలకే పరిమితం కాకుండా బొమ్మలు, ప్రాజెక్టులు, పాటలు, పిల్లలకు అర్థమయ్యేలా పెయింటింగ్, కెరీర్ ఆలోచనలు, సీడ్ పేర్లతో సబ్జెక్ట్ బోధిస్తారు. వివిధ రంగాలకు చెందిన వారిని పాఠశాలకు ఆహ్వానించి వారి అనుభవాలను పంచుకుంటారు. దీంతో పిల్లలకు ఆయా వృత్తులపై అవగాహన కలుగుతుంది.

ప్రత్యేక వెబ్‌సైట్... కరోనా వైరస్ సమయంలో వాట్సప్ గ్రూపుల ద్వారా పిల్లలకు హోం వర్క్ ఇస్తున్నారని ఆ సమయంలో తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. నేను వారి దృష్టిని ఫోన్ నుండి మళ్లించాలనుకుంటున్నాను. గేమ్ డిజైనింగ్ పై అవగాహన ఉన్న మా అబ్బాయి. నేను సహా యంతో ఆన్ లైన్ గేమ్‌లను తయారు చేయ డానికి ముందు, క్రికెట్‌కు సంబంధించిన పదాలతో విభిన్నమైన గేమ్‌ను తయారు చేసాను. దానికి మంచి ఆదరణ లభించింది. క్రమంగా ఇంగ్లీషు, గణితం, సైన్స్, తెలుగు పాఠ్యాంశాలతో కూడిన ఆటలను అభివృద్ధి చేశాం. వీటిని ఆడటం ద్వారా విద్యార్థులు ట్రయల్ మరియు ఎర్రర్ ద్వారా నేర్చుకుంటారు. ఆ తర్వాత 'మైస్మార్ట్‌క్లాస్' వెబ్‌సైట్‌ని ప్రారంభించి, అందులో అన్ని ఆటలు వేసి, దానికి విదేశాల నుంచి వ్యూస్ వస్తున్నట్లు చూశాడు రంజన్. విజయనగరం డైట్ విద్యార్థులు టీచింగ్ ప్రాక్టీస్ కోసం ఈ వెబ్‌సైట్‌ను చూస్తున్నారని తెలిసి సంతోషిస్తున్నాను. విదేశాల్లోని డిజిటల్ కంటెంట్ తప్పించుకుని పిల్లలకు చూపుతుంది. ఈ విషయంలో మానవ వనరుల శాఖ నుంచి కూడా ప్రశంసలు అందాయి. ఎన్నారైలు నుంచి ప్రశంసలు కూడా అందుకున్నారు రాష్ట్ర రిసోర్స్ పర్సన్ 2001లో సైన్స్ పాఠ్య పుస్తకాలు రాశా రని, ఎన్ఆర్ఐ శివరామ కృష్ణ, వాసవి రూ.50 వేలు పుస్తకాలు అందించారని, 302లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైనప్పుడు లైబ్రరీని ఏర్పాటు చేశామన్నారు. సంఘం (లేవా) నుంచి ఆతి థ్యం అందుకోవడం వల్ల పిల్లల హాజరు పెరిగింది. చదువులో చాలా మెరుగు పడ్డారు. జీవితంలో సంతో షం తప్ప దుఃఖం లేదిప్పుడు! ▯

వారి అందం వెనుక చిట్కాలు

నల్లని వెంట్రుకలతో చిక్కటి వెంట్రుకలు, పాలు పెరుగు లాంటి మృదువైన చర్మం, కలువ లాంటి పెద్ద కళ్లు.. అరేబియా లేడీ అందాన్ని వర్ణించడానికి పదాలు సరిపోవంటే అతిశయోక్తి కాదు. మరి, వారికి అంత అందం ఎలా వచ్చింది? అదంతా సహజసిద్ధమైన పదార్థాల పుణ్యమే అంటున్నారు మీరు, ఆ రహస్యాలు ఏంటో తెలుసుకుందాం

అవకాడో.... సాలార్‌లో అవకాడోను పాస్ డిస్‌గా వాడే అలవాటు మనకు ఉంది, కానీ అరేబియన్‌లు కూడా అందం సంరక్షణలో భాగం చేసుకుంటారు. అవకాడో గుజ్జులో తేనె,

నిమ్మరసం, కొద్దిగా కొబ్బరినూనె కలిపి రాసుకుంటే చర్మం మృదువుగా మారుతుంది. అవకాడో నూనెతో మసాజ్ చేస్తే ఫలితం ఉంటుంది.

అర్గన్ నూనె..... అరేబియన్ల అందం పోషణలో అర్గాన్ నూనెకు చాలా ముఖ్యమైన స్థానం ఉంది. స్కాల్ప్ నుండి గోళ్ళ వరకు ప్రతి బ్యూటీ ట్రీట్‌మెంట్‌లో భాగంగా దీనిని ఉపయోగించేందుకు ఇష్టపడతారు. అర్గాన్ ఆయిల్ తరచుగా జుట్టు, చర్మం మరియు గోళ్లను ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగిస్తారు. అరేబియా ఒంటెల వెంట్రుకలు, కనుబొమ్మలు మరియు వెంట్రు కలు దట్టంగా పెరగడానికి వారు ఈ నూనెను ఉపయోగిస్తారు. పరిష్కారం చర్మం పొడిబారకుండా నిరోధించడానికి తేనె ఉపయోగపడుతుంది.

తేనె..చర్మాన్ని బిగుతుగా మరియు కాంతివంతంగా చేస్తుంది. అరేబియా తేనెటీగలు కూరగాయల రసంలో తేనె కలిపి ముఖానికి ప్యాక్ వేసుకుంటే! దీని వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. అరేబియన్ బామలు కీరదోస రసంలో తేనెను కలిపి ముఖానికి ప్యాక్‌లా వేసుకుంటారట! దీనివల్ల చర్మం కాంతులీనుతుందంటున్నారీ ముద్దుగుమ్మలు.

గుడ్డు వెరీ గుడ్డు ... గుడ్డులోని తెల్లసొన చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. అలాగే గుడ్డుతో హెయిర్ ప్యాక్ చేయడం వల్ల హెయిర్ ఫోలికల్స్ ఆరోగ్యంగా ఉంటాయి. అయితే, అరేబియా మహిళలు తమ జుట్టును ప్యాక్ చేయడానికి గుడ్లు, కొబ్బరి నూనె మరియు నువ్వుల నూనెను ఉపయోగిస్తారు. దీని వల్ల ఫోలికల్స్ దృఢంగా మారి వెంట్రుకలు వేగంగా పెరుగుతాయి.

కెఫిర్ ... టర్కీ మరియు అరబ్బుల మాదిరిగానే, వారు తమ అందం కోసం కేఫీర్‌ను తయారు చేస్తారు. వారు పెరుగును ఉపయోగిస్తారు. ఈ క్రమంలో, టర్కీలు ఆహారంగా తీసుకుంటాయి. అరేబియన్లు దీనిని ఆహారంతో పాటు జుట్టు మరియు చర్మం పాచెస్ కోసం ఉపయోగిస్తారు. కేఫీర్‌కు ప్రత్యామ్నాయంగా, మనకు అందుబాటులో ఉన్న పులియబెట్టిన పెరుగును ఉపయోగించవచ్చు.

కలబంద గుజ్జులో పసుపు, అర్గాన్ ఆయిల్ కలిపి చర్మానికి రాసుకుంటే మొటిమలు, మచ్చలు తగ్గి చర్మం మెరుస్తుంది. వయసు పెరిగినా చెరిగిపోని అరబిక్ బీమత్స్ చర్మం అందాల రహస్యం ఇదే! ▯

ఆయుష్షు పెంచే స్నేహితులు

కొంత మంది"స్నేహమే ప్రాణం, స్నేహమే శాశ్వతం" అని పాడటమే కాకుండా దాన్ని కచ్చితంగా పాటిస్తారు. అలాంటి వారు నిజంగా అదృష్టవంతులు. కొన్ని అధ్యయనాలను విశ్లేషించిన తర్వాత, స్నేహితులకు ప్రాధాన్యత ఇచ్చే వారి ఆయుర్దాయం 30 శాతం ఎక్కువగా ఉందని వారు కనుగొన్నారు. అదే సమయంలో, అధిక బరువు, ఒకే జీవులలో వ్యాయామం లేకపోవడం. ఆల్కహాల్ ఓవర్ డోస్ వంటి లక్షణాలు ఉన్నాయి. ఫలితంగా ఆందోళన, ఒత్తిడి, మతిమరుపు, మతిమరుపు... మరెన్నో. వీటికి తోడు స్నేహితుల సంఖ్యే కాదు, కష్టకాలంలో సన్నిహితంగా ఉండే వారి వల్ల కూడా గుండె ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుంది. స్నేహితులు మీ పక్కన ఉంటే ఎలాంటి కష్టాల్లోనైనా మీకు అండగా నిలుస్తారు. మీకు నీరసంగా అనిపిస్తే, మీరు వైద్యుడిని సంప్రదించమని సలహా ఇస్తారు. కష్ట సమయాల్లో ఓదార్పునిస్తారు, అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే, ఆఫీసు నుంచి ఇంటికి రావడానికి ఆలస్యమైతే మీ పిల్లలను చూసుకుంటారు. ఒంటరి జీవితం తీవ్రమైన సమస్యగా ఆమె గుర్తించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివారణ దిశగా పని చేసేందుకు 'సామాజిక' కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ ప్రకారం, అన్ని వయస్సుల మరియు ప్రాంతాల ప్రజలు ఒంటరితనాన్ని ఎదుర్కొంటున్నారు. 25 శాతం మంది పెద్దలు మరియు 10 శాతం మంది టీనేజర్లలో ఈ సమస్య ఉంది. పాఠశాలలు, కార్యాలయాలు మరియు నివాస ప్రాంతాలు నాలుగు కలిసే కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సంస్థ సూచిస్తుంది. ▯

ఛాతీ పరిమాణం పెరగాలంటే..

వక్షోజాల ఆకృతి అమ్మాయిల అందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. అయితే ఛాతీ పరిమాణం తక్కువగా ఉన్న అమ్మాయిలు ఆత్మన్యూనతకు గురవుతుంటారు. ఇలాంటి వారు సంపూర్ణ పోషకాహారం తీసుకోవడంతోపాటు కొన్ని వ్యాయామాల్ని రోజువారీ జీవనశైలిలో భాగం చేస కోవడం వల్ల సహజసిద్ధం గానే ఛాతీ పరిమాణాన్ని పెంచుకోవచనచంటున్నారు నిపుణులు.

ఈ వ్యాయామాలు ..

- వాల్ ప్రెస్‌లు పుష్‌అప్‌లు, వీటిని చేతులు గోడకు తాకేలా చేస్తారు
- ఆర్మ్ సర్కిల్స్ చేతులు చాచి తిప్పబడతాయి!! చేతులు చాచి చప్పట్లు కొడుతూ సాయుధ ప్రెస్‌ను ముందుకు తీసుకురావడం
- ప్రార్థన భంగిమ చేతులు కలిపి మరియు ముందు చాచి, ఆపై వంగి
- క్షితిజసమాంతర వెస్ట్ ప్రెస్ రెండు చేతులను మోచేతుల వద్ద వంచి పైకి లేపండి. ఇప్పుడు, తాడును కదుపుతున్నప్పుడు, ఈ రెండు చేతులను ముందుకు తీసుకురండి మరియు వాటిని తిరిగి కలపండి. ఛాతీ ప్రెస్ ఎక్స్‌టెన్షన్‌లు పడుకుని డంబెల్స్‌ని ఎత్తడం. ఈ వ్యాయామాలన్నీ ఛాతీ కండరాలను బలంగా చేస్తాయి. ఛాతీ పెద్దదిగా కనిపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

పరిమాణం ముఖ్యం! స్తనాల సైజును పెంచుకోవాలంటే మరీ బిగుతుగా ఉండే బ్రాలను ఎంచుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి వీటికి బదులు మీ రొమ్ముల సైజును బట్టి సరైన సైజు బ్రాని ఎంచుకోవాలి. ఈ క్రమంలో నిపుణుల సలహాలు పాటించడం మంచిది. అలాగే రోజుకు ఒకసారి రొమ్ములను మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడి పునరుత్పత్తి హార్మోన్లు ఉత్తేజిత మవుతాయి. ఛాతీ పెద్దదిగా కనిపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కొందరు వ్యక్తులు సహజంగా రొమ్ము పరిమాణాన్ని పెంచడానికి విటమిన్ సప్లిమెంట్లను ఉపయోగించాలనుకుంటున్నారు. అలాంటి వారు సొంతంగా కాకుండా నిపుణుల సలహా మేరకు వాటిని ఉపయోగించాలి. ▯

అశ్వమేధం.. నిధుల సేకరణ

కురుక్షేత్ర యుద్ధానంతరం పరిపాలనా బాధ్యతలు చేపట్టిన ధర్మరాజు తన బంధువులను కోల్పోయాడని అశాంతి నెలకొంది. అది గమనించిన వ్యాసమహర్షి అశ్వమేధ యాగం చేయమని సూచించడమే కాకుండా యాగ సంస్కారాలను కూడా వివరించాడు. అందుకు కావాల్సిన నిధుల విషయానికి వస్తే.. ఉన్న డబ్బులన్నీ ఖర్చయ్యాయి. ప్రపంచమంతా వెతికినా.. చిల్లిగవ్వ లేదు అన్నారు. భీముడు. షోడశ రాజులలో ఒకరైన మరుత్తు హిమవత్పర్వతం మీద ఒక యజ్ఞం చేసి బ్రాహ్మణులకు దానమివ్వగా మిగిలిం దక్కడే వదిలేసినట్లు గతంలో వ్యాసమహర్షి చెప్పిన సంగతి వారికి గుర్తొచ్చింది. అంతే ధర్మరాజులో ఉత్సాహం ప్రవేశించింది. యాగం చేసేందుకు ధృతరాష్ట్రుడు, కుంతీదేవిల అనుమతి అడిగాడు. వారి సమ్మతితో అనేకమంది మిత్ర రాజులు, వీరులు తోడురాగా హిమవత్పర్వతం చేరి వ్యాసుడి కోసం ప్రార్థించాడు. వ్యాసుడు ప్రత్యక్షమై వారికో ప్రదేశం చూపించి మహాశివుడు, కుబేరుడు, మణిభద్రుడు, యక్షులు, ప్రమథగనాలు, సమస్త భూతాలను ఆవాహభన చేసి పూజించమన్నాడు. తర్వాత , వ్యాసుడవి ఆదేశం మేరకు ఒకచోట మహాబలాఢ్యులైన సేవకులు తవ్వడం ప్రారంభిం చారు. కొంత సేపటికి నిధులు బయటపడ్డాయి. ఆ బంగారు కాంతులతో నలుదిక్కులు ప్రకాశించారు. . పాండవ సోదరులు సంతృప్తుల య్యారు. ధర్మరాజు ఆ నిధులను పూజించి, వ్యాస మహర్షికి సాష్టాంగ నమస్కారం చేసి కృతజ్ఞతలు తెలిపాడు. వేలాది బండ్లు, ఒంటెలు, గుర్రాలు, ఏనుగుల మీద బంగారు మూటలు వేశారు. బలాఢ్యులెందరో బంగారు మంచాలు, రోళ్లు లాంటి వస్తువుల్ని మోస్తుండగా హస్తినాకు బయల్దేరారు. వీరి సౌకర్యం కోసం రెండు కోసులకొక మజిలీ ఏర్పాటుచేసి ఆహారం, విశ్రాంతి దొరికేట్లు చేశాడు ధర్మరాజు. అలా తరలిపోతున్న బంగారు నిధిని చూసి దేవతలు సైతం ఆశ్చర్యపోయారు. ▯

ఆధ్యాత్మికం

ప్రేమ మొక్కలివి

గుర్తు హృదయం.. అందుకే నచ్చిన వారికి ఈ ఆకృతిలో కానుకలు ఇస్తుంటారు. బదులుగా ఈ సారి హార్ట్‌షేప్ ఆకులున్న ఈ మొక్కల్ని ఇవ్వండి.

హోయాకెర్రి : చిన్న చిన్న హృదయాకారపు ఆకులతో చూడ ముచ్చటగా కనిపిస్తుందీ మొక్క. దీన్నే లవ్ ప్లాంట్, స్వీట్ హార్ట్ అని కూడా అంటారు. మెయింటెనెన్స్ తక్కువగా ఉండే ఈ మొక్కని ఇంట్లోనూ, ఆఫీసులోనూ సులువుగా పెంచుకోవచ్చు.

స్ట్రింగ్ ఆఫ్ హార్ట్స్ : ఫెంగ్‌షుయ్ ప్రకారం తూర్పు ఆసియా దేశాల్లోని జంటలు.. ప్రేమ, శాంతికి చిహ్నంగా ఈ మొక్కను ఇచ్చిపుచ్చుకుంటారట.

ఆంథూరియం ఆండ్రియానమ్ : హృదయాకారంలో పచ్చగా నిగనిగలాడే ఆకులు, అదే ఆకృతిలో ఎరుపు, వేలాడుతోన్న తీగలకు అతుక్కుని ఉన్న చిన్న చిన్న హృదయాకారపు ఆకులతో కనువిందు చేస్తుందీ హృదయ లత. గులాబీ రంగుల్లో పూసే పూలలో భలేగా ఉంటుందీ మొక్క. ఇండోర్‌లో పెరిగే దీన్ని ఎప్పుడూ కళ్లెదుటే ఉంచుకోవచ్చు. ▯

మద్దూరు వడ

కావలసినవి : బియ్యపిండి, అరకకప్పు, మైదా, అరకప్పు, అరకప్పు, కంది పప్పు అరకప్పు, పచ్చిమిర్చి ముక్కలు, సన్నగా తురుముకోవాలి, కొద్దిగా కొత్తిమీర, కొన్ని స్పూన్లు ఉప్పు, సరిపడా మంచినీళ్లు, వేయించడానికి సరిపడా నూనె వేయాలి.

తయారీ: బేసిన్‌లో బియ్యం పిండి, రవ్వ, మైదా వేసి కలపాలి. అందులోనే సన్నగా తరిగిన ఉల్లి తురుము పచ్చిమిర్చి తురుము, కరివేపాకు తురుము కొత్తిమీర తురుము, ఉప్పు వేసి కలపాలి. తరవాత విడిగా టేబుల్‌స్పను నూనె వేసి స్పూనుతో కలపాలి. తరవాత సుమారు నాలుగైదు టేబుల్‌స్పూన్ల నీళ్లు పోసి కలపాలి. ఇప్పుడు మిశ్రమాన్ని చేతులతో చపాతీ పిండిలా కలపాలి. మరీ అతుక్కున్నట్లుగా అనిపిస్తే నాలుగు టీస్పూన్ల మైదా కలపాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేసి కాగనివ్వాలి. తరవాత పిండిని చిన్న ఉండల్లా చేసి, ప్లాస్టిక్ కాగితం మీద చేతులతోనే మందపాటి చెక్కల్లా వత్తి కాగిన నూనెలో వేసి వేయించి తీయాలి. ఇలాగే అన్నీ చేసుకుని వేయించాలి. వీటిని నేరుగాగానీ కొబ్బరి చట్నీతోగానీ వడ్డించొచ్చు.

21-3-25 TERA PAGE 8.qxd:21-3-25 TERA PAGE 8.qxd 1/1/02 6:22 AM Page 1

'శారీ' ట్రైలర్ రిలీజ్ ఈవెంట్

ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కొత్త సినిమా శారీ. ఈ చిత్రంలో సత్య యాదు, ఆరాధ్య దేవి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని సైకలాజికల్ థ్రిల్లర్ కథతో దర్శకుడు గిరి కృష్ణ కమల్ రూపొందించారు. ఆర్జీవీ, ఆర్వీ ప్రొడక్షన్స్ ఎల్ఎల్ పీ బ్యానర్‌పై ప్రముఖ వ్యాపారవేత్త రవిశంకర్ వర్మ నిర్మించారు. శారీ సినిమా ఏప్రిల్ 4న తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషలలో పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. హైదరాబాద్‌లో శారీ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ, మనం ఎవరితోనైనా డైరెక్ట్‌గా మాట్లాడినప్పుడు పెద్దగా వారితో కనెక్ట్ కాము. కానీ వాట్సాప్ లాంటి సోషల్ మీడియా యాప్స్ ద్వారా మాట్లాడుకున్నప్పుడు మనం వారిని నేరుగా చూడటం లేదు గనుక త్వరగా వారితో కలిసి పోతాం. మన వ్యక్తిగతమైన విషయాలు కూడా చెప్పేస్తుం టాం.

ఒక్కసారి ఎదుటివారికి దగ్గరయ్యాక భయం వల్లో సైకలాజికల్ ఫీలింగ్ వల్లో మరింతగా అటాచ్ అవుతాం. ఇలా పర్సనల్ విషయాలు షేర్ చేసుకోవడం వల్ల ఆ తర్వాత చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. శారీ సినిమా నేపథ్యమిదే. ప్రాథమికంగా చూస్తే ఇది చాలా సీరియస్ సబ్జెక్ట్. నేను ఈచిత్రానికి మూలకథ రాశాను. గిరి కృష్ణకమల్ దర్శకత్వం వహించాడు. ఆరాధ్య చీరకట్టులో చేసిన ఒక రీల్ చూసి ఆమెను కాస్ట్ చేశాం. ఆమె చేసిన పర్ ఫార్మెన్స్ సూపర్‌బ్గా అనిపించింది. సత్య ట్రెండ్ యాక్టర్. తను బాగా నటించాడు. శారీ సినిమాలో మెసేజ్ ఉంటుందని చెప్పను గానీ ఈ సినిమా చూశాక అమ్మాయి లు జాగ్రత్తపడతారు. రాజకీయాలు, సినిమాలు వేరు. ఏపీలో మా శారీ సినిమాకు థియేటర్స్ దొరకవు అనుకోవడం లేదు. పోసానిని అరెస్ట్‌చేస్తే ఆయన సినిమాలు ఆపేయరు కదా. సోషల్ మీడియా మనుషులను దగ్గర చేసేందుకు తయారైంది. కానీ ఇప్పుడు దానికి వ్యతిరేకంగా ఒకర్ని మరొకరు తిట్టు కోవడానికి పనికొస్తోంది.

ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ 'జాక్-కొంచెం క్రాక్'

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'జాక్ కొంచెం క్రాక్'. వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన పాటలు, టీజర్ సినిమా మీద పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. తాజాగా ఈ చిత్రం నుంచి కిస్ అంటూ సాగే రొమాంటిక్ సాంగ్‌ను మేకర్స్ గురు వారం రోజున విడు దల చేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్‌లో పాటల రచయిత సనారె మాట్లాడు తూ, "శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌లో పాట రాయటం చాలా ఆనందంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ భాస్కర్‌కి, మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలికి, నిర్మాతలు బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, పాటను పాడిన వారికి మన స్ఫూర్తిగా ధన్యవాదాలు" అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి మాట్లాడుతూ, "నాకు ఈ సినిమాలో వర్క్ చేసే అవకాశం ఇచ్చిన బొమ్మరిల్లు భాస్కర్‌కి థాంక్స్. ఇద్దరు సెల్ఫ్ మేడ్ స్టార్స్‌తో ఈ సినిమాలో వర్క్ చేసే అవకాశం నాకు కలిగింది. నిర్మాతలు బాపినీడు, బివిఎస్ఎన్ ప్రసాద్‌కి థాంక్స్" అన్నారు. నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, "సిద్ధు యూత్‌లోనే కాదు.. అన్నీ ఏజ్‌ల వారికి స్టార్ బాయ్‌గా మారారు. 'జాక్' సినిమాను భాస్కర్ చాలా చక్కగా హ్యాండిల్ చేశాడు. గ్యారంటీగా మంచి సినిమా అవుతుందని భావిస్తున్నాను" అన్నారు. హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ, "ఇంత మంచి పాటను రాసిన సనారెకి థాంక్స్. యూత్‌కి కనెక్ట్ అయ్యేలా పాటను రాశారు. ఇంత మంచి ట్యూన్‌ను అందించిన సురేష్‌కి. డైరెక్టర్ భాస్కర్‌కి థాంక్స్. ఏప్రిల్ 10న మా జాక్ మూవీ థియేటర్స్‌లోకి వస్తుంది. మీకు సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను" అన్నారు. హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ "మూవీకి 'జాక్ కొంచెం క్రాక్' అనే టైటిల్ పెట్టటానికి కారణం.. రైమింగ్‌తో పాటు హీరో క్యారక్టరైజేషన్. సినిమా చూస్తే అర్థమవుతుంది. ప్రతి మనిషి లైఫ్ లో ఓ గోల్ ఉంటుంది. అయితే ఏ పని చేస్తున్నామనే దాంతో పాటు ఆ పనిని మనం ఎలా చేస్తున్నామనేది కూడా చాలా ఇంపార్టెంట్. ఓ పనిని ఇలానే ఎందుకు చేయాలి.. మరోలా నేను చేస్తానని కొందరు అంటుంటారు. అందుకనే ఈ టైటిల్ పెట్టాం. హీరో క్యారెక్టరైజేషన్ గురించి భాస్కర్ చెప్పగానే నచ్చి సినిమా చేయటానికి ఒప్పుకున్నాను. నేను కూడా రైటర్‌ని కాబట్టి కొన్ని ఇన్‌పుట్స్ ఇచ్చాను.. దాన్ని భాస్కర్ ఆయన కథకు అనుగుణంగా డెవలప్ చేశారు. ప్రేక్షకులను నవ్విస్తూనే రెస్పాన్సిబుల్‌తో ఉండే పాత్రలో కనిపిస్తాను అన్నారు.

రామ్ సినిమా రాజమండ్రి షెడ్యూల్ పూర్తి

ఉస్తాద్ రామ్ పోతినేని కథా నాయకుడిగా టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఓ సినిమాను నిర్మిస్తోంది. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి విజయం తర్వాత యంగ్ అండ్ టాలెంటెడ్ మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. అందుకని ఆర్ఎపిఒ22ను వర్కింగ్ టైటిల్‌గా వ్యవహరిస్తున్నారు. రాజమండ్రిలో సెకండ్ షెడ్యూల్ ముగించుకుని చిత్ర బృందం హైదరాబాద్ వచ్చింది. రాజమండ్రిలో 34 రోజుల పాటు నాన్ స్టాప్‌గా డే అండ్ నైట్ షూటింగ్ చేసింది ఆర్ఎపిఒ22 యూనిట్. ఈ షెడ్యూల్‌లో రెండు పాటలతో పాటు ఒక యాక్షన్ సీక్వెన్స్, ఇంకా ఇంపార్టెంట్ టాకీ సీన్స్ షూటింగ్ చేశారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో అందమైన లొకేషన్లను అంతే అందంగా క్యాప్చర్ చేశామని చిత్ర బృందం చెబుతోంది. రాజమండ్రిలో జరిగిన చిత్రీకరణలో హీరో రామ్ పోతినేని, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే సహా రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ తదితర తారాగణం మీద సినిమా చిత్రీకరించారు. మార్చి 28వ తేదీ నుంచి హైదరాబాద్ షెడ్యూల్ మొదలవుతుందని నిర్మాతలుతెలిపారు. రామ్ జంటగా భాగ్యశ్రీబోర్సే కథా నాయికగా నటిస్తున్న ఈసినిమాలో రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ.

చట్టాలకు లోబడి మాత్రమే యాడ్స్ చేస్తున్న మా హీరో

బెట్టింగ్ యాప్స్‌కు హీరో విజయ్ దేవరకొండ ప్రచారం చేశాడనే రూమర్స్ ప్రసారమవుతున్న నేపథ్యంలో ఆయన టీమ్ ఈ అసత్య వార్తలపై క్లారిటీ ఇచ్చింది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కు మాత్రమే విజయ్ దేవరకొండ ప్రచారం నిర్వహించాడని, ఆ కంపెనీలు చట్టప్రకారమే నిర్వహిస్తున్నాయని ఈ సందర్భంగా విజయ్ పీఆర్ టీమ్ తెలియజేసింది. ఆన్ లైన్ స్కిల్ బేస్డ్ గేమ్స్ అనుమతి ఉన్న ప్రాంతాలకు మాత్రమే విజయ్ దేవరకొండ ప్రచారకర్తగా పరిమితమయ్యారు. విజయ్ దేవరకొండ ఏ యాడ్ చేసినా, ఏ కంపెనీకి ప్రచారకర్తగా ఉన్నా ఆ కంపెనీని లీగల్‌గా నిర్వహిస్తున్నారా లేదా అనేది ఆయన టీమ్ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఆ కంపెనీ లేదా ప్రొడక్ట్‌కు చట్టప్రకారం అనుమతి ఉంది అని వెల్లడైన తర్వాతే విజయ్ ఆ యాడ్‌కు ప్రచారకర్తగా ఉంటారు. విజయ్ దేవరకొండ అలాంటి అనుమతి ఉన్న ఏ 23 అనే సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా పనిచేశారు. రమ్మీ స్కిల్ బేస్డ్ గేమ్ అని గతంలో పలుమార్లు గౌరవనీయ సుప్రీం కోర్టు తెలియ జేసింది.ఏ 23 అనే కంపెనీతో విజయ్ దేవరకొండ ఒప్పందం గతేడాది ముగిసింది. ఇప్పుడు ఆ సంస్థతో విజయ్ కు ఎలాంటి సంబంధం లేదు. విజయ్ దేవర కొండ విషయం లో పలు మాధ్యమాలలో ప్రసారమవుతున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. విజయ్ ఇల్లీగల్‌గా పనిచేస్తున్న ఏ సంస్థ కూ ప్రచారకర్తగా వ్యవహరించలేదు. పీఆర్ టీమ్ విజయ్ దేవరకొండ.

యష్ లేటెస్ట్ యాక్షన్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్'

రాకింగ్ స్టార్ యష్.. లేటెస్ట్ సెన్సేషనల్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' గురించి అమెరికన్ నటుడు కైల్ పాల్ తన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ఇందులో ఆయన ఓ కీలక పాత్రలో నటించారు. దీని గురించి కైల్ పాల్ స్పందిస్తూ "నేను ఇప్పటి వరకు చేసిన సినిమాల్లో 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' సెట్స్‌లో నాకు కలిగిన ఎక్స్‌పీరియెన్స్ బెస్ట్ అని చెబుతాను" అన్నారు భాష పరంగా తనకు తెలియకపోయినప్పటికీ సినిమా సెట్స్‌లోకి అడుగు పెట్టిన వివరాలను ఆయన వివరించారు. 'తెలియని భాషలో భావోద్వేగ సన్నివేశాల్లో నటించటం అనేది ఎంతో సవాలుతో కూడుకున్నది. కానీ ఆ వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్‌ను మరచిపోలేను' అని పాల్ వెల్లడించారు. "నేను ఇండియాలో టాక్సిక్ సినిమా షూటింగ్ సమయంలో ఓ గొప్ప అనుభవాన్ని పొందాను. ఆరోజు ఉదయం మూడు గంటలకు షూటింగ్ చేస్తున్నాం. అదొక భావోద్వేగ సన్నివేశం. అలాంటి సన్నివేశంలో నేను కన్నడలో మాట్లాడాలి. ఆ పదాలను తార్కికంగా ఆలోచిస్తూ భావోద్వేగంలో ఉండాలి. కానీ నేను తార్కికంగా ఆలోచించలేకపోయాను. కాబట్టి భావోద్వేగాన్ని గొప్పగా సన్నివేశంలో పలికించలేకపోయాను" అని తెలిపారు పాల్. అయితే నటుడిగా పాల్‌కు ఆ క్షణం ఎంతగానో గుర్తుండిపోయింది. అందుకు కారణం డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ నుంచి ఆయనకు లభించిన మద్దతు. 'డైరెక్టర్ గీతు అద్భుతమైన వ్యక్తి. నేను సన్నివేశాన్ని పూర్తి చేయటానికి చాలా సమయం తీసుకున్నప్పటికీ ఆమె సహకారాన్ని అందించింది. మీరు ఈ సన్నివేశంలో బాగా నటించగలరు. ప్రయత్నించండి.. కావాలంటే ఇంకా సమయం తీసుకోండి అని నన్నెంతగానో ఉత్సాహపరిచారు. ఇది నటుడిగా నేను ఎదుర్కొన్న గొప్ప అనుభవం. నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అన్నారు కైల్ పాల్. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న టాక్సిక్ చిత్రం కన్నడ చిత్రసీమ పేరుని మరో అడుగు ముందుకు తీసుకెళ్లటానికి వేస్తోన్న ధైర్యమైన అడుగుగా ప్రస్తావించవచ్చు. ఆడియెన్స్‌కి సినిమాటిక్ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ అందించనుంది. కన్నడ, ఇంగ్లీష్‌లో రూపొందిస్తోన్న తొలి భారీ చిత్రంగా టాక్సిక్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మన భారతీయ కథనానికి, అంతర్జాతీయ ప్రేక్షకుల మధ్య వారధిగా ఈ చిత్రం నిలుస్తుంది. గొప్ప సంస్కృతి కలిగిన కన్నడ చిత్రసీమను మన ఇండియన్ సినీ ప్రేక్షకులకు ఓ సరికొత్త ప్రామాణికతను నిర్దారిస్తూ ముందుకు తీసుకెళ్లటానికి ఈ చిత్రం కేంద్రబిందువుగా మారుతుంది. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలు సహా పలు భారతీయ, అంతర్జాతీయ భాషల్లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. కె.వి.ఎన్.ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై వెంకట్ కె.నారాయణ, యష్ నిర్మిస్తోన్న 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' చిత్రం యాక్షన్ జోనర్‌కి ఓ సరికొత్త నిర్వచనాన్ని చెప్పనుంది.

'చౌర్య పాఠం' నుంచి సాంగ్ రిలీజ్

బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథ రావు నక్కిన తన అప్ కమింగ్ క్రైమ్‌కామెడీ డ్రామా చౌర్య పాఠంతో మూవీ ప్రొడక్షన్ అడుగుపెడుతున్నారు. యంగ్ ట్యాలెంటెడ్ ఇంద్రా రామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు. కార్తికేయ 2 మొదలైన చిత్రాలకు చందూ మొండేటి వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన నిఖిల్ గొల్లమారి ఈ మూవీతో దర్శకునిగా పరిచయం అవుతున్నారు. నక్కిన నెరేటివ్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మూవీకి వి చూడమణి సహ నిర్మాత. ఈ చిత్రం టీజర్ థ్రిల్లింగ్ క్రైమ్, డార్క్ హ్యూమర్ బ్లెండ్‌తో ఇప్పటికే బజ్ క్రియేట్ చేసింది. నాగ చైతన్య లాంచ్ చేసిన ప్రమోషనల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ టెర్రిఫయింగ్ నెంబర్ ఆడ పిశాచం సాంగ్‌ని రిలీజ్ చేశారు. దావ్‌జాండ్ ఈ సాంగ్ ఎనర్జిటిక్ వైబ్ అండ్ బీట్స్‌తో క్యాచిగా కంపోజ్ చేశారు. ఆంథోనీ దాసన్ సాంగ్‌ని పాడిన విధానం మరింత ఆకట్టుకుంది. భాస్కరభట్ల రవికుమార్ రాసిన లిరిక్స్ ఫన్ ఫుల్‌గా వున్నాయి. ఈ సాంగ్‌లో లీడ్ కాస్ట్ ప్రజెన్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచింది. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ కథానాయికగా నటిస్తుండగా, రాజీవ్ కనకాల, మస్తీ అలీ ముఖ్యమైన కీలక పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రంలో మరో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ ఈ కథను సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని రాశారు. అతను కెమెరా వర్క్ కూడా నిర్వహిస్తున్నారు. దావ్‌జాండ్ మ్యూజిక్ అందిస్తున్నారు. హనుమాన్ ఫేమ్ శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. ఉతుర ఎడిటర్. సమ్మర్‌లో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ అట్రాక్షన్ గా చౌర్య పాఠం ఏప్రిల్ 18న థియేటర్లలోకి రాబోతోంది. తారాగణం: ఇంద్ర రామ్, పాయల్ రాధాకృష్ణ, రాజీవ్ కనకాల, మస్తీ అలీ, మాడి మానేపల్లి, అంజి వల్గుమాన్, ఎడ్వర్డ్ పెరేజీ, సుప్రియ ఐసోలా, క్రీష్ రాజ్, సహదేవ్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం:నిఖిల్ గొల్లమారి, నిర్మాత: నక్కిన త్రినాథరావు, బ్యానర్: నక్కిన నెరేటివ్, కథ అండ్ డీవోపీ: కార్తీక్ ఘట్టమనేని, ప్రొడక్షన్ డిజైన్: శ్రీ నాగేంద్ర తంగాల, సంగీతం: దావ్‌జాండ్, ఎడిటర్: ఉత్తర, సహ నిర్మాత: వి చూడామణి, సాహిత్యం: బాస్కర బట్ల, కళ్యాణ చక్రవర్తి, రోల్ రైడా.

ప్రెష్ కంటెంట్‌తో 'టుక్‌టుక్'

ఫాంటసీ, మ్యాజికల్ అంశాలతో ఓ వైవిధ్యమైన కాన్సెప్ట్‌తో, ఫ్రెష్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం టుక్ టుక్. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు,సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రానికి సి.సుప్రీత్ కృష్ణ దర్శకుడు. మార్చి 21న చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రాహుల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.. ఆ విశేషాలివి. **మీ నేపథ్యం?** ఐటీ మల్టీఫుల్ కంపెనీలో పనిచేస్తుండేవాడిని, ఆ తరువాత యానిమేషన్ స్టూడియో స్టార్ట్ చేశాను. ఓ కామన్ ఫ్రెండ్ ద్వారా పరిచయమైన దర్శకుడు సుప్రీత్‌తో కలిసి మొదటగా అలనాటి చిత్రాలు అనే వెబ్‌సీరిస్ చేశాను. నాకు సినిమాలంటే ఇంట్రెస్ట్ కూడా ఉండటంతో థియేటర్‌సినిమా చేయాలని అనుకున్నాను. సుప్రీత్ చెప్పిన ఈ ఫాంటసీ థ్రిల్లర్ నచ్చడంతో టుక్‌టుక్ చిత్రాన్ని స్టార్ట్ చేశాను. కంటెంట్ నచ్చడంతో అందరూ కలిసి, నేను యానిమేషన్‌లో కూడా ఉండటంతో.. ఈ పాంటసీ కథతో టుక్‌టుక్ కథను ప్రారంభించాం. దీనినే ఫ్రాంఛైజీ. కంటెట్‌తో పాటు కమర్షియల్ అంశాలు. **టుక్‌టుక్‌పై మీకున్న నమ్మకం ఎలాంటింది?** కంటెంట్ ఉంటే ప్రేక్షులు ఆదరిస్తారు అనేది నానమ్మకం, ఏ భాషలోనైనా కొత్తదనం కూడా ఆదరిస్తారు కంటెంట్ నచ్చితేనే కమర్షియల్ హిట్‌లుగా నిలుస్తాయి. ప్రొడ్యూసర్‌గా నా నమ్మకం అదే. **టుక్‌టుక్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?** టుక్ టుక్ అంటో త్రీవీల్డ్ ఆటోను అంటారు. సినిమాలో టుక్ టుక్ ఆటో కీలక పాత్ర పోషించింది. అందుకే ఆ టైటిల్ పెట్టాం. సినిమాలో ఆర్టిస్ట్‌ల ను కూడా పాత్రలకు ఎవరి సెట్ అయితే వాళ్లనే తీసుకున్నాం. **టుక్ టుక్‌లో కీలక పాత్ర పోషించిన రోషన్ నటించిన కోర్టు హిట్ కావడం మీ సినిమాకు ఎంత వరకు ప్లస్ అవుతుంది?** కోర్టు సినిమా హిట్ అవ్వడం మా సినిమాకు మంచి శుభారంభం. ఈ సినిమాతో కూడా రోషన్‌కు కూడా మంచి పేరు వస్తుంది. తప్పకుండా కోర్టు హిట్ అవ్వడం చాలా ప్లస్ అవుతుంది. మా సినిమాకు కూడా ప్రేక్షకుల్లో మంచి బజ్ వుంది. **టుక్‌టుక్‌లో ప్రధాన అంశాలు ఏమిటి?** ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్, ఫాంటసీ, థ్రిల్లింగ్ అన్ని అంశాలు ఉంటాయి. ప్రేక్షకులను రెండున్నర గంటలు నాన్‌స్టాప్‌గా ఎంటర్‌టైన్ చేస్తుంది.ఎక్కడ కూడా బోర్ కొట్టదు. **దర్శకుడు సుప్రీత్‌తో ఈ సినిమా చేయడానికి కారణం?** సుప్రీత్ చెప్పిన కథ బాగా నచ్చింది మా థింకింగ్ కూడా సిమిలర్‌గా ఉంటుంది. మా ఇద్దరి ఆలోచనలు, ఒకేలా ఉంటాయి. అతని మీద చేయగలడు అనే నమ్మకం ఉంది. మా నమ్మకాన్ని నిలబెట్టాడు. **ఈ చిత్రంలో ఉన్న మ్యాజికల్ ఎలిమెంట్స్ గురించి?** వెహికల్‌లో ఉన్నా మ్యాజికల్ ఎలిమెంట్స్‌కు ఆడియన్స్ కనెక్ట్ అవుతారు. టీజర్, ట్రైలర్ చూడగానే అందరిలో ఆసక్తి ఉంది. అసలు ఇది పాంటసీనా, హారర్ అనే ఆసక్తి ఉంది. అందరికి సినిమాలో ఏముంది అనే ఆసక్తి అందరిలో మొదలైంది. **సినిమా విడుదలకు ముందే అన్ని హక్కులు అమ్మేశారని తెలిసింది?** సినిమా విడుదలకు ముందే డిజిటల్, శాటిలైట్ రైట్స్ హక్కులకు మంచి ఫ్యాన్సీ రేట్ వచ్చింది. థియేట్రికల్ రిలీజ్ కూడా ఎంతో శాటిస్‌ఫాక్షన్‌గా చేస్తున్నాం. **మీరు ఎలాంటి సినిమాలు చేయాలని అనుకుంటున్నారు?** ఈ రిజల్ట్‌ను బట్టి.. ఇదే కాంబినేషన్‌లో ఇంకా బెటర్ సినిమాలు చేయాలని అనుకుంటున్నాను. అన్ని జానర్ సినిమాలు టచ్ చేయాలని ఉంది. **ఈ సినిమా చూసిన వాళ్ల నుంచి ఏమైనా ఫీడ్‌బ్యాక్ వచ్చిందా?:** ఆలరెడీ సినిమా చూసిన వాళ్లు మంచి ఫీడ్‌బ్యాక్ ఉంది. ఓటీటీ, శాటిలైట్ వాళ్లు చూసి ఆ హక్కులను తీసుకున్నారు.

'పెళ్లికాని ప్రసాద్' ప్రిరిలీజ్

సప్తగిరి హోల్సమ్ ఎంటర్ టైనర్ పెళ్లి కాని ప్రసాద్. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్‌తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమా టిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో సప్తగిరి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. బ్రహ్మానందం మాటలతో నా మనసు బరువెక్కింది. ఇది జీవితంలో మర్చిపోలేని రోజు. గురువుకి పాదాభివందనం. మారుతి అన్న నన్ను వాళ్ళ ఇంట్లో ఒక ఫ్యామిలీ మెంబర్ లాగా చూస్తారు. నా జీవితం మారుతి అన్నతోనే స్టార్ట్ అయింది. ఈసినిమాకి అండ దండ కొండ లాగా నిలబడటం జీవితంలో మర్చిపోలేను. మమ్మల్ని బ్లెస్స్ చేయడానికి వచ్చిన నిర్మాత ఎస్కేన్‌కి థాంక్యూ. ఈ సినిమాని రిలీజ్ చేస్తున్న హర్షిత్ రెడ్డికి థాంక్యూ. ఎస్సిసిలో ఈ సినిమా రిలీజ్ చేస్తున్నందుకు వారికి రుణపడి ఉంటాను. దాదాపు ఏడాదిగా ఈ సినిమా కోసం కష్టపడ్డాం. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి చాలా అద్భుతంగా తీశాడు చాలా రోజుల తర్వాత నాకు మంచి కంటెంట్‌తో ఉన్న సినిమాని ఇచ్చాడు. అభిలాష్ చాలా మంచి డైరెక్టర్ అవుతాడు. తనకి ఈ సినిమా చాలా కొత్త జీవితాన్ని ఇస్తుంది. మా నిర్మాతలు చాలా ప్యాషన్‌తో పని చేశారు. ప్రమోదిని తన క్యారెక్టర్‌లో డామినేట్ చేశారు. ఇకపై ఆమెకు వచ్చే క్యారెక్టర్‌లో చాలా మార్పులు వస్తాయి. ఈ సినిమా చూసిన వాళ్లంతా కూడా ప్రమోదని యాక్టింగ్ గురించి గొప్పగా మాట్లాడుకుంటున్నారు. ఈ సినిమాలో నాకు మా ఫాదర్ క్యారెక్టర్ చేసిన మురళీధర్‌కి చాలా మంచి కెమిస్ట్రీ ఉంటుంది. మా ఇద్దరి క్యారెక్టర్స్ మిమ్మల్ని చాలా అలరిస్తాయి. హీరోయిన్ ప్రియాంక శర్మ చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. ఈ సినిమా తర్వాత తనకి మంచి అవకాశాలు వస్తాయి. సినిమా ఫన్ బ్లాస్ట్ లా ఉంటుంది. మార్చ్ 21న థియేటర్స్‌కి వస్తున్నాం. మీ గొప్ప మనసుతో ఆదరించాలని కోరుకుంటు న్నాను. 100శాతం థియేటర్స్‌లో ఆడియన్స్‌ని నవ్విస్తాం. 20 సంవత్సరాలు అయింది ఇండస్ట్రీకి వచ్చి. అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాను. కమెడియన్‌గా మీ గుండెల్లో నిలిచి పోయే సినిమాలుచేశాను. హీరోగా మంచి సినిమాలు చేశాను. ప్రతిసారి నన్ను నేను నిలబెట్టుకోవడానికి చేసిన యుద్ధంలో ఇండస్ట్రీ, ఆడియన్స్ నాకు అండగా ఉన్నారు. ప్రభాస్ అన్న, వెంకటేష్, మారుతి అన్న, ఎస్కేన్ దిల్ రాజ్, శిరీష్, హర్షిత్ అన్న, అనిల్ రావిపూడి అన్న ఇంతమంది గొప్ప వ్యక్తుల బ్లెస్సింగ్స్ మా సినిమాకి దొరకడం అదృష్టంగా భావిస్తు న్నాను. ఈ వేడుకు వచ్చి మమ్మల్ని బ్లెస్ చేసిన జగన్ అన్నకే థాంక్ యూ. ఇండస్ట్రీ నుంచి ఈ సినిమా గొప్ప సక్సెస్ అవుతుందనే బ్లెస్సింగ్స్ ఉన్నాయి. ప్రేక్షక దేవుళ్ళు మా సినిమాని ఆదరించి గొప్ప విజ యాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. సినిమా చూసే ప్రతి ప్రేక్షకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. పెయిడ్ ప్రీమియర్స్ 100శాతం ఫుల్ అవుతున్నాయి. దయచేసి సినిమా చూడండి. బ్లెస్ చేయండి. మీ ఆశీర్వాదం కోసం ఎదురుచూస్తున్నాను అన్నారు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం మాట్లాడు తూ, అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. ఈ వేడుకకి రావడానికి ప్రధాన కారణం సప్తగిరి. చిరంజీవి మొన్న బ్రహ్మ ఆనందం ఈవెంట్‌కి ఇన్విటేషన్ లేకుండానే నేనే వస్తానని వచ్చారు.

21-03pg10fV.qxd:21-03pg10fV.qxd 1/1/02 7:29 AM Page 1

ఆట

ఫుట్‌బాల్ మ్యాచ్‌లో..
భారత్ ఘన విజయం
3-0తో మాల్దీవులు ఓటమి

న్యూఢిల్లీ: అంతర్జాతీయ ఫుట్‌బాల్ పునరాగమనంలో భారత్ జట్టు కెప్టెన్ సునీల్ ఛెత్రి గోల్‌తో మెరిశాడు. ఫలితంగా 12 మ్యాచ్‌ల నుండి విజయం లేకుండా సాగుతున్న భారత్ ఫుట్‌బాల్ జట్టు ఎట్టకేలకు గెలుపు రుచి చూసింది. షిల్లాంగ్‌లో జరిగిన అంతర్జాతీయ స్నేహపూర్వక మ్యాచ్‌లో భారత్ 3-0 గోల్స్ తేడాతో మాల్దీవులుపై నెగ్గింది. భారత్ తరఫున రాహుల్ (35వ నిమిషంలో), లిస్టన్ కొలాకో (66వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. గత ఏడాది జూన్‌లో అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికిన 40 ఏళ్ల ఛెత్రి 77వ నిమిషంలో గోల్ చేసి జట్టు ఆధిక్యాన్ని మరింత పెంచాడు. ఛెత్రి కెరీర్లో ఇది 95వ అంతర్జాతీయ గోల్ కావడం విశేషం. తన రిటైర్మెంట్ తర్వాత జాతీయ జట్టు పేలవ ప్రదర్శన కారణంగా ఛెత్రి తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. 286 రోజుల అనంతరం బ్లూ జెర్సీలో మైదానంలో అడుగు పెట్టాడు. సునీల్‌కు ఇది 152వ మ్యాచ్ కాగా, 16 నెలల తర్వాత భారత జట్టు తొలి విజయం నమోదు చేసుకుంది. మొనొలో భారత ఫుట్బాల్ జట్టు హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం జట్టుకు ఇదే మొదటి గెలుపు. భారత జట్టు చివరిసారిగా ఫిఫా ప్రపంచ కప్ క్వాలిఫయింగ్ రౌండ్‌లో భాగంగా 2023 నవంబర్ 16న కువైట్‌పై విజయం సాధించింది.

రోహిత్ సేనకు రూ.58 కోట్ల క్యాష్ రివార్డు
ఛాంపియన్స్‌ట్రోఫీకి భారత్ క్రికెట్ బోర్డు నజరానా

న్యూఢిల్లీ: ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీని సాధించిన నేపథ్యంలో రోహిత్ సేనకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) భారీ నగదు నజరానా ప్రకటించింది. చాంపియన్స్ ట్రోఫీలో ఆడిన భారత క్రికెటర్లకు 58 కోట్ల రూపాయల క్యాష్ ప్రైజ్‌ను గురువారం ప్రకటించింది. క్యాష్ ప్రైజ్ అందుకునేవారిలో క్రికెటర్లతో పాటు కోచింగ్, సపోర్ట్ స్టాఫ్, సెలెక్షన్ కమిటీ సభ్యులు కూడా ఉంటారు. క్యాష్ రివార్డు కింద ప్రతి ప్లేయర్‌కు 3 కోట్లు, హెడ్ కోచ్‌కు 3 కోట్లు, సపోర్టింగ్ స్టాఫ్‌కు 50 లక్షలు దక్కనున్నట్లు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపారు. రోహిత్ శర్మ నేతృత్వంలో ఇండియన్ జట్టు పాక్ ఆతిథ్యం ఇచ్చిన చాంపియన్స్ ట్రోఫీలో డామినేట్ చేసినట్లు వెల్లడించారు. ఐసీసీ టైటిళ్లను వరుసగా గెలవడం ప్రత్యేకమైందని, అంతర్జాతీయ స్థాయిలో టీమిండియా అంకితభావానికి, ఉత్తమ ఆటతీరుకు క్యాష్ రివార్డు సంకేతమని బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ తెలిపారు. ప్రతి ఒక్కరి కష్టానికి నగదు నజరానా గుర్తింపు వంటిదన్నారు. 2025లో ఇది రెండో ఐసీసీ ట్రోఫీ అన్నారు. అండర్19 వుమెన్స్ వరల్డ్‌కప్ గెలిచినట్లు చెప్పారు.

ఐపిఎల్ హిస్టరీలో అత్యధిక సిక్సర్లు కొట్టిన
హీరోలు
టాప్ 5లో ముగ్గురు టీమిండియా స్టార్లు
రోహిత్, కోహ్లీల మధ్య పోటీ?

న్యూఢిల్లీ: క్రికెట్ ప్రేమికులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ మరో 24 గంటల్లో ఆరంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తలపడనుంది. ఈ నెల 22 నుండి మే 25 వరకు జరగనున్న ఐపీఎల్ 18వ సీజన్‌లో ప్రేక్షకులు ఫోర్లు, సిక్సర్ల వర్షంలో తడిసి ముద్ద కానున్నారు. కాగా ఇప్పటి వరకు ఐపీఎల్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన హీరోల్లో టీమిండియా స్టార్‌లు కూడా ఉన్నారు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన రికార్డు క్రిస్‌గేల్ పేరిట ఉంది. మూడే వేరు వేరు ఫ్రాంచైజీల తరుపున ఆడాడు. పంజాబ్, కోల్‌కతా, బెంగళూరు జట్ల తరపున 142 మ్యాచ్‌లు ఆడి 357 సిక్సర్లు కొట్టాడు. ఐపీఎల్‌లో 350 సిక్సర్లు కొట్టిన ఏకైక ఆటగాడిగానూ క్రిస్‌గేల్ కొనసాగుతున్నాడు. అలాగే ఐపీఎల్‌లో విజయవంతమైన కెప్టెన్లలో రోహిత్ శర్మ ఒకడు. ముంబై ఇండియన్స్‌కు ఐదు ఐపీఎల్ ట్రోఫీలను అందించాడు. ఇక బ్యాటింగ్‌లో దుమ్ముదులిపే రోహిత్ శర్మ ఐపీఎల్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. 257 మ్యాచ్‌ల్లో 280 సిక్సర్లు బాదాడు. ఇక పరుగుల యంత్రం, రికార్డుల రేరాజు విరాట్ కోహ్లీ ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు.

కోహ్లీ 252 మ్యాచ్‌ల్లో 272 సిక్సర్లు బాదాడు. రోహిత్ కంటే కేవలం 8 సిక్సర్ల వెనుకంజలో ఉన్నాడు. మరో రోజులో ప్రారంభమవుతున్న ఐపీఎల్ 18వ సీజన్‌లో రోహిత్ ను కోహ్లీ అధిగమిస్తాడో లేదో చూడాలి. కాగా ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో మహేంద్ర సింగ్ ధోని ఒకడు. ధోని 264 మ్యాచ్‌ల్లో 252 సిక్సర్లు బాదాడు. ఈ క్రమంలో అత్యధిక సిక్సర్ల జాబితాలో 4వ స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో ధోని చాలా లేటుగా బ్యాటింగ్‌కు వచ్చాడు. అయినప్పటికి తనదైన మెరుపులు మెరిపించాడు. మరి ఈ సీజన్‌లో అయినా బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు వస్తాడా? లేదో చూడాల్సిందే. కాగా ఐపీఎల్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్ల జాబితాలో ఏబీ డివిలియర్స్ 5వ స్థానంలో ఉన్నాడు. లీగ్ చరిత్రలో మిస్టర్ 360 డిగ్రీస్ ఆటగాడు 184 మ్యాచ్‌ల్లో 251 సిక్సర్లు బాదాడు. ఇక ఐపీఎల్ అత్యధిక సిక్సులు కొట్టిన టాప్ 10లో 6వ స్థానంలో డేవిడ్ వార్నర్ 184 మ్యాచుల్లో 236 సిక్సర్లు, తదుపరి వరుసగా కీరన్ పొలార్డ్ 189 మ్యాచుల్లో 223 సిక్సర్లు, ఆండ్రీ రసెల్ 127 మ్యాచుల్లో 209 సిక్సర్లు, సంజూ శాంసన్ 168 మ్యాచుల్లో 206 సిక్సర్లు, సురేశ్ రైనా 205 మ్యాచుల్లో 203 సిక్సర్లు, షేన్ వాట్సన్ 145 మ్యాచుల్లో 190 సిక్సర్లు కొట్టాడు.

స్విస్ వరల్డ్ బ్యాడ్మింటన్‌లో..
శ్రీకాంత్ శుభారంభం
ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ఇషారాణి, అనుపమ
తొలి రౌండ్‌లోనే ఓడిన సింధు

న్యూఢిల్లీ: స్విస్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ప్రపంచ మాజీ నంబర్ వన్, భారత అగ్రశ్రేణి ఆటగాడు కిదాంబి శ్రీకాంత్ శుభారంభం చేశాడు. బాసెల్‌లో జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 49వ ర్యాంకర్ శ్రీకాంత్ 23-21, 23-21తో భారత్‌కే చెందిన ప్రపంచ 28వ ర్యాంకర్ హెచ్‌ఎస్ ప్రణయ్‌ను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. ఈ గెలుపుతో శ్రీకాంత్ ముఖాముఖి రికార్డులో 7-3తో ప్రణయ్‌పై ఆధిక్యంలోకి వెళ్లాడు. ప్రణయ్‌తో 48 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ రెండు గేముల్లో గేమ్ పాయింట్లు కాపాడుకుని నెగ్గడం విశేషం. మరో తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత్‌కే చెందిన క్వాలిఫయర్ శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ 21-5, 21-16తో డెన్మార్క్‌కు చెందిన మాగ్నస్ జొహాన్సన్‌పై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత ప్లేయర్లు ఆయుశ్ శెట్టి 15-21, 19-21తో జపాన్‌కు చెందిన కెంటా నిషిమోటో చేతిలో, కిరణ్ జార్జి 21-18, 17-21, 10-21తో డెన్మార్క్‌కు చెందిన రస్‌ముస్ గెమ్కే చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక మహిళల సింగిల్స్‌లో భారత క్రీడాకారిణులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. భారత నంబర్ వన్, ప్రపంచ మాజీ చాంపియన్ పీవీ సింధు 17-21, 19-21తో 39 నిమిషాల్లో ప్రపంచ 31వ ర్యాంకర్, డెన్మార్క్‌కు చెందిన జూలీ జేకబ్సన్ చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. భారత్‌కే చెందిన ఇషారాణి బారువా, అనుపమ తొలి రౌండ్‌లో గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. క్వాలిఫయర్ ఇషారాణి 18-21, 21-17, 22-20తో భారత్‌కే చెందిన ఆకర్షి కశ్యప్‌పై, అనుపమ 21-14, 21-13తో అన్మోల్ ఖరబ్ (భారత్) పై గెలిచారు. ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో భారత్‌కు చెందిన మాళవిక బన్సోద్ 22-20, 14-21, 19-21తో కెనడాకు చెందిన మిచెల్లి లీ చేతిలో, భారత్‌కు చెందిన రక్షిత శ్రీ 11-21, 17-21తో డెన్మార్క్‌కు చెందని లినె క్రిస్టోఫర్సన్ తేలితో ఓడిపోయారు. కాగా మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్ జోడీ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 21-16, 21-17తో నెదర్లాండ్స్‌కు చెందిన అలైన్ ముల్లర్-కెల్లీ బుటెన్ జంటపై విజయం సాధించి ప్రికార్వర్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది.

టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా హవా
టాప్ 2లో అభిషేక్, వరుణ్

న్యూఢిల్లీ: ఐసీసీతాజాగా ప్రకప్రటించిన టీ20ర్యాంకింగ్స్‌లో టీమిండియా బ్యాటర్ల హవా కొనసాగింది. టాప్5లో ఏకంగా ముగ్గురు చోటు దక్కించుకున్నారు. రెండోస్థానంలో అభిషేక్ శర్మ, నాలుగు, ఐదు స్థానాల్లో తిలక్‌వర్మ,సూర్యకుమార్ యాదవ్ కొనసాగుతున్నారు. ఆసీస్ విధ్వంసకర బ్యాటర్ ట్రవిస్ హెడ్ అగ్ర పీఠంపై తిష్ట వేశాడు. పాక్ బ్యాటర్ బాబర్ ఆజమ్ ఓస్థానం కోల్పోయి ఎనిమిదో ప్లేస్‌కు పడిపోగా,శ్రీలంక ఆటగాడు పథుమ్ నిస్సంక ఓ స్థానం మెరుగుపర్చుకుని ఏడో స్థానానికి చేరాడు. ఇవి మినహా ఈ వారం టాప్ 10బ్యాటర్ల ర్యాంకిగ్స్‌లో ఎలాంటి మార్పులులేవు. సిరీస్‌లో చెలరేగిపోతున్న న్యూజిలాండ్ బ్యాట ర్లు టిమ్ సీఫర్ట్, ఫిన్ అలెన్ ఈ ర్యాంకింగ్స్‌లో గణనీయంగా లబ్ది పొందారు. సీఫర్ట్ 20 స్థానాలు మెరుగుపర్చుకుని 13వ స్థానానికి చేరగా, అలెన్ 8 స్థానాలు మెరుగుపర్చుకుని 18వ స్థానానికి ఎగబాకాడు. భారత బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ 12, రుతురాజ్ గైక్వాడ్ 26, సంజూ శాంసన్ 36,శుభ్మన్‌గిల్ 41, హార్దిక్ పాండ్యా 52, రింకూ సింగ్ 54,శివమ్ దూబే 57 స్థానాల్లో ఉన్నారు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే విండీస్ స్పిన్నర్‌అకీల్ హుసేన్ టాప్ ర్యాంక్‌లో కొనసాగుతుండగా, భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి రెండో స్థానంలో నిలిచాడు. వరుణ్‌కు టాప్ ప్లేస్‌లో ఉన్న అకీల్ హుసేన్‌కు కేవలం ఒక్కపాయింట్ వ్యత్యాసంమాత్రమే ఉంది. అలాగే టాప్10లో వరుణ్ సహాముగ్గురు భారతబౌలర్లు ఉన్నారు. రవి బిష్ణోయ్ 6, అర్షదీప్ సింగ్ 9 స్థానాల్లో కొనసాగుతున్నారు. తాజాగా పాక్‌తో జరిగిన రెండు టీ20ల్లో అద్భుత ప్రదర్శనలు చేసిన న్యూజిలాండ్ బౌలర్లు ర్యాంక్‌లను భారీగా మెరుగుపర్చుకున్నారు. జేకబ్ డఫీ 23 స్థానాలు మెరుగుపర్చుకుని 12వ స్థానానికి ఎగబాకగా, బెన్ సియర్స్ 22 స్థానాలు మెరుగు పర్చుకుని 67వస్థానానికి, జకరీఫౌల్క్స్ 41 స్థానాలు మెరుగుపర్చుకుని 90వ స్థానానికి చేరారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 38, బుమ్రా 41, హార్దిక్ పాండ్యా 48 స్థానాల్లో ఉన్నారు.

స్టీల్ ఉత్పత్తులపై 12% సుంకాలు

న్యూఢిల్లీ, మార్చి 20: కొన్ని రకాల స్టీల్ ప్రొడక్టులపై 12శాతం రక్షణాత్మక సుంకాలను విధించమంటూ వాణిజ్యశాఖ దర్యాప్తు విభాగం ట్రేడ్ రెమిడీస్ డైరెక్టరేట్ జనరల్ (డిజిటిఆర్) తాజాగా ప్రతిపాదించింది. పెరుగుతున్న దిగుమతుల నుంచి దేశీయ సంస్థలకు రక్షణ కల్పించేందుకు వీలుగా 200 రోజుల వరకూ సుంకాల అమలుకు సూచించింది. ఉన్నట్టుండి ఊపందుకున్న అలాయ్, నాన్‌అలాయ్ స్టీల్ ప్లాంట్ ప్రొడక్టుల దిగుమతులపై గతేడాది డిసెంబరులో డిజిటిఆర్ దర్యాప్తు చేపట్టింది. వీటిని ఫ్యాబ్రికేషన్, పైప్ మేకింగ్, నిర్మాణం, కేపిటల్ గూడ్స్, ఆటో, ట్రాక్టర్లు, సైకిళ్లు, ఎలక్ట్రికల్ ఫ్యానెళ్లు తదితర వివిధ పరిశ్రమలలో వినియోగిస్తారు. దేశీయ స్టీల్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహించింది. ఈ జాబితాలో ఆర్సెలర్‌మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ కోటెడ్ ప్రొడక్ట్, భూషణ్ పవర్ అండ్ స్టీల్, జిందాల్ స్టీల్ అండ్ పవర్, సెయిల్ తదితర దిగ్గజాలున్నాయి. ఇటీవల కొన్ని స్టీల్ ప్రొడక్టుల దిగుమతులు ఉన్నట్టుండి భారీగా పెరిగినట్లు దర్యాప్తులో డిజిటిఆర్ ప్రాథమికంగా గుర్తించింది. దీంతో విలువ ఆధారిత సుంకాల విధింపునకు ఈ నెల 18న నోటిఫికేషన్ ద్వారా సిఫారసు చేసింది. వెరసి 200 రోజులకు 12 శాతం ప్రొవిజనల్ సేఫ్‌గార్డ్ డ్యూటీలను విధించేందుకు ఆర్థిక శాఖకు నివేదించింది. వీటిపై ఆర్థిక శాఖ తుది నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంది. ప్రధానంగా చైనా, జపాన్, కొరియా, వియత్నాం నుంచి దిగుమతులు పెరిగినట్లు తెలుస్తోంది. పరిశ్రమ వర్గాల వివరాల ప్రకారం, ఆయా దేశాల్లో స్థానిక డిమాండ్‌కు మించి భారీ స్థాయిలో సరఫరాలు జరుగుతున్నాయి.

బ్యాంకింగ్, ఐటి రంగాల మద్దతు

ముంబై, మార్చి 20: దేశీయ స్టాక్ మార్కెట్ లాభాల పరుగు కొనసాగుతోంది. బెంచ్ మార్క్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా నాలుగోరోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా బ్యాంకింగ్, ఐటీ రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచినప్పటికీ, ఈ ఏడాది రెండుసార్లు కీలక రేట్ల కోత ఉంటుందని సంకేతాలివ్వడం మన మార్కెట్లకు బూస్ట్ ఇచ్చినట్లయ్యింది. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు మాత్రం స్వల్ప స్థాయిలోనే కదలాడాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.3 లక్షల కోట్ల మేర పెరిగి రూ.408 లక్షల కోట్లకు చేరింది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 76,456.25 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచి.. చివరికి 899.01 పాయింట్ల లాభంతో 76,348.06 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 283.05 పాయింట్ల మేర లాభంతో 22,190.65 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.33గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అందరూ ఊహించినట్లే ఫెడ్ ఈ సారి వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచింది. అయితే, ఈ ఏడాది రెండు సార్లు కోత ఉంటుందని ప్రకటించడం పాజిటివ్ సెంటిమెంట్ కు కారణమైంది. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే డాలర్ తో పాటు, అక్కడి బాండ్ రాబడులు కూడా తగ్గు తాయి. ఇలాంటి సందర్భాల్లో భారత్ వంటి అభి వృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్ల వైపు విదేశీ మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉంటుంది. టీ స్టాక్స్‌లో కొనుగోళ్లు కూడా కీలక భూమిక పోషించాయి. ఈ ఏడాది దాదాపు 16 శాతం మేర పతనమైన నిఫ్టీ ఐటీ ఇండెక్స్ దాదాపు 2 శాతం మేర రాణించింది. అమెరికా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఇతర ప్రపంచ మార్కెట్లు లాభాల్లో కదలాడాయి.

ప్రకృతి వైద్యంతో పతంజలి 'ఆరోగ్యం'!

న్యూఢిల్లీ, మార్చి 20: పతంజలి ఆయుర్వేదం భారతీయ వెల్‌నెస్ పరిశ్రమలో కొత్త విప్లవాన్ని తీసుకువచ్చింది. ఆయుర్వేదాన్ని ఆధునిక శాస్త్రంతో జతచేయడంతో ప్రపంచ వ్యాప్త గుర్తింపును పొందింది. యోగా గురువు స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ నాయ కత్వంలో, పతంజలి ఆరోగ్యం, ప్రకృతివైద్య రంగంలో కొత్త కోణాలను స్థాపించడమే కాకుండా, స్వావలంబన భారతదేశాన్ని సృష్టించడంలో కూడా ఒక ముఖ్యమైన సహకారాన్ని అందించింది. పతంజలి ఆయుర్వేద భవిష్యత్తు ప్రణాళికలు స్వావలంబన, సమగ్ర ఆరోగ్యం, ఆవిష్కరణ మరియు భారత దేశాన్ని బలమైన, ఆరోగ్యకరమైన దేశంగా మార్చడానికి ప్రపంచ విస్తరణపై దృష్టిసారించాయి. ప్రపంచ స్థాయిలో ఆయుర్వేదానికి ప్రచారం.. పతంజలి ఆయుర్వేదం తన ప్రపంచవ్యాప్తంగా విస్తరణ ద్వారా ప్రాచీన భారతీయ వైద్య విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేస్తోంది. అమెరికా, యూరప్, ఆఫ్రికా, ఆసియాకు తన ఉత్పత్తుల ఎగుమతిని పెంచడం ద్వారా, పతంజలి అంతర్జాతీయ మార్కెట్లలో స్వదేశీ ఉత్పత్తులకు డిమాండ్‌ను బలోపేతం చేసింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను ఉపయోగించి కంపెనీ తన ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంచింది. దీనితో పాటు, యోగా ఆయుర్వేద పరిశోధన కేంద్రాలను స్థాపించడం ద్వారా, పతంజలి ఆయుర్వేదాన్ని ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలో ప్రభావవంతమైన వైద్య వ్యవస్థగా ఏర్పాటు చేస్తోంది. స్వావలంబన, సమగ్ర ఆరోగ్యంపై దృష్టి.. పతంజలి భవిష్యత్తు ప్రణాళికల్లో స్వావలంబన, సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారించింది. పతంజలి ఆయుర్వేదం రైతులు, మూలికా ఉత్పత్తిదారులు, స్థానిక చేతివృత్తులవారికి మద్దతు ఇవ్వడం ద్వారా దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహిస్తోంది. తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోంది. యోగా, సహజ జీవనశైలి, సమతుల్య పోషకాహారాన్ని ప్రోత్సహించడం ద్వారా, పతంజలి సమగ్ర ఆరోగ్య నమూనాను అభివృద్ధి చేస్తోంది. దీనితో పాటు, ఆయుర్వేద పరిశోధన, శాస్త్రీయ ఆధారాల ద్వారా దాని ఉత్పత్తుల నాణ్యత, ప్రభావం మరింత బలోపేతం అవుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.